ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY





ఆదివారం 10 మే 2026 | సంపుటి: 28 సంచిక: 44 | Sunday 10 May 2026 | Vol.No 28 Issue No .44 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in

## నేడు ప్రధాని మోడీ రాక

- నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధింపు




హైదరాబాద్,మే9 : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించ మిగతా 2లో..

## పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు

- సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి
- రోడ్ల విస్తరణతో పాటు మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సిఎం రేవంత్






హైదరాబాద్,మే9 : ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించుకున్నామని చెప్పారు.ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. మిగతా 2లో..

## ప్రధానమంత్రి కార్యక్రమాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం



హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించనున్న పలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించింది. వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభోత్సవం, హైదరాబాద్–పనాజీ ఎకానమిక్ కారిడార్‌లోని గుడెబల్లూర్–మహబూబ్‌నగర్ నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన, కాజీపేట–విజయవాడ మల్టీ ట్రాకింగ్ పనులను హైదరాబాద్ హెచ్‌ఐసీసీ వేదికగా ప్రధానమంత్రి ఆదివారం వర్చువల్‌గా చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలంటూ కేంద్ర ప్రభుత్వం తరఫున జాతీయ రహదారుల శాఖ రీజినల్ ఆఫీసర్ కృష్ణప్రసాద్ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు.

# బెంగాల్ సిఎంగా సువేందు అధికారి

## బెంగాల్ ప్రజలకు మోడీ సాష్టాంగ ప్రణామం

- అశేషంగా హాజరైన ప్రజలకు అభివాదం
- ప్రధాని మోడీ ఆత్మీయ పరామర్శ
- 97 ఏళ్ల మఖన్‌లాల్ సర్కార్‌కు పాదాభివందనం



- ఆయనతోపాటు ఐదుగురు మంత్రుల ప్రమాణం
- ప్రమాణం చేయించిన గవర్నర్ఆర్ఎన్ రవి
- హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
- చంద్రబాబు సహా పలు రాష్ట్రాల సిఎంలు హాజరు





కోల్‌కతా,మే9 :పశ్చిమ బెంగాల్‌లో మొట్టమొదటిసారి కమలదళ సర్కారు కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భాజపా నేత సువేందు అధికారి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో సువేందు చేత బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రమాణం చేయించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. అగ్నిమిత్ర పాల్, దిలీప్ ఘోష్, అశోక్ కిర్తానియా, నిశిత్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, యోగి ఆదిత్యనాథ్, రేఖా గుప్తా, భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. మిగతా 2లో..

## సాంకేతిక వ్యవసాయ ఔషధ శాస్త్ర ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర ఉన్నత విద్యా మండలి

- కాల పట్టిక విడుదల చేసిన ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి

మిగతా 2లో..





## ఎట్టకేలకు తమిళనాడు ఉత్కంఠకు తెర

- తమిళనాడు కొత్త సిఎంగా విజయ్
- విజయ్‌ను నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు
- నేడు పది గంటలకు సిఎంగా విజయ్ ప్రమాణం
- మద్దతు లేఖలు సమర్పణ.. గంటన్నరకు పైగా చర్చలు
- గవర్నర్ లేఖతో బయటకు వచ్చిన టివికె అధినేత
- 13లోగా మెజార్టీ నిరూపించుకోవాలని గవర్నర్ సూచన
- ప్రభుత్వానికి బయటనుంచి మద్దతుకు చిన్న పార్టీల నిర్ణయం




చెన్నై,మే9 : తమిళనాడు రాజకీయాల్లో అనిశ్చితి వీడింది. సిఎంగా జోసెఫ్ విజయ్ నియమితులయ్యారు. దీంతో ఆయన నేడు ఉదయం పదిగంటలకు తమిళనాడు సిఎంగా ప్రమాణం చేయనున్నారు. నెహ్రూ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత నాలుగు రోజుల ఉత్కంఠకు తెరదించుతూ శనివారం గవర్నర్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ప్రకటన చేశారు. మిగతా 2లో..



## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- విజయవంతమైన జనసేన దర్బార్
- ఇప్పటివరకు 14,700 దరఖాస్తుల స్వీకరణ
- మూడు నెలల్లో దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు
- మే నెలాఖరు నుంచి ఇందిరమ్మ ఇళ్ల రెండో దశ ప్రారంభం
- కొత్త ఆసరా పెన్షన్లపై త్వరలో కేబినెట్ నిర్ణయం
- ధరణి సమస్యలకు భూభారతి శాశ్వత పరిష్కారం
- ప్రజా దర్బార్‌లో వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం

పాలేరు మే9 : నేటితో పాలేరు నియోజకవర్గంలోని 10 క్లస్టర్లలో పూర్తిస్థాయిలో పర్యటన పూర్తయింది; ఇప్పటివరకు 14,700 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా ప్రజల కోసమే పనిచేస్తుంది, ప్రజా సమస్యలను పరిష్కరించడమే దీని ఏకైక లక్ష్యం. నేడు, ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం వీణా కార్యాలయ ప్రాంగణంలో జరిగిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా, ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంతో 'ప్రజా దర్బార్' కార్యక్రమం నిర్వహించబడింది. పాలేరు నియోజకవర్గం అంతటా, ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి మరియు వాటి పరిష్కారాలకు మార్గనిర్దేశం మిగతా 2లో..

## బండి తనయుడు భగీరథ్‌పై ఫోక్సో కేసు

- మైనార్ బాలికపై అత్యాచరం జరిపినట్లు ఫిర్యాదు



హైదరాబాద్,మే9 :కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, తెలంగాణ భారతీయ జనతా పార్టీ కీలక నేత బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయినట్లు సమాచారం. ఒక 17 ఏళ్ల బాలికకు బలవంతంగా మద్యం తాగించి, మిగతా 2లో..

## కేరళంపై కాంగ్రెస్ మల్లగుల్లాలు

- సిఎం ఎవరనేదానిపై తేల్చుకోలేని పార్టీ
- నేడు స్పష్టత వచ్చే అవకాశం ఉందన్న పార్టీ నేతలు

మిగతా 2లో..



## ఎక్స్ బయోను అప్‌డేట్ చేసిన మమత

- మాజీ సిఎంగా పేరు మర్చుకున్న దీదీ



కోల్‌కతా,మే9 : పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన మమతా బెనర్జీ.. ఎట్టకేలకు తన పరాజయాన్ని అంగీకరించారు. రాష్ట్రంలో భాజపా సర్కారు మిగతా 2లో..

## దుర్గమ్మను దర్శించుకున్న లోకేశ్

- పూర్ణకుంభ స్వాగతం పలికిన అధికారులు



విజయవాడ,మే9 : ప్రముఖ పుణ్యక్షేత్రం విజయవాడ ఇంద్రకిలాద్రిపై కనకదుర్గమ్మను ఐటీ శాఖ మంత్రి, టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం మిగతా 2లో..

## కాళేశ్వరంను తక్కువ చేసే యత్నం

- అధికారంలో ఉండగా ప్రాణహిత కోసం చేసిందేమీ లేదు
- కెసిఆర్ ముందుచూపుతోనే కాళేశ్వరం నిర్మాణం
- బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



సిద్దిపేట,మే9 :కటిక చీకట్లోనూ కారుదీపం లాంటిది కాళేశ్వరం అని హరీశ్‌రావు తెలిపారు. ఎంత కరవు వచ్చినా నదిలో నీళ్లు ప్రవహించే సత్తా మేడిగడ్డకు ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ ముందుచూపుతో ఆలోచించి కాళేశ్వరం నిర్మాణం చేపట్టారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ చేసి మాట్లాడితే తెలంగాణకు ద్రోహం చేసినట్లే అవుతుందని అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ నీటి సౌలభ్యతను తక్కువ చేసి మాట్లాడకండి అని హితవు పలికారు. జలహారతి అంటూ డ్రామాలు తప్ప కాంగ్రెస్‌లో నిజాయితీ లేదని విమర్శించారు. ఆనాడు ఏడున్నరేళ్లు.. ఈనాడు రెండున్నరేళ్లు కాంగ్రెస్ డ్రామాలు చేసిందని మండిపడ్డారు. మేడిగడ్డ మరమ్మతు చేసి సాగు, తాగు నీళ్లు ఇచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. మిగతా 2లో..

## సాంకేతిక వ్యవసాయ ఔషధ శాస్త్ర ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర ఉన్నత విద్యా మండలి

విజన్ ఆంధ్ర(09)హైదరాబాద్ : రాష్ట్రంలో సాంకేతిక మరియు వ్యవసాయ, ఔషధ శాస్త్ర ప్రవేశాల కొరకు నిర్వహించే పరీక్షను, జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం, తెలంగాణ ఉన్నత విద్యా మండలి తరఫున నిర్వ హిస్తుంది, రాష్ట్రంలోని విశ్వ విద్యాలయాలలో, మరియు ప్రైవేట్ కళాశాలల్లో ప్రవేశాల కోసం టీజీ ఈఏపీసెట్ పరీక్షలు శుక్రవారం ప్రారంభ మయ్యాయి, అధికారులు విడుదల చేసిన కాల పట్టిక ప్రకారం ఇంజినీరింగ్ ఈ, స్ట్రీమ్ తొలి సెషన్ ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 3గం నుంచి సాయంత్రం 6గం వరకు, కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఆధారిత పరీక్ష విధానంలో నిర్వహించారు, పరీక్షల ప్రారంభ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి, జేఎన్ టీయూహెచ్ వైస్ చాన్సలర్ టీజీ ఈఏపీసెట్ చైర్మన్ ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్ రెడ్డి, కన్వీనర్ ప్రొఫెసర్ కె.విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వర రావు, కోకన్వీనర్ ప్రొఫెసర్ బి.బాలు నాయక్, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కె.శాంతి శ్రీ, జి.ప్రవీణ్ బాబు పాల్గొన్నారు, ఉదయం సెషన్‌కు మొత్తం 34,823 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, భారీసంఖ్యలో విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు, అధికారులు అన్ని పరీక్షా కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు

## బండి తనయుడు భగీరథ్‌పై ఫోక్సో కేసు

హైదరాబాద్‌లోని మొయినాబాద్ ఫామ్‌హౌస్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వేధింపుల కారణంగా బాధితురాలు రెండుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సమాచారం. చివరికి గత అర్ధరాత్రి ఆమె పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే, మొదట్లో బండి భగీరథ్‌పై కేసు నమోదు చేసేందుకు పోలీసులు వెనుకాడటంతో పోలీస్ స్టేషన్ వద్ద సుమారు ఆరు గంటల పాటు హైడ్రామా చోటుచేసుకుంది. ఆ తర్వాత బాధితురాలి నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసు అనంతరం బండి సంజయ్ కొడుకు భగీరాథ్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాడు. ఇంతకుముందు కూడా కాలేజీలో ఒక విద్యార్థిపై దాడి చేసి భగీరథ్ వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. అయితే భగీరథ్‌పై పాత వివాదాల నేపథ్యంలో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గతంలో చేసిన ట్వీట్ ఇప్పుడు మళ్ళీ వైరల్‌గా మారింది. భగీరథ్‌ను ఇరాక్ మాజీ నియంత సద్దాం హుస్సేన్ కుమారుడు ఉదయ్ హుస్సేన్‌తో పోలుస్తూ ఆర్జీవీ అప్పట్లో చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా నిలిచింది.

### కేరళంపై కాంగ్రెస్ మల్లగుల్లాలు

న్యూఢిల్లీ/ తిరువనంతపురం,మే9 : తమిళనాట ముఖ్యమంత్రి పదవిపై ఏర్పడిన సందిగ్ధత వీడడంతో ఇప్పుడు అందరి దృష్టి పొరుగు రాష్ట్రం కేరళపై పడింది. ఫలితాలు వెలువడి ఐదు రోజులు గడుస్తున్నా.. సీఎం ఎవరనే దానిపై ఇంకా స్పష్టతరాలేదు. సీఎం ఎంపికపై దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన సమావేశం జరిగినప్పటికీ.. సీఎం పేరును మాత్రం వెల్లడించలేదు. దీంతో ఆదివారం దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయఢంకా మోగించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పర్యటించిన ఏఐసీసీ పరిశీలకులు ముకుల్ వాస్నిక్, అజయ్ మాకెన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు శుక్రవారం నివేదిక సమర్పించారు. ఈ క్రమంలోనే శనివారం సాయంత్రం 4 గంటలకు ఖర్గే నివాసంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి రాహుల్ గాంధీ, కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్, సీఎం పదవి రేసులో ఉన్న వీడీ సతీషన్, కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితల హాజరయ్యారు. కీలక సమావేశం ముగిసిన అనంతరం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీ మీడియాతో మాట్లాడారు. సీఎం అభ్యర్థి ఎవరనే దానిపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు సంయమనం పాటించాలని కోరారు. నాయకత్వ ఎంపికపై అధిష్ఠానం సమష్టిగా నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరోవైపు సీఎం ఎవరనేది ప్రకటించే ముందు మరోసారి చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### ఎక్స్ బయోను అప్‌డేట్ చేసిన మమత

కొలువుదీరిన నేపథ్యంలో.. ఆమె తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన మమత ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సీఎం పదవికి రాజీనామా చేసేందుకు నిరాకరించారు. ఆ తర్వాత మే 7వ తేదీతో అసెంబ్లీ గడువు పూర్తైన నేపథ్యంలో గవర్నర్ ఆర్.ఎన్.రవి దానిని రద్దు చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. నేడు రాష్ట్ర సీఎంగా భాజపా (నేత సువేందు అధికారి ప్రమాణం చేశారు. దీంతో దీదీ తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. 'అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక ఛైర్‌పర్సన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి (15, 16, 17వ విధానసభ)' అని మార్చుకున్నారు. అంతకుముందు 'పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి' అని మాత్రమే ఉండేది.

### దుర్గమ్మను దర్శించుకున్న లోకేశ్

ఆలయానికి వచ్చిన మంత్రికి దేవాదాయ కమిషనర్ రాంచంద్ర మోహన్, ఆలయ ఈవో శీనా నాయక్, పాలక మండలి చైర్మన్ బొర్ర రాధా కృష్ణ.. పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి ఆలయంలో లోకేశ్ ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దర్శనం అనంతరం లోకేశ్‌కు వేద పండితులు ఆశీర్వాదం అందించగా... అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని ఆలయ అధికారులు అందజేశారు. లోకేశ్ రాకతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా దుర్గమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ అభివృద్ధి గురించి అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అమ్మవారి దర్శనం కల్పించాలని అధికారులకు తెలిపారు. అనంతరం ఏపీ ప్రభుత్వ సలహాదారులు వేమూరి రవి కుమారు కుమారుడు కిరణ్ వివాహ వేడుకల్లో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు.

## కాళేశ్వరంను తక్కువ చేసే యత్నం

నాలుగేళ్లలో ప్రాణహితను పూర్తి చేస్తామని చెప్పి.. ఇప్పటివరకు తట్టెడు మట్టి తీయలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. 2024-25 బ్జడెట్‌లో ప్రాణహితకు రూ.2కోట్లు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. 2025-26 బడ్జెట్‌లో ప్రాణహితకు రూ.30కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రాణహిత చేవెళ్లకు పెట్టింది రూ.50కోట్లు అని అన్నారు. తిప్పి తిప్పి రూ.84 కోట్లే కేటాయించారని.. వీటితో ప్రాణహిత పూర్తవుతందా అని ప్రశ్నించారు. నిజంగానే కట్టే ఆలోచన ఉంటే బ్జడెట్‌లో నిధులు పెంచాలి కదా అని నిలదీశారు. ప్రాణహితకు సంబంధించి రూ.11వేల కోట్ల పనులు పూర్తయ్యాయని నిన్న రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పాడని మండిపడ్డారు. అసలు కాంగ్రెస్ హయాంలో భూసేకరణ, పనులకు అయిన ఖర్చు రూ.3708 కోట్లు అని తెలిపారు. రేవంత్ రెడ్డి చెబుతున్న అబద్ధాలకూ హద్దూ పద్దూ ఉండాలని అన్నారు. ఆనాడు జలయజ్ఞం కాదు.. ధన యజ్ఞం అన్న రేవంత్ ఇవాళ గొప్పలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఊసరవెల్లిలా రేవంత్ రెడ్డి రంగులు మారుస్తున్నాడని మండిపడ్డారు. 30 నెలలుగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లను మరమ్మతు చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండుటెండల్లోనూ 6400 క్యూసెక్కుల నీరు పోతుందని అన్నారు. మేడిగడ్డ మరమ్మతు చేస్తే కేసీఆర్‌కు పేరొస్తదని తమ్మిడిహట్టి అంశం తీసుకొస్తున్నారని తెలిపారు. రాష్ట్రం గురించి రేవంత్ రెడ్డి ఏ మాత్రం ఆలోచించడం లేదని విమర్శించారు.

## నేడు ప్రధాని మోడీ రాక

నున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ ఆదివారం మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు. ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు, స్నైపర్లు, ముఫ్తీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ముఖ్యంగా బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పరేడ్ గ్రౌండ్స్ వరకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటూ సికింద్రాబాద్ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు

# బెంగాల్ సీఎంగా సువేందు అధికారి

అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్, భవానీపూర్ నుంచి ఆయన బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావటం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతాపై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు. అవివాహితుడైన 55 ఏళ్ల సువేందు.. బెంగాల్ కు 9వ సీఎంగా ప్రమాణం చేశారు. ఈ పదవి చేపట్టిన తొలి భాజపా నేతగా అరుదైన చరిత్ర సృష్టించారు. 1970 డిసెంబరు 15న బెంగాల్ తూర్పు మేదినీపూర్ జిల్లాలో సువేందు జన్మించారు. 1998లో మమతా బెనర్జీ స్థాపించిన తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పటినుంచి దీదీకి నమ్మినబంటులా మారారు. 2004లో తమలుక్ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత రెండుసార్లు ఎంపీగా గెలిచి లోక్‌సభకు వెళ్లారు.గతంలో మమతా బెనర్జీ క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. మమత మేనల్లుడి కారణంగా ఆమెతో విభేదించి.. 2020లో టీఎంసీని వీడి కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి రాష్ట్రంలో భాజపాను ముందుండి నడిపించారు. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో, తాజా ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించి సంచలనం సృష్టించారు.

### బెంగాల్ ప్రజలకు మోడీ సాష్టాంగ ప్రణామం

కోల్‌కతా,మే9 :పశ్చిమ బెంగాల్ నూతన ముఖ్యమంత్రి సువేందు అధికారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ ప్రజలకు సాష్టాంగ వందనం చేశారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. భారీ సంఖ్యలో హాజరైన ప్రజలను చూసిన ప్రధాని మోదీ ముందుగా చేతులు ఊపుతూ అభివాదం చేశారు. అనంతరం మోకాళ్లపై కూర్చుని, చేతులు జోడించి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ బెంగాల్ చరిత్రలో బీజేపీ తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. తమకు మద్దతుగా నిలిచిన ఆ రాష్ట్ర ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ విధంగా తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్రనేతలు హాజరయ్యారు. దాదాపు పదిహేనేళ్లు పశ్చిమ బెంగాల్‌ను పాలించిన మమతా బెనర్జీ తాజా ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. గతంలో తృణమూల్ కాంగ్రెస్‌లో ఉన్న సువేందు అధికారి, ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నేతగా ఎదిగారు. బెంగాల్‌లో బీజేపీ విజయంలో కీలక పాత్ర పోషించి ఏకంగా ముఖ్యమంత్రి అయిపోయారు. ఈ కార్యక్రమంలో వేదికపై 97 ఏళ్ల వృద్ధుడు మాఖన్ లాల్ సర్కార్ పాదాలకు మోదీ నమస్కరించడం చర్చనీయాంశంగా మారింది.

ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వేదికపై మాఖన్ లాల్ సర్కార్‌ను సన్మానించి, కౌగలించుకున్న ప్రధాని, అనంతరం ఆయన కాళ్లకు నమస్కరిం చారు. బెంగాల్‌లోని సిలిగురికి చెందిన మాఖన్ లాల్ సర్కార్ బీజేపీ సీనియర్ నాయకుడు. ఆయన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడైన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి సన్నిహితుడిగా మెలిగారు. ఆయనకు సహాయకుడిగా పని చేశారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణానంతరం జరిగిన అంతిమ యాత్రలో కూడా మాఖన్ లాల్ పాల్గొన్నారని బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య తెలిపారు. కాంగ్రెస్ పాలన సమయంలో దేశభక్తి గీతం పాడినందుకు ఢిల్లీ పోలీసులు మాఖన్ లాల్ సర్కార్‌ను అరెస్టు చేసిన సంఘటనను కూడా బీజేపీ నేతలు గుర్తు చేసుకున్నారు. కోర్టులో క్షమాపణ చెప్పడానికి కూడా మాఖన్ లాల్ నిరాకరించారట. కోర్టులో కూడా అదే పాటను మళ్లీ పాడారట. దీంతో న్యాయమూర్తి.. మాఖన్ లాల్ తిరుగు ప్రయాణ ఖర్చులకు అవసరమైన వంద రూపాయలు ఇవ్వాలని ఆదేశించారట. బెంగాల్‌లో తొలిసారి బీజేపీ అధికారంలోకి రావడంతో ఆ సీనియర్ నాయకుడికి బీజేపీ నేతలు తగిన గౌరవం కల్పించారు.

# ఎట్టకేలకు తమిళనాడు ఉత్కంఠకు తెర

అంతకుముందు విజయ్ తన అనుచరులతో కసలి గవర్నర్ను కలిసి చర్చించారు. తనకు మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలను అందించారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ జోసెఫ్ విజయ్‌ను సిఎంగా నియమిస్తూ లేఖలను అందించారు. దాదాపు గంటా నలభై నిముషాలు వీరి భేటీ జరిగింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కీలక మలుపులు తిరిగిన అత్యధిక స్థానాలు గెలిచిన విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు తెలపడంతో ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ లైన్ క్లియర్ చేశారు. ఈ మేరకు తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్‌ను నియమిస్తూ లోక్‌భవన్ ఓ ప్రకటన విడుదల చేసింది. శనివారం గవర్నర్‌ను కలిసి తమకు మద్దతిచ్చిన పార్టీల లేఖలను అందజేసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ కోరారు. మెజార్టీ మార్క్ (118)కు చేరుకోవడంతో గవర్నర్ సమ్మతించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియం వేదికగా టీవీకే చీఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మే 13వ తేదీలోగా బల నిరూపణ చేసుకోవాలని సూచించారు. దీంతో ఇక తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఈనెల 10న కొలువు తీరనుంది. గవర్నర్ అపాయిమెంట్ ఇవ్వడంతో శనివారం సాయంత్ర లోక్‌భవన్‌లో ఆయనను విజయ్ కలుసుకున్నారు. టీవీకేకు మద్దతిస్తున్న కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయూఎంఎల్ నేతలు కూడా విజయ్ వెంట గవర్నర్‌ను కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖలను విజయ్ గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఇందుకు గవర్నర్ సమ్మతించారు. చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తదుపరి మంత్రి వర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. ఈనెల 4న వెలువడిన ఫలితాల్లో విజయ్ టీవీకే 108 సీట్లతో ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం లేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన గవర్నర్ మూడుసార్లు విజయ్‌కు అనుమతి నిరాకరించారు. ఈనెల 10వ తేదీతో గవర్నర్ ఇచ్చిన గడువు ముగియనుండటంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. రెండు చోట్ల నెగ్గిన విజయ్ ఒకచోట వదులుకోవాల్సి ఉండటంతో టీవీకే బలం 107కు చేరింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, వామపక్షాల నుంచి నలుగురు ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వడంతో అది 116కు చేరింది. అయితే మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతుపై సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఇద్దరు ఎమ్మెల్యేలున్న వీసీకే బేషరుతుగా టీవీకేకు మద్దతు తెలిపింది. దీంతో పూర్తి సంఖ్యాబలం చేకూరిన విజయ్ నాలుగోసారి గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. అయితే అప్పుడు కూడా సస్పెన్స్ కొనసాగింది.

కేరళ పర్యటన ఉండటంతో గవర్నర్ అందుబాటులో లేరని చెప్పిన లోక్‌భవన్ వర్గాలు ఆ తర్వాత కొద్దిసేపటికే గవర్నర్ పర్యటన రద్దయిందంటూ అపాయింట్‌మెంట్ ఖరారు చేసింది. దీంతో నాలుగోసారి గవర్నర్‌ను కలిసిన విజయ్ పూర్తి సంఖ్యాబలాన్ని గవర్నర్ ముందుంచారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. ప్రభుత్వ ఏర్పాటులో టీవీకేకు మద్దతు ఇస్తున్న వీసీకే.. క్యాబినెట్ బెర్త్‌లు మాత్రం వద్దని చెప్పింది. 'మేం ప్రభుత్వంలో చేరబోం. వెలుపలి నుంచే మద్దతు ఇస్తాం. భవిష్యత్‌లో ప్రభుత్వంలో భాగం అవుతామా లేదా..? అన్నది చెప్పలేం. రాష్ట్రపతి పాలనను నివారించేందుకు, ప్రజల తీర్పును నెరవేరేలా చేసేందుకు ప్రభుత్వ ఏర్పాటులో భాగం అవుతున్నాం' అని వీసీకే చీఫ్ తిరుమావళవన్ మీడియాకు వెల్లడించారు. తాము ఇప్పటికీ డీఎంకే నేతృత్వంలోని కూటమిలోనే ఉన్నామని వీసీకే, ఐయూఎంఎల్ వెల్లడించడం గమనార్హం. ఇప్పటికే వామపక్షాలు కూడా క్యాబినెట్ పదవులు వద్దని చెప్పిన విషయం తెలిసిందే. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో చెన్నై సమీపంలో టీవీకే ఎమ్మెల్యేలు ఉంటున్న రిసార్ట్ బయట భద్రతను భారీగా పెంచారు. ప్రస్తుతం విజయ్‌కు మద్దతు ఇస్తున్న సభ్యుల సంఖ్య 120కి చేరింది.పార్టీల వారీగా సంఖ్యాబలం ఇలా ఉన్నాయి. టీవీకే : 107, కాంగ్రెస్ : 5, సీపీఐ : 2, సీపీఎం : 2, వీసీకే : 2, ఐయూఎంఎల్: 2 ఉన్నాయి.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

చేయడానికి ప్రజా దర్బార్‌ను నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు, 10 క్లస్టర్లలో ప్రజా దర్బార్ విజయవంతంగా పూర్తయింది. మొత్తం 14,700 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. ఈ దరఖాస్తులలో, ఇందిరమ్మ ఇళ్లు, భూ సమస్యలు, పెన్షన్లు, ఉచిత విద్యుత్ మరియు వివిధ గ్రామీణ సమస్యలకు సంబంధించిన అంశాలను ప్రజలు ప్రజా దర్బార్ ద్వారా అధిక సంఖ్యలో ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా దర్బార్‌లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును మూడు నెలల కాలపరిమితిలోగా పరిష్కరించేందుకు తగిన ఏర్పాట్లు చేయబడ్డాయి. తక్షణమే పరిష్కరించగలిగే సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. మే నెలాఖరు నుండి, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల రెండవ దశ ప్రారంభమవుతుంది. కొత్త ఆసరా పెన్షన్ల విషయానికి వస్తే, మరికొన్ని రోజుల్లో ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో మంత్రివర్గ సమావేశంలో చర్చించి, తగిన నిర్ణయం తీసుకుంటాము. గత ప్రభుత్వ హయాంలో 'ధరణి' పోర్టల్‌లో తలెత్తిన లోపాల కారణంగా రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడానికే 'భూభారతి' కార్యక్రమం ప్రవేశపెట్టబడింది; 'భూభారతి చట్టం' రైతులు మరియు భూమి కలిగిన వారికి ఒక రక్షణ కవచంలా నిలుస్తుంది. అంతేకాకుండా, పేదలకు న్యాయం జరిగేలా చూసేందుకు, సర్వే నంబర్లకు సంబంధించిన చిన్న చిన్న సమస్యలను కూడా మేము పరిష్కరిస్తాము. రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుంది. మేము మొక్కజొన్న మరియు చిరుధాన్యాలను యుద్ధ ప్రాతిపదికన సేకరిస్తున్నాము. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైతులకు వ్యతిరేకంగా వ్యవహరించే ప్రతిపక్షాల మాటలను నమ్మవద్దుగతంలో రైతులపై ఆంక్షలు విధించిన వారే ఇప్పుడు కొనుగోలు కేంద్రాల వద్ద విమర్శలు చేయడం హాస్యాస్పదం. ఇది రైతు పక్షపాత ప్రభుత్వం. ప్రజా దర్బార్‌కు హాజరైన ఆయా గ్రామాల ప్రజల నుండి దరఖాస్తులను నేరుగా స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు; ఆ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తామని వారికి హామీలు ఇచ్చారు. సమస్యల పరిష్కారం దిశగా చిత్తశుద్ధితో పనిచేయాలని అధికారులకు సూచనలు జారీ చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, జిల్లాలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు, క్లస్టర్ పరిధిలోని సంబంధిత గ్రామాల సర్పంచులు, ప్రజలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు

పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్యూర్,క్యూర్, రేర్ అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించా మన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ఏరియాను మాన్యూఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలపై సమావేశంలో చర్చించారు.

## గంజాయి బ్యాచ్ పట్టివేత

- భారీగా గంజాయి ప్యాకెట్లు స్వాధీనం
- ఇద్దరు అంతరాష్ట్ర ముఠా సభ్యుల అరెస్ట్
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ

నల్లగొండ,మే9 :గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్టు చేసి వారి నుండి 104.5 కేజీల గంజాయి, ఒక లారీ, రెండు సెల్ ఫోన్లను నల్లగొండ పోలీసులు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. మరో ముగ్గురు ప్రధాన నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. శనివారం ఉదయం విజయవాడ నుండి హైదరాబాద్‌కు భారీ మొత్తంలో గంజాయి తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం రావడంతో కేతేపల్లి ఎస్ఐ సతీష్ పోలీసు సిబ్బంది, క్లూస్ టీమ్‌తో కలిసి కొర్లపహాడ్ టోల్ ప్లాజా సమీపంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో గ్రీన్ కలర్ అశోక్ లేలాండ్ లారీని ఆపి తనిఖీ చేయబోతుండగా లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులు వాహనం దిగి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని సోదాలు జరుపగా గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయన్నారు. నిందితులను జమ్ముకాశ్మీర్‌కు చెందిన పరంవీర్ సింగ్ అలంబుగా, మహారాష్ట్రకు చెందిన షా ఆలం పర్వేష్ ఆలం అన్సారిగా గుర్తించినట్లు తెలిపారు.

అంతర్ రాష్ట్ర మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌పై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి, నకిరేకల్ సీఐ హరిబాబు, కేతేపల్లి ఎస్ఐ సతీష్, పోలీస్ సిబ్బంది బి.వెంకటేశ్వర్లు, బి.వెంకట కృష్ణ, స్వామి, వెంకన్న, బాసిత్‌లను ఎస్పీ అభినందించారు. ఇదిలావుంటే నల్లగొండ జిల్లా కేంద్రంలో గంజాయి అమ్మకాలు చేస్తున్న ముఠాను అరెస్టు చేసి వారి నుండి 300 గ్రాముల గంజాయి, రెండు బైక్‌లు, రెండు సెల్‌ఫోన్లు స్వాదీనం చేసుకున్నారు. వారిని రిమాండ్‌కు తరలించినట్లు నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శనివారం ఉదయం హైదరాబాద్ రోడ్‌లోని హౌజింగ్ బోర్డు కాలనీ వద్ద గంజాయి అమ్మకాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం వచ్చినట్లు తెలిపారు. టూటౌన్ ఎస్ఐ యర్రా సైదులు తన సిబ్బంది బాలకోటి, షకీల్‌తో కలిసి పర్యటిస్తున్న క్రమంలో నలుగురు వ్యక్తులు రెండు బైకులపై అక్కడ అనుమానాస్పదంగా నిలబడి ఉండడంతో వారిని విచారించేందుకు ప్రయత్నించగా పారిపోవడానికి యత్నించారన్నారు. వెంటనే అప్రమత్తమై వారిని చేదించి ముగ్గురిని అదుపులోకి తీసుకోగా, మరో వ్యక్తి పరారైనట్లు తెలిపారు.వారిని విచారణ చేయగా హౌజింగ్ బోర్డు కాలనీకి చెందిన మహమ్మద్ అబ్దుల్ నయీమ్ అ ముజీబ్, మహమ్మద్ సోహెల్, షేక్ లతీఫ్ గా గుర్తించినట్లు చెప్పారు. పారిపోయిన వ్యక్తి రవీంద్రనగర్ కు చెందిన రౌడీషీటర్ బంటు-కార్తీక్‌గా తెలిసిందన్నారు. వారిని సోదా చేయగా వారి వద్ద 300 గ్రాముల గంజాయి లభించినట్లు వెల్లడించారు.

పరారీలోన్న బంటు కార్తీక్ ఇతర ప్రాంతాల నుండి గంజాయిని కొనుగోలు చేసి వీరికి సరఫరా చేస్తున్నట్లు తెలిసిందన్నారు. నిందితులు స్వయంగా గంజాయి సేవించడమే కాకుండా, చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఒక్కో ప్యాకెట్ ను రూ.500లకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. పరారీలోన్న బంటు కార్తీక్ పై గతంలో అనేక క్రిమినల్ కేసులు నమోదై కాగా టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అతనిపై రౌడీషీట్ కూడా ఉందని, మహమ్మద్ అబ్దుల్ నయీమ్ పై గతంలో హైదరాబాద్ మంగళహాట్ పోలీస్ స్టేషన్ లో ఆర్మ్స్ యాక్ట్ కింద కేసు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్ఐ వై.సైదులు, సిబ్బంది ఎల్.బాలకోటి, ఎండీ.షకీల్, మహేష్, వీరాంజనేయుల పాల్గొన్నారు.

# సంపాదకీయం

## తమిళనాట భేతాళ ప్రశ్నలు ?

తమిళనాట ప్రతిష్టంభనకు చిన్న పార్టీలు ఆడుతున్న పెద్ద డ్రామాలు కలుషిత రాజకీయాలకు పరాకాష్టగామారాయి. లెఫ్ట్ పార్టీలు, ముస్లిం పార్టీ సహా ఇతర చిన్న పార్టీలు ఒకటి అరా సీటు సంపాదించినా బేరాలాడుతున్న తీరు వల్ల తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుకు ఆటంకాలు వస్తున్నాయి. ఈ క్రమంలో తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోందన్నారు. అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతా యన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది. రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించా లని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందే నన్నారు. ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో ఇబ్బందులు పడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. ప్రజా తీర్పును వమ్ము చేసేలా చిన్న పార్టీలు దోబూచులాడు తున్నాయి. మద్దతుకు ఓకే చెప్పి గవర్నర్‌కు లేఖలు అందించడంలో వెనక్కి తగ్గాయి. దీంతో మెజార్టీ విషయంలో గవర్నర్ సంతృప్తి చెందక పోవడంతో ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో ప్రతిష్టంభన కొనసాగుతోంది. 234 స్థానాలున్న అసెంబ్లీలో 108 స్థానాల్లో విజయ దుందుభి మోగించింది. అధికారం పొందడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ కు కేవలం పదకొండు స్థానాలు తక్కువ. ఇటువంటి పరిస్థితిలో అసెంబ్లీలో అతి పెద్ద పార్టీగా అవతరించిన పార్టీ నేతను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించడం అన్నది కేవలం ఆనవాయితీ మాత్రమే. గతంలో అటల్ బిహారి వాజ్‌పేయి నాయకత్వంలోని బిజెపికి నాటి రాష్ట్రపతి అటువంటి అవకాశం ఇవ్వడం 13 రోజుల్లో మెజారిటీ రుజువు చేసుకోలేక వాజ్‌పేయి రాజీనామా చేసిన విషయం అందరికీ తెలిసిందే! దేశంలోనూ వివిధ రాష్ట్రాల్లోనూ ఇటువంటి దృష్టాంతాలెన్నో జరిగాయి. అయితే ప్రమాణానికి ముందు మద్దతు లేఖలతో సం÷-యా బలం తెలుసుకోవడం గవర్నర్ విధి. దీనిని ఎవ్వరూ తప్పు పట్టాల్సిన పనిలేదు. తమిళనాడు ప్రజలు విజయ్ నాయకత్వంలోని టివికె పార్టీకి మె.ఆర్టీ సీట్లు కట్టబెట్టారు. ఫలితాలు వచ్చిన మరునాడే అతి పెద్ద పార్టీగా వచ్చిన తమను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ చేసిన విజ్ఞప్తిని గవర్నర్ ఆహ్వానిస్తూనే మద్దతు లేఖలు కోరారు. అయితే విజయ్ కూడా ఈ విషయంలో కొంత డ్రామాలు ఆడుతున్నట్లుగా ఉంది. అయిదు సీట్లున్న కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉన్నప్పటికీ మెజారిటీకి అవసరమైన మద్దతు మాత్రం చూపడం లేదు. తమిళ ప్రజా తీర్పును అమలు చేయడానికి తమిళనాట గందరగోళం సృష్టించారని తమిళ పార్టీలే యత్నిస్తున్నాయి. వామపక్షాలు బేషరతు నిర్ణయం తీసుకొని టివికె ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ప్రకటించాయి. విసికె మద్దతు లేఖ ఇస్తే మేజిక్ ఫిగర్ చేరుకోవడం సులువవుతుంది. ఈ క్రమంలో తమిళనాడులో నూతన ప్రభుత్వ ఏర్పాటుపై ఇంకా ప్రతిష్టంభన వీడలేదు. విజయ్ నేతృత్వంలోని టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ.. ప్రభుత్వ ఏర్పాటుకు సతమతమవుతోంది. చిన్న పార్టీల మద్దతు ఉందని చెబుతూ మూడు రోజుల్లో మూడుసార్లు గవర్నర్‌ను కలిసినా.. ప్రభుత్వ ఏర్పాటుకు ఆ రాష్ట్ర లోక్‌భవన్ నుంచి పిలుపు రాకపోవడం తమిళ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠగా మారింది. ఇదంతా కేవలం మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలు సమకూర్చడంలో చేస్తున్న జాప్యంగానే చయెడాలి.

## గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన టిటిడి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్

తిరుపతి తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర సందర్భంగా టిటిడి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మేళతాళాలతో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల ఆధ్యాత్మిక కోలాహలంతో తుడా ఆఫీస్ నుండి తాతయ్యగుంట గంగమ్మ తల్లి దేవాలయం వరకు ఘనంగా పాదయాత్ర నిర్వహించి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించినట్లు ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, టిటిడి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ తెలిపారు. ప్రతి సంవత్సరం ఉద్యోగుల తరపున గంగమ్మ తల్లికి సారె సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని ఆయన పేర్కొన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో అందరు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించినట్లు, అలాగే గంగమ్మ తల్లి మహాప్రసాదంను ఉద్యోగులందరికి ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని చీర్ల కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వంకీపురం పవన్, అసోసియేట్ ప్రెసిడెంట్ మణికంఠ, కోశాధికారి గుంటూరు రేఖ, వర్కింగ్ ప్రెసిడెంట్ గంట భరత్, వైస్ ప్రెసిడెంట్ కొప్పర్తి శివ, టీటీడీ ఉద్యోగ సంఘ నాయకులు రమాదేవి,



సారిక, మదన్ మోహన్, చిన్నంగారి సూరిబాబు, ఆంజనేయులు, అశోకన్, విశ్వనాధం, మదన్, వెంకటనాగులు, రమణ, శ్రీనివాస మూర్తి, చంద్ర కిరణ్, వాసన్, శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, ఉమాశంకర్, సురేష్, ఈశ్వర్ నాయక్, గుణ, తేజేశ్వర్ రెడ్డి, టి. భరత్, టీటీడీ ట్రాన్స్పోర్ట్, టీటీడీ ప్రెస్, క్యాంటీన్, హెల్త్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్య కు శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు:సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

మల్కాజిగిరి, జవహర్ నగర్, మే 9, (విజన్ ఆంధ్ర): జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్య కు శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చినందుకు టిపిసిసి అధికార ప్రతినిధి, మాజీ డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధి పనులకు చెందిన ప్రతిపాదనలను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మల్కాజ్గిరి



ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డి, మాజీ శాసన సభ్యులు సుధీర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రెడ్డి,జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ జేఏసీ సభ్యులు తదితరులు కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందించారు.

## శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలోవిజయవంతంగా స్వచ్ఛ సర్వేక్షణ్



అల్వాల్, మే 9,(విజన్ ఆంధ్ర): ఓల్డ్ ఆల్వాల్ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ కార్యాలయంలో శుక్రవారం కాలనీ అధ్యక్షులు బి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో'స్వచ్ఛ సర్వేక్షణ్' ప్రోగ్రాం (స్వచ్ఛభారత్ సర్వే ) జరిగింది. అల్వాల్ మున్సిపాలిటీ స్వచ్ఛభారత్ డిపార్ట్మెంట్ సర్వే ప్రతినిధులు జ్యోతి తదితరులు హాజరై చాలామందికి ఫోన్లో ఎవరిది వారు యాప్ డౌన్లోడ్ చేసుకుని సొంతగా యాప్ ప్రశ్నలకు సరైన సమాధానాలు ఎవరికి నచ్చిన విధంగా వారు సమర్పించడం జరిగింది. కార్యాలయానికి రానివారు యాప్ డౌన్లోడ్ చేసుకొని ఇండ్ల వద్ద ఎవరిది వారు ఎక్కడైనా ఎవరైనా చేసుకోవచ్చని సర్వే ప్రతినిధులు తెలియజేశారు. దీని ద్వారా ప్రభుత్వ సేవా కార్యక్రమాలు సజావుగా సాగేందుకు ఉపయోగకరంగా ఉంటుంది. ప్రజా సమాచారం అధికారుల దృష్టిలోకి వెళ్లడం ద్వారా పౌర సేవలు జరుగుటకు ఉపయుక్తంగా ఉంటుంది. దీనివలన అధికారులకు కూడా ప్రజలు ఏమనుకుంటున్నారో సరియైన సమాచారం కరెక్ట్ గా తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో అధికారులు పి ఓ సుధాకర్, కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ సురేష్ నాయక్, ఆర పీలు లత, లక్ష్మి జ్యోతి,కాలనీ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, సాయిరాంగౌడ్, రవి, నారాయణ, భాస్కర్ గౌడ్, శివశరణప్ప, ఆదినారా యణ, నాగన్న తదితరులు పాల్గొన్నారు

## సాహిత్య వారంలో భాగంగా కథక సమ్మేళనం

హైదరాబాద్ మే 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్) : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ నిర్వహణలో రవీంద్రభారతి పాల్కురికి సోమన్న మూల వేదికపై నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజాకళ " 99 రోజుల సాంస్కృతిక మహోత్సవంలో కొనసాగుతున్న సాహిత్య వారంలో కథక సమ్మేళనంలో పాల్గొన్న కథకులు మంచి కథనాలను వినిపించి ప్రేక్షకుల హృదయాలను దోచుకున్నారు. ఈ ప్రతిభావంతులైన కధకులను భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు సర్పింహా రెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక శాఖ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమానికి విద్యానందాచారి చక్కటి వ్యాఖ్యానాన్ని అందించారు.




## ప్రభుత్వ పాఠశాలలో బోరు వేయించిన కేంద్ర మంత్రి బండి సంజయ్..

### బోర్ వెల్ ను ప్రారంభించిన కార్పొరేటర్ మాసం గణేష్...

కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) మే 09.కరీంనగర్ పట్టణం39 వ డివిజన్ పోచమ్మవాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నీటి అవసరాల కోసం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బోరు వేయించారు. శనివారం రోజున బోర్ వెల్ ను స్థానిక కార్పొరేటర్ కార్పొరేటర్ మాసం గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాసం గణేష్ మాట్లాడుతూ పాఠశాలలో నీటి సమస్య ఉందనే విషయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకు వెళ్ళగానే ఆయన వెంటనే స్పందించి బోర్ మంజూరు చేయించారని తెలిపారు. పాఠశాల అవసరాల కోసం బోర్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. హరీష్, ఉపాధ్యాయులు ఎం. రాజు, అంగన్వాడీ టీచర్ పద్మ,



గోనెల రమేష్ ,పాఠశాల సిబ్బంది, విద్యార్థినీలు, విద్యార్థులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## 'నెల్లూరు వర్ధమాన సమాజం' నిర్వహణలో వైభవంగా 'రవీంద్రనాథ్ ఠాగూర్' జయంతి సభ



హైదరాబాద్ మే 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సుప్రసిద్ధ న్యాయవాది ,రవీంద్రనాథ్ టాగూర్ జయంతి సభ వ్యవస్థాపకుడు స్వర్గీయ పి.వి.రమణారెడ్డి స్మృత్యర్థంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్వాహకురాలు "'వినయ చేజెర్ల'" నేతృత్వంలో నిర్వహించిన మహాకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సభ సాహితీవేత్తలు, కవులు, కళాకారుల సమక్షంలో గొప్ప వైభవంగా జరిగింది. శుక్రవారంనాడు రవీంద్రభారతి మొదటి అంతస్తు కాన్ఫరెన్స్ హాల్, సైఫాబాద్, హైదరాబాద్ వేదికగా 'నెల్లూరు వర్ధమాన సమాజం' నిర్వహణలో ఏర్పాటు చేసిన ఈ రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సభ అతిథులు రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి పూలమాలవేసి ఆ మహనీయుని గొప్పతనాన్ని సభలో ప్రధాన వక్తగా వాడ్రేవు చినవీరభద్రుడు, రవీంద్రుని కథల గురించి తెలియపరస్తూ, కల్పికలు, వ్యాసాలు, సంగీతం, తత్వం, రూపకాలు, కధలు, చిత్రలేఖనం, నటన పాడటంలో బహుముఖ ప్రజ్ఞావంతుడు అని, ఆయన తన భావాలను నిర్భయంగా నిస్సంకోచంగా, నిర్ద్వందంగా ప్రకటించేవారని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సాంస్కృతిక శాఖ సంచాలకుడు ఏనుగు నరసింహారెడ్డి హాజరై మాట్లాడుతూ, భగ్న హృదయ, సంధ్యా గీత్, నిర్ఘరేరు, స్వప్న హృదయం, ప్రభాస్, సంగీత్,చిత్రా, చైతాలి, కణిక, కల్పన, క్షణిక, నైవేద్య మొదలగు ఎన్నో కవితా సంపుటాలు రవీంద్రనాథ్ ఠాగూర్ రచించారని, ఆయన ఎన్నో నాటికలు నాటకాలు సంగీత రూపకాలు రచించారన్నారు. ఆయన శాంతినికేతన్ విద్యా సంస్థను స్థాపించారని కాలాక్రమేణా అది విశ్వభారతిగా పేరు మారిందని పేర్కొన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ ఎన్నో నాటికలు, నాటకాలు రాసి మెప్పించారని, వాల్మీకి, చిత్రాంగద, ప్రకృతి, ప్రతీకారం, కచ దేవయాని, విసర్జన, శరదోత్సవ్, ముక్తదార, నటీర్ పూజ మొదలగు అనేక నాటకాలను రచించారని తెలిపారు. రాజేష్ చౌకీర్ బాలి, నౌకా డూబీ అనేక కథలను ఆయన రాశారని తెలుపుతూ, ఆయన రాసిన గీతాంజలి కి నోబెల్ బహుమతి లభించిందని, విశ్వకవిగా గుర్తింపు లభించిందని కొని ఆడారు.రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన "జనగణమణ" మన జాతీయగీతం అయిందన్నారు.ఠాగూర్ సుమారు 2000 చిత్రాలను గీశారని, అవి లండన్, పారిస్, న్యూయార్క్ మొదలగు చోట్ల చిత్రకళా ప్రదర్శనలలో ప్రదర్శితమయ్యాయని తెలియజేశారు. రవీంద్రుని గొప్పతనాన్ని గుర్తించి ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయం గుర్తించి ఆయనకు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసి సత్కరించిందని ఏనుగు నరసింహారెడ్డి అభిప్రాయపడ్డారు.ప్రముఖ రచయిత్రి అత్తలూరి విజయలక్ష్మి ఈ సభకి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, విశ్వకవి రవీంద్రుడు ఎన్నో పత్రికలకు సంపాదకత్వం వహించారని, భారతీయ సంగీతంలో రవీంద్ర సంగీతం అనే ప్రత్యేక శాఖను సృష్టించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంతోమంది ప్రముఖులు రవీంద్రనాథ్ ఠాగూర్ గొప్పదనం గురించి ఆ మహనీయుడు కళారంగానికి చేసిన విశేష సేవలు గుర్తుకు తెచ్చుకున్నారు. సభా ప్రారంభంలో "వినయ చేజెర్ల" రవీంద్రుని గీతాలను సుమధురంగా ఆలపించారు

## స్వీయ గణన మారథాన్ రన్ ప్రారంభం




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 9 (విజన్ ఆంధ్ర):మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు జనాభా గణన కార్యక్రమం ఈరోజు పట్టణంలోని రైల్వే స్టేషన్ సెంటర్ నుండి బస్టాండ్ వరకు స్వీయ గణన మారథాన్ రన్ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్, అదనపు జనగణన అధికారి అనిల్ కుమార్, హాజరై ర్యాలీని ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ స్వీయ గణన వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు, ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన ప్రారంభించి నిర్వహించడం జరుగుతుందని ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు, మే 11 నుండి జూన్ 9 వరకు ఇండ్ల గణన, ఇండ్ల సందర్శన జనగణన సిబ్బంది హాజరుకానున్నారని, ఆ కార్యక్రమంలో తమ వివరాలన్నీ నమోదు చేసుకోవాలని సూచించారు, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఈ జన గణన కార్యక్రమంలో పాల్గొని వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, డిపిఓ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, సెన్సెస్ సిబ్బంది వినయ్, ఉద్యోగులు అశోక్, రాము, వెంకటేశ్వర్లు,తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు, స్వయం సహాయక బృందాల సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి మరియు మహిళా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి జిల్లా మే 09 ( విజన్ ఆంధ్ర ) ఘనపూర్ మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కూసు మమత మహేందర్ దంపతులు మరియు చిట్యాల మండలంలోని ఒడితల గ్రామానికి చెందిన సట్ల కవిత కుమార్ గార్ల ఇందిరమ్మ ఇండ్ల హౌసింగ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గృహ కార్యక్రమాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై కుటుంబ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక భద్రత మరియు గౌరవప్రదమైన జీవన విధానానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని అన్నారు. మహిళ సాధికారత ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక



వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పేదల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే గారు వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రజక మెరిట్ విద్యార్థులకు ఘన సన్మానం

### విద్యతోనే ఉన్నత భవిష్యత్తు సాధ్యం.రజక న్యాయవాదుల అసోసియేషన్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 09:ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని, విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని రజక న్యాయవాదుల అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు.సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లోరజకన్యాయవాదులఅ సోసియేషన్ఆధ్వర్యంలో రజక మెరిట్ విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి మరియు ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.పదో తరగతిలో 584, 583, 562 మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు ఇంటర్‌లో 465, 461, 435 మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా ప్రోత్సహించారు. కష్టపడి చదివితే ఎలాంటి లక్ష్యమైనా సాధ్యమేనని, విద్యార్థులు తమ తల్లిదండ్రులు మరియు సమాజానికిగర్వకారణంగా




నిలవాలని సూచించారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత ఫలితాలు సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చిన్న రాజ్ పండరి, భూంపల్లి శ్రీహరి, కోడూరు రాము, రమేష్, భాను ప్రసాద్, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పలువురు పాల్గొన్నారు.

## సన్ రైస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

సంగారెడ్డి, విజన్ ఆంధ్ర బ్యూరో. (మే :09)సన్రైజ్ హాస్పిటల్, సన్రైస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం, ఉచిత కార్డియాలజీ క్యాంపును నిర్వహించారు. హాస్పిటల్ అధినేత స్వామి గౌడ్ పుట్టిన రోజు పురస్కరించుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్టు ఎండి సంతోష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 300 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ అధినేత స్వామి గౌడ్



మాట్లాడుతూ తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం సంతోషకరమని అలాగే కార్డియాక్ సేవలను ఇటీవలే ప్రారంభించామని సంగారెడ్డి పరిసర ప్రాంత ప్రజలు మా సేవలను వినియోగించుకోవాలని కోరారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వ్యవసాయ రంగానికి నీటి వినియోగం అత్యంత కీలకం : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి జిల్లా మే 09 (విజన్ ఆంధ్ర) ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాలలో భాగంగా నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శాయంపేట మరియు ఘనపూర్ మండలాల్లో నిర్వహించిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ వ్యవసాయ రంగ అభివృద్ధికి నీటి వినియోగం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి చుక్క నీటిని సద్వినియోగం చేసుకుంటూ రైతులు పంటల సాగును శాస్త్రీయ పద్ధతుల్లో కొనసాగించాలని సూచించారు. నీటి విలువను గుర్తించి ఆయకట్టు ప్రాంతాల అభివృద్ధి, కాలువల సంరక్షణ, నీటి పంపిణీ సమర్థవంతంగా జరిగితే రైతులకు మరింత లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే గారు వివరించారు. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట నీటి పారుదల శాఖ అధికారులు, స్థానిక సర్పంచ్‌లు, మండల పార్టీ అధ్యక్షులు, రైతులు, ముఖ్య నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వేరు వేరు ఘటనలో ఉరి వేసుకొని ఇద్దరు మృతి



భూపాలపల్లి జిల్లా 09 మే (విజన్ ఆంధ్ర)భూపాలపల్లి మండలం నాగారశీ గ్రామానికి చెందిన పింగిలి కరుణాకర్ రెడ్డి (40 సం) శుక్రవారం రాత్రి భూపాలపల్లి మండల కేంద్రంలో చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడు. కుటుంబ వివరాల ప్రకారం మృతునికి భార్య ఒక కుమారుడు 10 వ తరగతి కుమార్తె. 8వ తరగతి చదువుతున్నారు. భార్య పిల్లలను చదివిస్తూ నివసిస్తున్నది. కర్ణాకర్ రెడ్డి తాగుడుకు బానిసై కుటుంబం తో కలిసి ఉండక మనస్థాపానికి గురి చెంది ఉరి వేసుకొని మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మరొకరు భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం ఆ నగరంపల్లి గ్రామానికి చెందిన మునిగాల చిలకయ్య వయసు (75 సం) ఇతనికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె అందరి వివాహం జరిగింది. భార్య 15 సం.ల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో పదే పదే భార్యని గుర్తు చేసుకొని మనస్థాపానికి చెంది ఉరి వేసుకొని మృతి చెందడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

### జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 09 ( విజన్ ఆంధ్ర ): 2026 మే 13 సోమవారం నుండి 20 వరకు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వికారాబాద్ లో నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్ల, డిపార్ట్మెంట్ ఆఫీసర్ల, కస్టోడియన్ల, అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లు ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ మెంబెర్స్ ఒరియంటేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను ప్రతి రోజు రెండు విడతలలో నిర్వహిస్తామన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు రెండవ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా తల్లి దండ్రులు సహకరించాలన్నారు. సప్లీమెంటరీ పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 20 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు అయన తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఇంటర్నెట్, ప్రింటర్, సి సి కెమెరాలు నిరంతరాయమైన విద్యుత్ తో పాటు, తాగు నీటి సౌకర్యం కలిగి ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.

విద్యార్థులు హాల్ టికెట్ల ను సంబంధిత కళాశాల ల ప్రిన్సిపాళ్ళ నుండి పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమం లో డి ఈ సి మెంబర్లు బుచ్చిరెడ్డి, సత్తయ్య, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్ళు, ఉపన్యాసకులు, జిల్లా నోడల్ ఆఫీస్ సిబ్బంది సలీమా బేగం, ఇందిరమ్మ పాల్గొన్నారు.

## తమిళనాట కొనసాగుతున్న సందిగ్ధత విజయ్ తీరుపై డిఎంకె ఆగ్రహం

చెన్నై,మే9తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది.ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించిందిరాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్‌ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించాలని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందేనన్నారు.

# బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు.. తెలంగాణ రాజకీయాల్లో కలకలం

### మైనర్ బాలిక ఫిర్యాదుతో కేసు నమోదు.. హనీ ట్రాప్ ఆరోపణలతో బండి సంజయ్ వర్గం ప్రతివాదం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 09బిహైదరాబాద్:కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు కావడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మైనర్ బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసిదర్యాప్తుప్రారంభించారు.బిఫిర్యాదు ప్రకారం,17 ఏళ్ల మైనర్ బాలికకు మద్యం తాగించి లైంగిక దాడికిపాల్పడ్డాడని ఆరోపించారు. మొయినాబాద్ప్రాంతంలోని ఫార్మ్ హౌస్‌తో పాటు మరో రెండు ప్రాంతాల్లో ఈ ఘటనలు జరిగినట్లు బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకు వివరించినట్లు సమాచారం.బిఈ కేసులో భారతీయ న్యాయ సంహిత (దీఎన్) సెక్షన్లు 74, 75తో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 11 తీ/ష 12 కింద బండి సాయి భగీరథ్‌పై కేసు నమోదు చేసినట్లుతెలిసింది.ప్రస్తుతంపోలీసులుబాధితురాలివాంగ్మూలం,కాల్డేటా,డిజిటల్ ఆధారాలు,మెడికల్ సంబంధిత వివరాలను సేకరిస్తున్నట్లుసమాచారంఇక బాధితురాలి తల్లిదండ్రులు సంచలన ఆరోపణలుచేస్తున్నారు.తమ కుమార్తెపై మానసిక ఒత్తిడి పెరగడంతో రెండు సార్లుఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని వారు ఆవేదనవ్యక్తంచేస్తున్నారు. అలాగేకేసునుంచితప్పించుకునేందుకు తమ కూతురిపైనే తప్పుడు కేసులు పెట్టించే ప్రయత్నాలుజరుగుతున్నాయనిఆరోపిస్తున్నారు.బిఅయితే ఈ వ్యవహారంపై బండి సంజయ్ వర్గం పూర్తిగా భిన్నమైన వాదన వినిపిస్తోంది. ఇది రాజకీయ ప్రేరేపిత"హనీ ట్రాప్"వ్యవహారమని,తమ వద్ద నుంచి రూ.5 కోట్ల డిమాండ్ చేశారని చెబుతున్నారు.రాజీ ప్రయత్నాల్లో భాగంగా రూ.50 వేల రూపాయలు ఇచ్చినట్లు కూడా ప్రచారం జరుగుతోంది.బిఅయితే" ఎలాంటితప్పుచేయనప్పుడు డబ్బులు ఎందుకు ఇచ్చారు?"అన్న ప్రశ్న ఇప్పుడు సోషల్ మీడియాతో పాటు రాజకీయ వర్గాల్లోనూ చర్చకు దారి తీస్తోంది.ఈ అంశంలో నిజానిజాలు పోలీసు దర్యాప్తులోనే తేలాల్సి ఉంది.బిప్రస్తుతం ఈ కేసు రాజకీయంగా కూడా వేడెక్కుతోంది.అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటుండగా,సోషల్ మీడియాలో ఈ వ్యవహారం వైరల్‌గా మారింది.కేసు దర్యాప్తు ఏ మలుపుతిరుగుతుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది

# రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

### -మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

విజన్ ఆంధ్ర మెదక్ బ్యూరో చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో అదనపు కలెక్టర్ నగేష్,వ్యవసాయ, సివిల్ సప్లై, మార్కెటింగ్, ట్రాన్స్పోర్ట్, రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.. ధాన్యం చివరి గింజలకు కొనాలని, ధాన్యం తరలింపు ప్రక్రియలో ఆలస్యం అవుతుందని, రైస్ మిల్లులో హమాలీల సమస్యను పరిష్కరించుకోవాలని, ధాన్యం తరలింపు ప్రక్రియలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారు తెలుపాలని అధికారులపై ఆగ్రహించారు. రైతులు ధాన్యం తరలింపు పై రోడ్లపైకి వచ్చిన సంఘటన, ధర్నాలు చేసిన విధానం, రైతు పెట్రోల్ బాటిల్ తో రోడ్ల పైకి వచ్చారు ఇలాంటి సంఘటనకు ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేయాలన్నారు.తమది రైతు ప్రభుత్వమని, రైతు సమస్యలపై తప్పకుండా గళం ఎత్తుతామన్నారు. ముఖ్యమంత్రి ,మంత్రులు 24 గంటలు రైతుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నట్లు వివరించారు. తాను ప్రజలు, రైతులు ఎన్నుకుంటే వచ్చానని వారికోసం ఎవరినైనా ప్రశ్నిస్తానన్నారు. తక్షణమే



అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలను స్పీడ్ అప్ చేయాలని అధికారులు ఆదేశించారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ధాన్యం సేకరణ సజావుగా నిర్వహిస్తామని, హమాలీల సమస్యను పరిష్కరిస్తామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపడతామన్నారు. నాలుగైదు రోజుల్లో మరింత స్పీడ్ అప్ చేసి రైస్ మిల్లుల వద్ద అన్ లోడింగ్ ప్రక్రియను సైతం త్వరిత గతిన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రాధికా భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడి భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ ఊరటి మునెందర్



ఃభూపాలపల్లి జిల్లా మే 09 (విజన్ ఆంధ్ర ) భారత ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి గెలిచిన తరువాత తెలంగాణకు మొదటిసారిగా విచ్చేస్తున్న సందర్భంగా రేపు హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించ తలపెట్టిన భారత ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు భూపాలపల్లి జిల్లా ప్రజలు,పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మీడియా కన్వీనర్ ఊరటి మునేందర్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ఃఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా ప్రధాని మోదీ ఈ సభకు వస్తున్నారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీ వైపు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ బహిరంగ సభ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని, జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామల నుంచి బీజేపీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు,శక్తి కేంద్ర ఇన్చార్జిలు,బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

## జనగణన ప్రతి పౌరుడి బాధ్యత అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి




ఖమ్మం, మే 09 (విజన్ ఆంధ్ర)జనగణన ప్రతి పౌరుడి బాధ్యత అని, సమగ్ర సమాచారం దేశాభివృద్ధికి పునాది అని జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.జనగణనపై జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం ఉదయం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నుండి జడ్పీ సెంటర్ వరకు నిర్వహించిన జనగణన అవగాహన వాక్ ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, క్రీడాకారులు, ప్రజలు, వాకర్స్ తో కలిసి ర్యాలీ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి.. జనగణన ప్రక్రియలో భాగంగా స్వీయ గణన విధానం మే 10 వరకు జరుగుతుందని, ఈ స్వీయ గణనలో స్వచ్ఛందంగా నమోదు చేసుకోసుకొని, ఈ స్వీయ నమోదు శాతాన్ని మరింతగా పెంచాలని, అందరూ ఈ స్వీయ గణనలో నమోదు చేసుకోవాలని కోరారు. మే 11వ తేదీ నుంచి ఇంటింటి గణన ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఇందులో మొత్తం 34 ప్రశ్నలు ఉంటాయని, ఈ వివరాలు అంతా కూడా గోప్యంగా ఉంటుందని, అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని, ప్రజలు ఎటువంటి భయం పడాల్సిన అవసరం లేదని, దీనికి సంబంధించిన సహాయ కేంద్రం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అదే విధంగా జనగణనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన అవగాహన వాక్‌లో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు.జిల్లాలోని ప్రతి కుటుంబం సరైన వివరాలు అందించి జనగణన విజయవంతానికి సహకరించాలని కోరారు. జనగణన ద్వారా ప్రభుత్వానికి ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన అవగాహన ఏర్పడి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి దోహదపడుతుందని తెలిపారు.దేశ అభివృద్ధికి ఖచ్చితమైన గణాంకాలు ఎంతో అవసరమని, "మన సమాచారం మన భవిష్యత్తు" అనే భావనతో ప్రతి ఒక్కరూ జనగణన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీవో శ్రీనివాస్, డీఎస్డీవో సునీల్ రెడ్డి, ఎస్ఓ శ్రీధర్, డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, ఇతర వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, క్రీడాకారులు, యువత, విద్యార్థులు, నగర ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం నిర్వహించిన బైరెడ్డి ఫౌండేషన్

### తీవ్ర ఎండల నేపథ్యంలో ప్రజలకు నిమ్మరసం, మజ్జిగ పంపిణీ

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లామే9, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రతతో సాధారణ ప్రజలు, కార్మికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ బాయిరెడ్డి ఫౌండేషన్ సమాజ సేవలో భాగంగా, శనివారం నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో మే 7 నుంచి 9 వరకు మూడు రోజుల పాటు విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించింది. ఇందులో భాగంగా నిమ్మరసం, మజ్జిగ, ఆహారం పంపిణీ, రక్తదాన శిబిరం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టి వేలాది మందికి అండగా నిలిచింది. చిరంజీవి ఐ, బ్లడ్ బ్యాంక్ సహకారంతో గచ్చిబౌలిలో





నిర్వహించిన రక్తదాన శిబిరంలో 300 మందికి పైగా ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వద్ద క్యాన్సర్ రోగులు, వారి కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బందికి సుమారు వెయ్యి ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. మహే బాయిరెడ్డి, హరి బాయిరెడ్డి స్థాపించిన బైరెడ్డి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయం అని ఫెనోమ్ హ్యూమన్ రిసోర్సెస్, టాలెంట్ అక్విసిషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పిండిపేర్కొన్నారు.

## నేడు ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ జమ్ము రమేష్ పిలుపు



శాలిగౌరారం,మే 09(విజన్ ఆంధ్ర) : నేడు హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సూర్యాపేట బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ జమ్ము రమేష్ పార్టీ కార్యకర్తలు, అభిమానులకు పిలుపునిచ్చారు.ఈసంధర్భంగా మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా రూ.7,150 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారని పేర్కొన్నారు.తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, రాబోయే శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పదో తేదీన జరిగే సభకు శాలిగౌరారం మండలం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల నాయకులు బోడరాజు, రాచకొండ సందీప్, ఏమగాని వీరేందర్, అయితగోని గణేష్, రెబ్బ ఉమేష్, ఉడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ పార్క్ లోని పరికరాలు మరమ్మత్తు చేయండి



భూపాలపల్లి జిల్లా 09 మే (విజన్ ఆంధ్ర)భూపాలపల్లి లో ఉన్నటువంటి జయశంకర్ పార్క్ లో ఉన్న ఎక్ససైజ్ పరికరాలన్నీ రిమూవ్ చేసి మున్సిపాలిటీ వాళ్లు తీసుకపోవడం జరిగింది ఇంతవరకు మళ్లీ కొత్తవి గాని తీసుకు వెళ్లిన పరికరాలు రిపేర్ చేసి కానీ ఇంతవరకు ఫిట్ చేయలేదు కాబట్టి సింగరేణి రిటైర్మెంట్ కార్మికులు మరియు వ్యాపారస్తులు గృహిణులు పిల్లలు ఈ పార్కులో రోజు ఉదయము సాయంత్రం వాకింగ్ చేస్తూ పిల్లలు సాయంత్రం ఆడుకుంటూ ఉంటారు కానీ ఇంతవరకు పిల్లలు ఆడుకోవడానికి ఉన్నటువంటి పరికరాలు పెద్దవాళ్లు ఎక్సర్సైజ్ చేసే పరికరాలు ఇంతవరకు ఫిట్ చేయలేదు కావున వెంటనే మున్సిపాలిటీ చైర్మన్ మరియు కమిషనర్ గారు వెంటనే చొరవ తీసుకొని ఎక్సర్సైజ్ పరికరాలు పిల్లలు ఆడుకునే పరికరాలు అన్ని కొత్తవి గాని అవే రిపేర్ చేసి కానీ వెంటనే ఫిట్ చేసి అందుబాటులోకి తీసుకురావాలని సింగరేణి విశ్రాంత కార్మికులు కోరుచున్నారు లేనిచో మున్సిపాలిటీ ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించడం జరుగుతుంది. వెంటనే చర్య తీసుకుని కోరుతున్నాం. సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సింగరేణి విశ్రాంత కార్మికులు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా



నర్మెట్ట, మే09(విజన్ ఆంధ్ర):నర్మెట్ట మండలం మలకపేటలో శనివారం జరిగిన బానోత్ బిల్యు నాయక్ కుమారుడు నరేందర్ వివాహానికి ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారాస నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నిర్వహిస్తున్న పశుసంవర్ధక శాఖ పశువులకు రోగ నిరోధక మందులను వేస్తున్న సిబ్బంది



సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 9సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వముప్రతిష్టాత్మకంగాచేపట్టినప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ భాగంగా ఎండాకాలంలో పశువులకు వివిధ రకాల రోగాలు సహజంగా వస్తూ ఉంటాయి వాటి నుండి ఉపశమనం నాకు రోగనిరోధక శక్తి మందులను వాటితో పాటు ఇంజక్షన్లను కూడా గ్రామ సర్పంచ్ మంచాల నవీన తో ప్రారంభించడం జరిగింది జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ వారు పశువులకు గర్భకోశ వ్యాధుల శిబిరము, మేలు దూడల ప్రదర్శన, గడ్డి గింజల పంపిణి, దూడలకు నట్టలనివారణ,పశువులకు ఎండాకాలం లో తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలగునవి జిల్లాలో ఉన్న అన్ని మండలాల్లో చేయడం జరిగినది ఈ కార్యక్రమం లో జిల్లా అగ్రికల్చర్ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ విజయ డైరీ, సర్పంచులు, పశు వైద్యులు,పశు సంవర్ధక శాఖ సిబ్బంది, గోపాల మిత్రులు, డైరీ సిబ్బంది, రైతులు మొదలగువారు పాల్గొన్నారు

# బాల్య వివాహం అడ్డుకున్న అధికారులు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర,): మే 09కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ మండల పరిధిలోని దుబ్బ తండ గ్రామంలో ఓ అమ్మాయి కి బాల్య వివాహం చేస్తున్నారని 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ రావడంతో వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్. డి సి పి యు ప్రతినిధులు వెల్దండ కు చేరుకొని పోలీసువారి సాయంతో అమ్మాయి వాళ్ళ ఇంటికి వెళ్లి రెస్క్యూ చేసి. సి డబ్ల్యూ సి వారి ఆదేశాల ప్రకారం అమ్మాయిని నాగర్ కర్నూల్ తరలించి కౌన్సెలింగ్ నిర్వహించి. శనివారం సెకండ్ సాటర్డే కావడంతో, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశాల మేరకు అమ్మాయి కి వసతి కోసం సఖి సెంటర్లో పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక వెల్దండ సీఐ . ఎస్సై. డిసిపియు మధు బాబు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేసు వర్కర్ మల్లీశ్వరి . పాల్గొనడం జరిగింది.

# ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కావలి కొండయ్య దాతృత్వం

## పశు వైద్య కేంద్రానికి ఫ్రిడ్జ్ విరాళం

## పశువుల టీకాలు మందులు సురక్షితమే లక్ష్యం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 09 ( విజన్ ఆంధ్ర ) : పశువుల రక్షణే లక్ష్యంగా పశు వైద్యులు కృషి చేస్తారు. పశువులు అనారోగ్యం పాలైతే నాణ్యమైన టీకాలు మందులు అందుబాటులో ఉండడం ముఖ్యాంశం. కొన్ని మందులు అతి శీతలంలో ఉంచాల్సిన ఆవశ్యకత ఉంటుంది. అత్యవసర పరిస్థితుల్లో పశువులకు వైద్య చికిత్స అందించేందుకు టీకాలు మందులు నిలువ చేసేందుకు ఫ్రిడ్జ్ లేకపోవడంతో తీవ ఇబ్బందులు ఎదురవుతాయి. నవాబుపేట మండల పరిధిలోగల ఎల్లకొండ గ్రామంలో పశు వైద్య నిపుణులు శ్రీ ప్రియ విజ్ఞప్తి మేరకు ప్రాథమిక పశువైద్య కేంద్రానికి ఫ్రిడ్జ్ అవసరముందని మౌఖిక సమాచారం అందజేశారు. వెంటనే స్పందించిన ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కావలి కొండయ్య యాదవ్ పశు వైద్యశాలకు ఫ్రిడ్జ్ విరాళంగా అందజేసి తన దాతృత్వ హృదయాన్ని చాటుకున్నారు. ఫ్రిడ్జ్ అందజేసిన గ్రామ సర్పంచ్ ను పశు వైద్య సిబ్బంది విశ్వనాథం గ్రామ ప్రజలు అభినందించి ధన్యవాదాలు తెలిపారు.

# సింగరేణి భవిష్యత్తు కోసం 9 కొత్త గనులు

## రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవతో ముమ్మర చర్యలు

## ఈ ఏడాది 3, వచ్చే ఏడాది మరో 2 గనుల ప్రారంభానికి సన్నాహాలు



కొత్తగూడెం బ్యూరో మే 10(విజన్ ఆంధ్ర) సింగరేణి సంస్థ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం 9 కొత్త గనుల ఏర్పాటుకు ప్రత్యేక చొరవతో చర్యలు చేపట్టింది. బొగ్గు నిల్వలు తగ్గిపోతున్న నేపథ్యంలో మూతపడుతున్న గనుల ఉత్పత్తిని భర్తీ చేయడం, కార్మికులకు ఉపాధి కొనసాగించడం, రాష్ట్ర ఇంధన అవసరాలు తీర్చడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.కొత్త గనుల ఏర్పాటుకు సంబంధించి కేంద్ర బొగ్గు, అటవీ, పర్యావరణ శాఖల అనుమతుల కోసం సింగరేణి యాజమాన్యం ప్రతిపాదనలు సమర్పించింది. ఈ ప్రక్రియను వేగవంతం చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు పేర్కొన్నారు.ఇప్పటికే మూడు గనులకు అనుమతులు లభించగా, ఒడిశాలోని నైనీ బ్లాక్లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైంది. కొత్తగూడెంలోని వీకే కోల్ మైన్ కూడా అన్ని అనుమతులు పూర్తిచేసుకుని ఉత్పత్తికి సిద్ధమైందని వెల్లడించారు.2027–28 నాటికి సింగరేణిలో నాలుగు గులు మూతపడనున్న నేపథ్యంలో ఏడాదికి 12.51 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి తగ్గే అవకాశం ఉందని తెలిపారు. అయితే కొత్తగా చేపట్టనున్న ప్రాజెక్టుల ద్వారా ఆ లోటును భర్తీ చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.కొత్త ప్రాజెక్టుల్లో వీకే కోల్ మైన్ (190 మిలియన్ టన్నులు), రామగుండం ఓసీ–1 విస్తరణ (181.60 మిలియన్ టన్నులు), పీకే కోల్ మైన్ కొండాపూర్ (62 మిలియన్ టన్నులు), మణుగూరు ఓసీ విస్తరణ (40.45 మిలియన్ టన్నులు), గోలేటి ఓపెన్ కాస్ట్ (38.98 మిలియన్ టన్నులు) ప్రధానమైనవిగా అధికారులు వివరించారు.కొత్త గనుల పురోగతిపై సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి శనివారం ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాదిలోనే మూడు గనుల నుంచి ఉత్పత్తి ప్రారంభించేందుకు మిగిలిన అనుమతులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సమీక్షా సమావేశంలో డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర గణాంకాల రూపకల్పనకు జనగణన ఎంతో కీలకం : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## స్వీయ గణనకు ఆదివారం తుది గడువు

## మే 11 నుంచి జూన్ 9 వరకు ఇంటింటి గణన

## జనగణనపై అవగాహన 2కే వాక్ నిర్వహణ



సిరిసిల్ల, రాజన్న సిరిసిల్ల,మే–09 (విజన్ ఆంధ్ర):దేశవ్యాప్తంగా చేపట్టనున్న జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనకు జనగణన అత్యంత కీలకమని ఆమె పేర్కొన్నారు.శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మొదటి దశ జనగణనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి ప్రచారం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అవగాహన వాహనాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ కూడలి నుంచి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించిన 2కే వాక్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇది తొలి జనగణన అని తెలిపారు. అలాగే తొలిసారి డిజిటల్ విధానంలో జనగణన నిర్వహిస్తున్నామని చెప్పారు.స్వీయ గణన విధానం ద్వారా ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. ఇందులో 34 ప్రశ్నలు ఉండగా, కేవలం ఐదు నిమిషాల్లో ప్రక్రియ పూర్తి చేయవచ్చన్నారు. స్వీయ గణన కోసం సెన్సస్ స్వీయ గణన వెబ్సైట్– లో మొబైల్ నంబర్తో లాగిన్ అయి వివరాలు నమోదు చేయాలని సూచించారు.స్వీయ గణనకు ఆదివారం తుది గడువు అని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.సోమవారం నుంచి ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని తెలిపారు. జనగణన సిబ్బందికి అవసరమైన శిక్షణతో పాటు ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేశామని చెప్పారు. ప్రజలు వారి ఐడీ కార్డులపై ఉన్న క్యూ ఆర్ కోడ్ను స్కాన్ చేసి వివరాలు ధృవీకరించుకోవచ్చన్నారు.జనగణన పేరుతో అనుమానాస్పద వ్యక్తులు సమాచారం అడిగితే జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా అధికారులు, తహసీల్దార్ జయంత్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, జనగణన సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## అకాల వర్షాల నేపథ్యంలో టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలి రగుడు ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన






ఇల్లంతకుంట,రాజన్న సిరిసిల్ల, మే09 (విజన్ ఆంధ్ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించి తూకం వేసిన ధాన్యాన్ని జాప్యం లేకుండా రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడులో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ధాన్యం దిగుబడి వివరాలు, హమాలీల అందుబాటు తదితర అంశాలపై ఆరా తీశారు.కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం వేయాలని, ఎలాంటి ఆలస్యం జరగకుండా సరిపడా హమాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. కేంద్రానికి వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకున్నారు.అకాల వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం పరిమాణం, ఆన్లైన్ ట్యాబ్ ఎంట్రీల పురోగతిపై కొనుగోలు కేంద్ర నిర్వాహకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు ధాన్యం తరలింపులో వాహనాల కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. అవసరమైతే ట్రాక్టర్ల ద్వారా కూడా ధాన్యం తరలించాలని, మిల్లుల్లో బస్తాలు వేగంగా అన్లోడ్ అయ్యేలా పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.ఈ తనిఖీలో జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సహకార శాఖ అధికారి రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల కోసం AI ఆధారిత వాట్సాప్ చాట్బాట్ సేవలు ప్రారంభం : ఎస్ఈ టి. వేణుమాధవ్

## 24×7 అందుబాటులో విద్యుత్ సేవలు



సిరిసిల్లా,రాజన్న సిరిసిల్లా, మే 9,(విజన్ ఆంధ్ర): తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (TGNPDCL) పరిధిలోని 18 జిల్లాల్లో 70.39 లక్షల మంది వినియోగదారులకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించేందుకుAI ఆధారిత వాట్సాప్ చాట్బాట్ సేవలను మే 8, 2026 నుంచి ప్రారంభించినట్లు రాజన్న సిరిసిల్ల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ టి. వేణుమాధవ్ తెలిపారు.ఈ చాట్బాట్ ద్వారా వినియోగదారులు తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో తమ సందేహాలు లేదా ఫిర్యాదులను స్వంత మాటల్లో టైప్ చేయవచ్చని తెలిపారు. కృత్రిమ మేధ సాంకేతికత ద్వారా వినియోగదారుల ప్రశ్నలను అర్థం చేసుకుని, అవసరమైన సమాచారాన్ని తక్షణమే అందించే విధంగా ఈ సేవలను రూపొందించామని వివరించారు.వాట్సాప్ చాట్బాట్ ద్వారా అందుబాటులో ఉండే సేవలు ఇవీ:బిల్లు విచారణప్రస్తుత బిల్లు మొత్తం, చెల్లింపు చివరి తేదీ వివరాలు.చెల్లింపు స్థితివినియోగదారులు చెల్లించిన బిల్లుల రికార్డులు తెలుసుకునే అవకాశం.ఫిర్యాదు నమోదుతెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ఫిర్యాదులు నమోదు చేసుకునే సౌకర్యం. ఫిర్యాదు నమోదు అనంతరం టికెట్ నంబర్ జారీ.ఫిర్యాదు స్థితి తెలుసుకోవడంటికెట్ నంబర్ ద్వారా ఫిర్యాదు పురోగతి తెలుసుకునే అవకాశంవిద్యుత్ అంతరాయ సమాచారంతమ ప్రాంతంలో ప్రస్తుత విద్యుత్ అంతరాయ పరిస్థితుల వివరాలు. హెల్ప్లైన్ సదుపాయంచాట్బాట్ పరిష్కరించలేని సమస్యలను నేరుగా ఏజెంట్కు కనెక్ట్ చేసి పరిష్కారం అందించే విధానంఈ సేవలు 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని, ముఖ్యంగా రైతులు సులభంగా ఉపయోగించుకునేలా తెలుగు భాషలో కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని ఎస్ఈ తెలిపారు.విద్యుత్ బిల్లుల సమాచారం, చెల్లింపు స్థితి వంటి వివరాలు కేవలం కొన్ని సెకన్లలోనే తెలుసుకోవచ్చని, కాల్ వెయిటింగ్ లేదా ఏజెంట్ క్యూ అవసరం లేకుండా సేవలు పొందవచ్చన్నారు.వినియోగదారులు తమ మొబైల్లో 8712481489 నంబర్ను సేవ్ చేసుకుని వాట్సాప్ ద్వారా ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఇంటి వద్ద నుంచే విద్యుత్ సేవలకు సంబంధించిన అనేక వివరాలు పొందే అవకాశం కల్పించామని తెలిపారు.నాణ్యమైన సేవల అందించడంలో ఈూ× ఆధారిత వాట్సాప్ చాట్బాట్ కీలక పాత్ర పోషిస్తుందని ఎస్ఈ టి. వేణుమాధవ్ పేర్కొన్నారు.

# మహిళలకు ప్రత్యేకంగాగది



ఖమ్మం, మే 9(విజన్ ఆంధ్ర)ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం మున్నేరు ఒడ్డున గురుదక్షిణ ఫౌండేషన్ సమీపంలో మున్నేరు లో ఈతకు వచ్చే మహిళలకు ప్రత్యేకంగా డ్రెస్ చేంజ్ చేసుకోవడానికి ఏర్పాటుచేసిన గదిని ఏదులాపురం మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీమతి పోకబత్తిని అనిత రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం లో మున్నేరు ఒడ్డున ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఈత కొట్టడానికి, నేర్చుకోవడానికి వచ్చే మహిళల కొరకు ప్రత్యేకంగా బట్టలు మార్చుకోవడానికి గది ఏర్పాటు అభినందనీయమని మున్నేరు స్విమ్మింగ్ అసోసియేషన్ చేపట్టిన ఈ కార్యక్రమం ఎందరికో ఆదర్శప్రాయంగా నిలవనున్నదని కొనియాడారు.ప్రభుత్వం నుండి,ఏదులాపురం మున్సిపాలిటీ నుండి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు తనవంతు సహకారం అందిస్తానని అనిత మున్నేరు స్విమ్మింగ్ అసోసియేషన్ వారికి హామీనిచ్చారు.అసోసియేషన్ అధ్యక్షులు కోదాటి గిరి మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం సాయంత్రం సుమారు నాలుగు వందల మంది పురుషులు, మహిళలు ఈత కొట్టడానికి, నేర్చుకోవడానికి ఈ ప్రాంతానికి వస్తారని గురుదక్షిణ గేట్ నుండి మున్నేరు ఒడ్డు వరకు సరైన రోడ్డు సౌకర్యం కల్పించి వీధి దీపాలు ఏర్పాటు చేయించాలని మున్సిపల్ ఛైర్పర్సన్ అనిత కు విజ్ఞప్తి చేసారు. ఏ వయస్సు వారికైనా తమ అసోసియేషన్ తరపున ఉచితంగా ఈత నేర్పిస్తామని,ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు.త్వరలో తమ అసోసియేషన్ తరపున మంత్రి వర్యులు పొంగులేటి, తుమ్మలను కలిసి రిటైనింగ్ వాల్ పూర్తి అయ్యే సందర్భంలో వాల్ కు ఇరువైపులా మెట్లు నిర్మించాలని,ఈ ప్రాంతాన్ని శాశ్వత స్విమ్మింగ్ హబ్ గా మార్చాలని, ఓపెన్ జిమ్,థీమ్ పార్క్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయనున్నట్లు మున్సిపల్ ఛైర్పర్సన్,కౌన్సిలర్లు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఒకటో వార్డు కౌన్సిలర్ చింతమళ్ళ రవీందర్, మూడో వార్డు కౌన్సిలర్ కొమరగిరి సత్యావతి, రెండో వార్డు, మూడో వార్డు నాయకులు ఏనుగు మహేష్,కొమరగి సుమన్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సిరిపురపు బుజ్జి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొనకంచి వీరభద్రం, బాధ్యులు బొక్కా రాంరెడ్డి, కొల్లు మాధవరావు,ఏపూరి దామోదర్, తూము శ్రీనివాస్ రావు, షేక్ జానీమియా, మాజీ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు,ఆవుల కృష్ణమోహన్, యడ్లపల్లి రమేష్, సీతారాములు, జానీ,సక్రూ నాయక్, ఏలూరి కోటేశ్వరరావు,రాగం కొండల్ రావు,కృష్ణార్జున్ రావు, దయాకర్ రెడ్డి, గణేష్,నీలిమా,ప్రియా, విజయలక్ష్మి,రచన తదితరులు పాల్గొన్నారు.


# దేవాలయాల స్ఫూర్తితో మలబార్ 'తన్విక' కలెక్షన్ విడుదల



హైదరాబాద్, మే 09 (విజన్ ఆంధ్ర) : దేవాలయాల శిల్పకళ, సాంప్రదాయ సౌందర్యం స్ఫూర్తితో కొత్త బంగారు ఆభరణాల కలెక్షన్ 'తన్విక'ను నగరంలో శనివారం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మలబార్ ఆర్టిస్ట్రీ షోరూమ్లో విడుదల చేసింది. ఈ కార్యక్రమానికి హన్సిక రెడ్డి, అక్షయ రెడ్డితో పాటు వినియోగదారులు, ఆహ్వానిత అతిథులు హాజరయ్యారు. సాంప్రదాయ దేవాలయ కళాత్మకతను ఆధునిక డిజైన్లతో మేళవిస్తూ రూపొందించిన ఈ కలెక్షన్లో నెక్లెస్లు, చెవిపోగులు, గాజులు, ప్రత్యేక పెళ్లి ఆభరణాలు ఆకట్టుకున్నాయి. ప్రతి ఆభరణాన్ని నైపుణ్యం గల కళాకారులు సూక్ష్మమైన పనితనంతో తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎం.పీ.అహమ్మద్ మాట్లాడుతూ సాంప్రదాయ వారసత్వాన్ని సమకాలీన ఆభరణాల రూపంలో వినియోగదారులకు అందించడమే 'తన్విక' లక్ష్యం అని తెలిపారు. జూలై 12 వరకు కొనసాగనున్న ఈ ప్రత్యేక క్యాంపెయిన్ 'తన్విక–శ్రేయస్సు కోసం రూపొందించ బడింది, దైవత్వం నుండి ప్రేరణ పొందింది' అనే భావనతో కొనసాగనున్నట్లు తెలిపారు.

# రక్తదాన శిబిరం నిర్వహించిన బైరెడ్డి ఫౌండేషన్

## తీవ్ర ఎండల నేపథ్యంలో ప్రజలకు నిమ్మరసం, మజ్జిగ పంపిణీ



హైదరాబాద్, మే 09 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర వ్యాప్తంగా రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రతతో సాధారణ ప్రజలు, కార్మికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ బాయిరెడ్డి ఫౌండేషన్ సమాజ సేవలో భాగంగా శనివారం నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో మే 7 నుంచి 9 వరకు మూడు రోజుల పాటు విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించింది. ఇందులో భాగంగా నిమ్మరసం, మజ్జిగ, ఆహారం పంపిణీ, రక్తదాన శిబిరం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టి వేలాది మందికి అండగా నిలిచింది. చిరంజీవి ఐ, బ్లడ్ బ్యాంక్ సహకారంతో గచ్చిబౌలిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 300 మందికి పైగా ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వద్ద క్యాన్సర్ రోగులు, వారి కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బందికి సుమారు వెయ్యి ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. మహే బాయిరెడ్డి, హరి బాయిరెడ్డి స్థాపించిన బైరెడ్డి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయం అని ఫెనోమ్ హ్యూమన్ రిసోర్సెస్, టాలెంట్ ఆక్విసిషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పిండిపేర్కొన్నారు.


# జన ఆగ్రహ సభకు భారీగాతరలి రావాలి – జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు



కామారెడ్డి బ్యూరో మే 9 (విజన్ ఆంధ్ర)నేడు సాయంత్రం 4 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు లక్షలాదిగా తరలి రావాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయటానికి తెలంగాణ కు ప్రధాని నరేంద్ర మోదీ వస్తున్నారని, గత రెండున్నర సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా జన ఆగ్రహ సభ నిర్వహించనున్నట్టు, ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా నుండి అన్ని మండలాలు, గ్రామాల నుండి భారీగా బీజేపీ కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# పేదలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

## ఆరోగ్య ఖర్చులకు ఏడు లక్షల ఎల్ వో సి చెక్కు అందజేత



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 09,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్ కు చెందిన హర్షిత్ ప్రిన్స్ ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ఆ కుటుంబానికి ఏడు లక్షల రూపాయల ఎల్ వో సి చెక్కును శనివారం మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ అందజేశారు. ఈ సందర్భంగా కొక్కిరాల సురేఖ మాట్లాడుతూ పేదలకు ఏ ఆపద వచ్చిన ఎమ్మెల్యే ఆదుకుంటారని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చే ఏ సంక్షేమ పథకాలైన ముందుగా అర్హులైన పేదలకే అందజేస్తారని అన్నారు. పేదలకు అండగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఉంటారని తెలిపారు. అనంతరం హర్షిత్ ప్రిన్స్ కుంటుబ సభ్యులు మాట్లాడుతూ మాకు హాస్పిటల్ ఖర్చులకు 7 లక్షల రూపాయల ఎల్ వో సి చెక్కును అందజేసిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ కు ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల రమేష్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే పిఎస్ఆర్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 09,(విజన్ ఆంధ్ర)జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మంచిర్యాల నియోజకవర్గ స్థాయి సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య లతో కలిసి వ్యవసాయ శాఖ అధికారులు, తహసిల్దారులు, రైస్ మిల్లర్ల అసోసియేషన్, లారీ అసోసియేషన్ ప్రతినిధులు, ఐ కె పి సభ్యులతో వరి ధాన్యం కొనుగోలు, తరలింపు, లారీలు, హమాలీ ఇతర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ స్వయం సహాయక సంఘాలకు ఇవ్వడం జరిగిందని, ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల వద్ద గల ధాన్యంను నిబంధనల ప్రకారం పరిశీలించి నాణ్యత, తేమ శాతం, రైతులకు టోకెన్ అందించాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు



తరలించి కొనుగోలు ప్రక్రియ అనంతరం గోదాములకు, రైస్ మిల్లులకు తరలింపు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని, జిల్లాలో చేపట్టిన వారి ధాన్యం సాగులో దాదాపు 65 శాతం మంచిర్యాల నియోజకవర్గంలో జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 12 రైస్ మిల్లులు పని చేస్తున్నాయని, కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారం వచ్చిన లారీలను రోజుకు కనీసం 10 లారీలకు తగ్గకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో దాన్యం నిల్వ చేసేందుకు 6 గోదాములు అందుబాటులో ఉన్నాయని, జైపూర్ లోని సుముఖ గోదాములో 35వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేయవచ్చని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో 11 మెట్రిక్ టన్నుల నుండి 12 మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసే అవకాశం ఉందని, ఇప్పటి వరకు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల చివరి వరకు వీలైనంత ధాన్యం కొనుగోలు చేయాలని, 80 శాతం దాన్యం కొనుగోలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అకాల వర్షాల కారణంగా రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని తడవకుండా రైతుల సంక్షేమం లో భాగంగా గోదాములలో నిలువ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో గోదాములు పూర్తిగా నిండిన అనంతరం అవసరం మేరకు నూతన గోదాములు గుర్తించి నిల్వ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లారీలు, అందుబాటులో ఉన్న ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, గోదాముల సామర్థ్యం, హమాలీల సంఖ్యను పూర్తిగా వినియోగిస్తూ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రవాణా వాహనాలను మిల్లులకు తగిన విధంగా కేటాయించి, వరి ధాన్యం రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ.మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని దండేపలి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. దండేపల్లి లో దాదాపు 40 వేల ఎకరాలు, లక్షెట్టిపేట మండలంలో దాదాపు 28 వేల ఎకరాలు, హాజీపూర్ లో 6 వేల ఎకరాలలో వరి సాగు జరుగుతుందని, ఈ ప్రకారంగా వచ్చే ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని, లారీలు, హమాలీల లభ్యత పరిశీలించుకుని అవసరం మేరకు సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు తమ శాఖ పూర్తి స్థాయి ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లులు, లారీలు, హమాలీలు, కొనుగోలు కేంద్రాలలో తలెత్తే సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుల నియామక ప్రక్రియ ప్రారంభం

### దళిత నాయకులు దరఖాస్తు చేసుకోవాలి : దేవి ప్రసన్న, వెంకట నరసయ్య



కొత్తగూడెం బ్యూరో మే 10(విజన్ ఆంధ్ర) తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎస్సీ సెల్ జిల్లా కమిటీల పునర్వ్యవస్థీకరణలో భాగంగా జిల్లా చైర్మన్ నియామక ప్రక్రియ ప్రారంభమైనట్లు దేవి ప్రసన్న మరియు వెంకట నరసయ్య తెలిపారు.ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అబ్జర్వర్‌గా వెంకట నరసయ్యను నియమించిన నేపథ్యంలో, శనివారం ఆయన భద్రాద్రి డిసిసి అధ్యక్షుడు దేవి ప్రసన్నను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకట నరసయ్య మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పదవికి దళిత నాయకుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 15వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి క్యాంపు కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు దేవి ప్రసన్న, అబ్జర్వర్ వెంకట నరసయ్య సమక్షంలో దరఖాస్తులను స్వీకరిస్తామని వెల్లడించారు.జిల్లా నలుమూలల నుంచి అర్హత కలిగిన దళిత నాయకులు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ జిల్లా అధ్యాకులు చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## అండగా ఉంటా.. ఆదుకుంటా

### అర్సపల్లి షార్ట్ సర్క్యూట్ బాధితులకు అర్బన్ ఎమ్మెల్యే పరామర్శ



నిజామాబాద్ మే09:( విజన్ ఆంధ్ర) షార్ట్ సర్క్యూట్ కారణంగా సర్వం కోల్పోయిన బీజేపీ నాయకురాలు మీరా వైచల్ కుటుంబానికి అండగా ఉంటానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు.నగరంలోని అర్సపల్లి లో గల జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించి, కుటుంబానికి ధైర్యాన్ని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మీరా వైచల్ పిల్లల విద్యాభ్యాసానికి తన వంతు సహాయం ఉంటుందన్నారు. షార్ట్ సర్క్యూట్ తో సర్వం కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయం కూడా వీలైనంత తొందరగా అందేలా చూడాలని ఆర్డీఓ రాజేంద్రప్రసాద్ను ఆదేశించారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ధన్ పాల్ లక్ష్మీబాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నెలవారి నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్ మఠం పవన్, బీజేపీ నాయకులు గద్దం రాజు, పవన్ ముందడ, బంటు ప్రవీణ్, మేధరి శేఖర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్కేపురం రైల్వే బ్రిడ్జి వద్దప్రమాదకరంగా ఇనుప రాళ్లుతక్షణమే రాళ్లు తొలగించాలి : షేర్ల అనిల్






మల్కాజిగిరి, మే 9,(విజన్ ఆంధ్ర): నేరేడ్మెట్ ఆర్కేపురం రైల్వే బ్రిడ్జి వద్ద ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. ఈ బ్రిడ్జి వద్దఇనుప రాళ్లు ఉండటంతోప్రమాదకరంగా మారింది. దీంతో వందలాది వాహనదారులు, బాటసారి, నడిచే ఈ మార్గంలో ఈ ఇనుపరాళ్ళు ప్రమాదకరంగా మారాయని, ముఖ్యంగా రాత్రిపూట ఇక్కడ ఉన్న ఈ ఇనుపరాళ్ళు తగిలి అనేక మంది యాక్సిడెంట్ కు గురైనారని ప్రముఖ సంఘ సేవకులు షేర్ల అనిల్ వాపోయారు. ఇకనైనా రైల్వే అధికారులు, జిహెచ్ఎంసి అధికారులు స్పందించి, తక్షణమే ఇనుపరాళ్లను తొలగించి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు. ఇవి తొలగిస్తే ట్రాఫిక్ సమస్య కూడా తొలిగి పోతుందని తెలిపారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు

ఉండవెల్లి మే 09( విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గం లో ఉండవెల్లి మండల పరిధిలోని శేరిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు, గ్రామ సర్పంచ్ ఈ.అశ్విని ఎల్ల గౌడ్ ఘనంగా ప్రారంభించారు,అలాగే పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి కార్యాలయంలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకే ఈ నూతన భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ భవనం అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని అన్నారు



ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో పాటు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 5 కోట్లతో రోడ్డు పనులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శంకుస్థాపన

కడప, మే 9 (విజన్ ఆంధ్ర) ప్రొద్దుటూరు పట్టణంలో ఐదు కోట్ల అంచనా వ్యయంతో రోడ్డు అభివృద్ధి పనులకు. రాష్ట్ర రహదారుల భవనాల మౌలిక సదుపాయాల పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. శనివారం ప్రొద్దుటూరు పట్టణం కొరపాడు రోడ్డులో స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డితో కలిసి ప్రొద్దుటూరు – చాగలమర్రి రోడ్డు అభివృద్ధి పనులకు రాష్ట్ర రహదారుల భవనాల మౌలిక సదుపాయాల పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో షేక్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.ఎస్. ముక్తియార్, జిల్లా నాయకులు భూపేష్ రెడ్డి, స్థానిక నాయకులు నంద్యాల కొండారెడ్డి, పర్లపాడు మహేశ్వర్ రెడ్డి, సంబందిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 10 గడ్డి వాములు అగ్నికి ఆహుతి

### అయిజ లో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయక పోవడం చాలా దారుణం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి

అయిజ మే 09(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో 10 వార్డు దుర్గ నగర్ లో దుర్గమ్మ గుడి సమీపంలో ఉన్న చొప్పదొడ్లలో ఉన్న గడ్డివాములు ప్రమాదశాతు అగ్ని ప్రమాదం సంభవించి దాదాపు పది గడ్డివాములు దగ్ధమయ్యాయి. ఈ సమాచారం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి వెంటనే అక్కడికి వెళ్లి ప్రమాద స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలనుండి అయిజ లో ఫైర్ స్టేషన్ కావాలి కావాలి అని ఎన్ని సార్లు మొరపెట్టుకున్న గతం లో కాని ఇప్పుడు కాని రాష్ట్ర లో ఉన్న అధికార పార్టీలు కనీసం పట్టించుకోవడం లేదని



ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఈరోజు మాత్రం అయిజ మండలం, మున్సిపల్ లో 4 అగ్ని ప్రమాదాలు జరిగినవి. మొన్న కు మొన్న అయిజ లో డ్రిప్ ఫ్యాక్టరీ ప్రమాదంకు గురిఐ 4 కోట్లు రూపాయల విలువైన ఆస్తి అగ్నికి అహుతి ఐనదని అన్నారు.ప్రభుత్వం వెంటనే అయిజ కు ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయండని, లేని పక్షం లో పెద్ద యత్తున పోరాటం చేసి సాధించుకుంటాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమం అయిజ పట్టణం, మండల అధ్యక్షులు తెలుగు నర్సింహా, గోపాలకృష్ణ,లక్ష్మణ్ గౌడ్, రాజశేఖర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్వనూరులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కొత్వాల



పాల్వంచ ప్రతినిధి.( విజన్ ఆంధ్ర) మే 9రైతులు అకాల వర్షాలతో ఇబ్బంది పడకుండా మార్కెఫెడ్ అధికారులు మొక్కజొన్న కేంద్రాల నుండి త్వరతగతిన గోడౌన్ లకు పంపేలా రవాణా చర్యలు చేపట్టాలని పాల్వంచ సొసైటీ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని ఉల్వనూరులో పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. శనివారం కేంద్రాన్ని కొత్వాల సందర్శించారు. మొక్కజొన్న రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అకాల వర్షాలతో కేంద్రాల్లోని మొక్కజొన్న కుప్పలు తడుస్తున్నాయనీ, దాని వలన మొక్కజొన్న గింజలు ఫంగస్ చేరి, నల్లబడుతున్నాయన్నారు. దాని వలన మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం వుందన్నారు. మార్కెఫెడ్ అధికారులు లారీల యాజమాన్యంతో మాట్లాడి మొక్కజొన్నలను సూచించిన గోడౌన్ వద్దకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని కొత్వాల మార్కెఫెడ్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జి మోహన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు బరిపటి వాసుదేవరావు, యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కడపలో హిందూ ముస్లిం వర్గాల మధ్య వివాదం

### ఒకరిపై ఒకరు రాళ్లతో దాడి భారీగా మోహరించిన పోలీసులు

కడప, మే 9 (విజన్ ఆంధ్ర) కడప నగరంలోని అల్మాస్ పేటలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది రెండు వర్గాలు భారీగా మోహరించి పరస్పర నినాదాలు చేసుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి భారీగా పోలీసులు చేరుకొని ఇరువర్గాలతో చర్చించినప్పటికీ ఏమాత్రం శాంతించకుండా గంటల తరబడి బైఠాయించి నినాదాలు చేస్తూన్నారు ఇందుకు సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి కడప నగరంలో ఆదివారం హనుమజ్జయంతిని పురస్కరించుకొని అల్మాస్ పేటలో శ్రీ విఘ్నేశ్వర అభయాంజనేయ స్వామి దేవస్థానం లో 31 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేశారు తదనంతరం నగరంలో భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు ఆ యొక్క ఫ్లెక్సీలలో హనుమాన్ సర్కిల్ అని ముద్రించడంతో అక్కడ వివాదం మొదలైంది సర్కిల్ అనే అక్షరాలపై కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు స్టిక్కర్లు అంటించడంతో వివాదం మొదలైందని తెలిసింది ఈ స్టిక్కర్లను పోలీసులు అతికించారు! లేక అవతలి వర్గం ముస్లింలు అతికించార అనేది తెలియదు కానీ పెద్ద ఎత్తున హిందూ సంఘాలు, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ అల్మాస్పేట సర్కిల్లో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి, సాయినాథ స్వామి ఆలయం వద్దకు చేరుకొని నిరసన వ్యక్తం చేశారు అదేవిధంగా హిందువులు



పెద్ద సంఖ్యలో చేరుకొని నినాదాలు చేశారు మరో వర్గం కూడా పెద్ద ఎత్తున సమీపంలో గల ఆర్చ్ వద్దకు చేరుకొని వారు కూడా నినాదాలు చేస్తూ బైఠాయించారు దీంతో తీవ్ర ఉద్రుత్యుత్తత పరిస్థితులు నెలకొన్నాయి కడప ఇన్చార్జి డిఎస్పి బాలస్వామి రెడ్డి నేతృత్వంలో పోలీస్ బలగాలు , ఏఆర్ సిబ్బంది వజ్ర వాహనంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితులను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నించారు అక్కడ విధుల్లో ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ కు రాళ్ళు తలకు తగిలి పెద్ద గాయం ఏర్పడిందన్నారు ఈ విషయమై ఇరు వర్గాలను శాంతించేందుకు ప్రయత్నిస్తు చర్చలు జరుపుతున్న ఆందోళనకారులు శాంతించలేదు ఫ్లెక్సీలో హనుమాన్ సర్కిల్ అని ముద్రించడంతో అవతలి వర్గం వారు నిరసన తెలుపుతూ ఇదివరకే ఆ యొక్క సర్కిల్ కు టిప్పు సుల్తాన్ సర్కిల్ అని. కడప కార్పొరేషన్ అధికారులు నామకరణం చేశారని వారు పేర్కొన్నారు

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

### ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియపై దృష్టి సారించాలి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మే 09( విజన్ ఆంధ్ర)వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాలపై శనివారం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ అన్ని జిల్లాలలో వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కు ఒక్క రోజే మిగిలి ఉండడంతో ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వీరంతా స్వీయ గణన చేసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దరైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సిఎస్ కోరారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ 66 శాతం పూర్తయిందని, పంచాయతీ కార్యదర్శుల సహకారం కూడా తీసుకొని, ప్రక్రియ వేగవంతం చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్తామన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యా వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. సెన్సెస్ పై సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లకు గూగుల్ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి స్వామి కుమార్, వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, మార్కెటింగ్ శాఖ అధికారి పుష్పమ్మ, డిఆర్డిఓ ముషాహిదా బేగం, డిఐఈఓ హృదయ రాజ్, డీఈవో విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన వరి ధాన్యం, మొక్కజొన్నలు మద్దతు ధర కు కొనుగోలు చేయాలి

### ఎంపీటీసీ –జడ్పిటిసి ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం

పాల్వంచ ప్రతినిధి (విజన్ ఆంధ్ర) మే9 సిపిఐ పాల్వంచ మండల కార్యవర్గ సమావేశం సిపిఐ కార్యాలయంలో చిల్లా కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం హాజరై మాట్లాడుతూ...ఇటీవల కురిసిన అకాల వర్షాల వలన దెబ్బతిన్న వరి ధాన్యం, మొక్కజొన్నలు, వేరుశెనగ తదితర పంటలను సిసిఐ ద్వారా ఎటువంటి ఆంక్షలు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని., ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలని అన్నారు ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరిపే అవకాశం ఉన్నందున ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిపిఐ కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని. ఇందిరమ్మ గృహాల మంజూరు విషయంలో విడతలవారిగా ఇస్తున్న వాటిల్లో కొందరికే ఇవ్వడం వలన మిగతావారు నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారని అందులో కూడా కమిటీల పేరుతో కొందరి వద్ద డబ్బులు వసూలు చేసి అర్హులైన వారికి నష్టం జరిగేలా గ్రామాల జాబితా తయారు చేయడం వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, అర్హులైన వారికి నష్టం కలుగుతుందని దీన్ని ప్రభుత్వం తగిన చొరవ తీసుకొని గ్రామాల్లో తీసుకుని గ్రామాలలో నిజమైన అర్హులను



గుర్తించి. అర్హులందరికీ ఒకే విడతగా ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే పోడు భూములకు సర్వే చేసి ఎటువంటి హక్కుపత్రాలు ఇవ్వకపోవడం వలన గ్రామాలలో ఫారెస్ట్ వారు ట్రెంచ్ లు తీస్తామని, మొక్కలు నాటుతామని బెదిరిస్తున్నారని. దాంతో పోడు సాగుదారులు భయభ్రాంతులకు లోనై ఉన్న కాస్త జీవనాధారమైన భూమి కోల్పోతే ఎలా బతకాలని ఆవేదన చెందుతున్నారని వెంటనే సర్వే చేసిన గిరిజన, గిరిజనేతరులకు కూడా హక్కు పత్రాలు ఇవ్వాలని. ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి కామ్రేడ్ వీసంశెట్టి పూర్ణచంద్రరావు జిల్లా సమితి సభ్యులు ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబుమండల నాయకులు కొంగర అప్పారావు, ఉండ్రాతి రవి, వడ్లకొండ మేరమ్మ, యండూరి ప్రభావతి, వగెల పద్మ, ఇరుకులపాటి సుధాకర్, భూక్య రమేష్, ఎల్లంకి శివరావు, మేక రాంబాబు కొంక వెంకటరత్నం, లాల్ పాషా, మందపాటి సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన 2027 మీ వివరాలు మీరే నమోదు చేసుకోండి

## రాజస్థాన్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన రాజపుత్రుడు మహారాణా ప్రతాప్ సింగ్

### నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి



నిర్మల్ జిల్లా,మే 09,(విజన్ ఆంధ్రా);మహారాణా ప్రతాప్ స్వాతంత్ర్యం, పరాక్రమానికి ప్రతీకగా భారతదేశ చరిత్రలో, ముఖ్యంగా రాజస్థాన్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అన్నారు. నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన శ్రీ మహా రాణా ప్రతాప్ సింగ్ గారి జయంతి వేడుకల్లో అయన పాల్గొన్నారు. శ్రీ మహా రాణా ప్రతాప్ సింగ్ గారి చిత్రపటానికి పాలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహారాణా ప్రతాప్ తన చివరి శ్వాస వరకు నిరంతరం, ధైర్యంగా పోరాడి , శక్తివంతమైన మొఘలులకు లొంగిపోవడానికి పదేపదే నిరాకరించిన వీరుడన్నారు . ఆయన రాజపుత్రుల శౌర్యానికి మరియు పట్టుదలకు ప్రతీకగా నిలిచారు. ఆయన చూపిన ధైర్యసాహసాలకు మరియు చేసిన త్యాగాలకు గాను రాజస్థాన్‌లో ఒక వీరుడిగా కూడా గౌరవించబడ్డ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కత్తి నరేందర్ నాందెడపు చిన్ను, గోపు గోపి తదితరులు పాల్గొన్నారు..

## దళిత మహిళపై అసభ్య పాట.. బాధ్యులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### దళిత సంఘాల ఐక్య వేదిక డిమాండ్



బెల్లంపల్లి, మే 9 విజన్ ఆంధ్ర దళిత మహిళను అవమానించేలా అసభ్యకరమైన పాట రాసి పాడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసింది. శనివారం బెల్లంపల్లి పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద వేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదిక అధ్యక్షుడు, జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిలుక రాజనర్సు మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లా రామగుండం గోదావరిఖనిలో ఓదళిత మహిళ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా పాట పాడడం సమాజం తలదించుకునే ఘటన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత మాదిగ సామాజిక వర్గానికి చెందిన మహిళను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరంగా వ్యవహరించడం మహిళలందరినీ అవమానించడమేనన్నారు. ఘటనకు బాధ్యులైన వారితో పాటు వారిని ప్రేరేపించిన వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో కార్మిక హక్కుల కోసం పనిచేయాల్సిన ౼ాఖజ యూనియన్‌లో మహిళలపై పురుషాధిక్య ధోరణికి ఈ ఘటన నిదర్శనమని విమర్శించారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకుని యూనియన్ నుంచి బహిష్కరించాలని కోరారు. సింగరేణి యాజమాన్యం కూడా ఘటనను తీవ్రంగా పరిగణించి సంబంధిత వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, సోషల్ మీడియాలో వైరల్ అయిన పాటపై పోలీసులు స్వయంగా స్పందించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు ఇతర చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోమాస రాజం, కాలాలి నర్సయ్య, మాసం మురళి, కారెంగుల మల్లేష్, గోగర్ల శేఖర్, గద్దల కుమార్, నాతరి భీమయ్య, చిలుక పోషం తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ గణన పై కలెక్టర్ ఆదర్శ్ సురభి అవగాహన ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : జనగణన 2027 లో భాగంగా ప్రజలు స్వీయ గణన (Self Enumeration) ద్వారా తమ వివరాలను తామే నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని, ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో జనగణన-2027లో భాగంగా స్వీయ గణనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన మారథాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు. బాలుర జూనియర్ కళాశాల మైదానం నుండి ప్రారంభమైన మారథాన్ పాలిటెక్నిక్ కళాశాల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కరోనా



కారణంగా 2021 లో నిర్వహించాల్సిన జనగణన ప్రక్రియ ఆలస్యమైందని, ఇప్పుడు దేశవ్యాప్తంగా డిజిటల్ విధానంలో జనగణన చేపడుతున్నట్లు తెలిపారు. మే 11 నుండి జూన్ 10 వరకు జిల్లాలో సుమారు 13 వేల మంది సిబ్బంది ఇంటింటికి వెళ్లి హౌస్ లిస్టింగ్ కార్యక్రమంలో పాల్గొని వివరాలు సేకరిస్తారని చెప్పారు. ప్రజలు స్వీయ గణన (ూవశ్రీట జుఅబ-ఎవతీఢఅశీఅ) ద్వారా తమ వివరాలను తామే నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని, ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని కోరారు. సరైన సమాచారం ద్వారా అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన మరింత సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు. ప్రజల వివరాలు పథకాల నమోదులో ఎక్కడ వినియోగించడం జరగదని ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తమ సమాచారాన్ని ఎన్యూమరేటర్లకు తెలియజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జనగణన విజయవంతానికి మీడియా ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని, ప్రజలందరూ సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిఎస్పి గిరిబాబు, సిపిఓ హరికృష్ణ, డివైస్ ఓ సుధీర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ దీక్ష స్వాముల భిక్ష కార్యక్రమం



గజ్వేల్, 09 మే 2026 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రవల్లి సింగారం 7వ వార్డులో హనుమాన్ దీక్షా స్వాములకు భిక్షా కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. స్థానిక కౌన్సిలర్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వాములకు అన్నదాన సేవలు అందించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. భజనలు, మంత్రోచ్చారణల మధ్య వార్డు అంతటా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి పాల్గొని, స్వాములకు స్వయంగా భిక్షను సమర్పించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ దీక్షా స్వాములకు సేవ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నాం. ఆంజనేయ స్వామి వారి కృపాకటాక్షాలతో, దీక్షా స్వాముల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ భిక్షా కార్యక్రమం స్థానికంగా ఉన్న భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది. స్వాముల రాకతో ఎర్రవల్లి సింగారం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలంటే కులాల వారీగా గణన అత్యవసరం




శేరిలింగంపల్లి మే 9 ( విజన్ ఆంధ్ర) దీనిద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు సరైన వారికి చేరే అవకాశం ఉంటుందని అన్నారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ జనగణనలో కులాల వారీగా గణన నిర్వహించి,ముఖ్యంగా బీసీలకు (దీజం) న్యాయం చేయాలనే డిమాండ్‌తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సీనియర్ నాయకులు వి.హనుమంతరావు ఆధ్వర్యంలో నేడు అంబర్పేట్ లో చేపట్టిన దీక్షకు సంపూర్ణ మద్దతుగా దీక్ష కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ:ఈ దీక్ష ద్వారా దేశవ్యాప్తంగా బీసీ వర్గాల సామాజిక,ఆర్థిక స్థితిగతులను ఖచ్చితంగా అంచనా వేయడానికి కులగణన అవసరమని ఆయన స్పష్టం చేశారు,బీసీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని వారు సంకల్పించారు. అదేవిధంగా,ప్రభుత్వం వెంటనే స్పందించి కులగణనపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని,బీసీలకు విద్య,ఉద్యోగాల్లో తగిన అవకాశాలు కల్పించాలని వారి సామాజిక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ నిరాహార దీక్ష బీసీల హక్కుల సాధనలో ఒక కీలక దశగా భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్దలు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,లేబర్ సెల్ నాయకులు,మైనారిటీ సోదరులు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,సోదరీమణులు,యువ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,సేవాదళ్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని తమ ఐక్యతను ప్రదర్శించారు.

## సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కుల్కచర్ల, మే 09 (విజన్ ఆంధ్ర) : సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు. ఆయన మాటా ్లడుతూ.. .కుల్కచర్ల మండల కుస్మసముద్రం గ్రామానికి చెందిన వడ్డె.రాములు అనే వ్యక్తి ఫోన్ ను నిన్న శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు అపహరి ంచారని చెప్పారు. అతని సిమ్ కార్డును వేరే ఫోన్ లో వేసి అతని బ్యాంకు ఖాతా నుంచి రూ. 38 వేలను వేరొక ఖాతాలోకి బదిలీ చేశారన్నారు. బాధితుడు వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబరుకు ఫిర్యాదు చేయడంతో రూ.20 వేలను హోల్డ్ లో ఉంచడం సాధ్యం అయిందన్నారు. ఇలా చాలా మంది సైబర్ మోసాల భారినపడుతున్నారని చెప్పారు. సంతలు, జాతరలు, సమావేశాల సమయంలో ఎక్కువగా ఫోన్ల దొంగతనాలు జరుతున్నాయని వివరించారు. అందుకే అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. రద్దీ ప్రాంతాల్లో ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. ఫోన్లకు బలమైన పాస్ వర్డ్ లేదా ఫింగర్ ఉ ంచుకోవాలన్నారు. ఫోన్ పోయిన వెంటనే సిమ్ బ్లాక్ చేయించాలని చెప్పారు. అంతేకాకుండా ఖాతాల్లో నుంచి డబ్బులు పోయినట్లు తెలిస్తే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్సై తెలియజేశారు.

## కాకతీయుల కళా వైభవం ప్రపంచానికి ఆదర్శం డా. చిర్ర రాజు గౌడ్



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 09 ( విజన్ ఆంధ్ర ౼కతీయ విశ్వవిద్యాలయం లో చేతన కళా వేదిక కన్వీనర్ ఆకుల నాగేశ్వర్ ఆధ్వర్యంలో ఈ రోజు సాంస్కృతిక పోటీలు గాయకుడు జూపాక శివ అధ్యక్షతన నిర్వహించిన "కాకతీయుల కళా జాతర" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కే.యూ పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ మాట్లాడుతూ, కాకతీయుల సంస్కృతి, కళలు, సాహిత్యం తెలంగాణ గర్వకారణమని పేర్కొన్నారు. కాకతీయులు నిర్మించిన దేవాలయాలు, శిల్పకళ, నృత్య సంప్రదాయాలు, జానపద కళారూపాలు నేటికీ ప్రపంచాన్ని ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. యువత తమ మూలాలను, భాషను, సంస్కృతిని మరువకుండా కళలను పరిరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకలైన ఒగ్గు కథ, పెరిని శివతాండవం, జానపద గేయాలు వంటి కళారూపాలు సమాజ చైతన్యానికి దోహదపడతాయని అన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఇలాంటి కళా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, సామాజిక అవగాహన పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విశిష్టా అతిధులు కేయూ స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ఆచార్య ఇస్తారి, ప్రముఖ గాయకుడు వరంగల్ శ్రీనివాస్, కళాకారుల జేఏసీ అధ్యక్షులు ధారా దేవేందర్, చైతన్య కళా వేదిక నిర్వాహకులు దేవేందర్,రాజేష్, మచ్చ రాజు, క్రాంతి,రాజేందర్, కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు. కళాకారుల ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి

## రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ గోపాల్‌పేట మండలంలోని నర్సింగాయిపల్లి గ్రామంలో ఉన్న మెప్మా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి, రికార్డులు మరియు ధాన్యం నమోదు రిజిస్టర్లను తనిఖీ చేశారు. రైతులకు కేంద్రంలో కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళు





పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అలాగే ధాన్యం తూకం, తరలింపు, చెల్లింపుల ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని ఇన్‌చార్జీలకు ఆదేశాలు జారీ చేశారు. ధాన్యంలో తాలు, గడ్డి లేకుండా క్లీన్ చేసుకునే విధంగా రైతులకు తెలియజేయాలని సూచించారు. ప్యాడి క్లీనర్లను వినియోగించి ధాన్యాన్ని తాలు లేకుండా క్లీన్ చేయాలని రైతులకు తెలియజేశారు. అకాల వర్షాలు సంభవిస్తే రైతులకు ఇబ్బంది కలగకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు దాన్యం తెచ్చిన వారికి తెచ్చినట్లుగా తూకం చేసి కేటాయించిన మిల్లుకు తరలించాలని సూచించారు. రైతులకు మెరుగైన సేవలు అందేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ధాన్యం బకాయిలువెంటనే చెల్లించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : 2022-23 రబీ వేలం ధాన్యానికి సంబంధించిన బకాయిలను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తిచేసి, ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ 2022-23 రబీ సీజన్‌కు సంబంధించిన వేలం ధాన్యం అంశంపై అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన 90 రోజుల గడువులోపు పెండింగ్ చెల్లింపులను పూర్తి చేయాలని మిల్లర్లకు సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 2022-23 రబీ వేలం ధాన్యానికి సంబంధించిన బకాయిలను వెంటనే క్లియర్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పెండింగ్ చెల్లింపులు పూర్తిచేసిన మిల్లర్లను డిఫాల్టర్ జాబితా నుంచి తొలగించి, వారికి తిరిగి ప్రభుత్వ ధాన్యం కేటాయింపులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డి ఎం ఆంజనేయులు, రైస్ మిల్లర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ జనాగ్రహ సభకు భారీగా తరలిరావాలి: మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం




చేవెళ్ల,మే 09 (విజన్ ఆంధ్ర):దేశాభివృద్ధికి దిశానిర్దేశం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ సభను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పిలుపునిచ్చారు. శనివారం చేవెళ్లలో చేవెళ్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నేడు (ఆదివారం) హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న జనాగ్రహ బహిరంగ సభకు చేవెళ్ల నియోజకవర్గం నుంచి ప్రజలు, పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల నిమిత్తం ప్రధాని మోదీ రాష్ట్రానికి వస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అందిస్తున్న జాతీయ రహదారులు, రైల్వేలు, మౌలిక వసతులు, పరిశ్రమల అభివృద్ధి వంటి అంశాలపై ప్రధాని సభలో సమగ్రంగా ప్రస్తావించనున్నారని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సంక్షేమం, పారిశ్రామిక ప్రోత్సాహంపై కూడా ముఖ్య సందేశం ఇవ్వనున్నారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందని, తెలంగాణకు కేంద్రం ప్రత్యేక ప్రాధాన్యం కల్పిస్తోందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు నుంచి ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని సభను దిగ్విజయం చేయాలని కోరారు. కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి భారీ జనసమీకరణ చేపట్టి ప్రధాని సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని రత్నం సూచించారు. యువత, మేధావులు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై ప్రధానికి ఘన స్వాగతం పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, సామ మాణిక్య రెడ్డి, కేశపల్లి వెంకట్ రాం రెడ్డి, పత్తి సత్యనారాయణ, మధుకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సామ కృష్ణారెడ్డి, విట్టల్ రెడ్డి, అభిషేకర్ రెడ్డి, అశోక్, శ్రీకాంత్ రెడ్డి, గణేష్, పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### అకాల వర్షాల నేపథ్యంలో టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలి

### రగుడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్




సిరిసిల్ల, రాజన్న సిరిసిల్ల మే-09, (విజన్ ఆంధ్ర)ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించి తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడులో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలు, ధాన్యం దిగుబడి వివరాలు, హమాలీల అందుబాటు తదితర అంశాలపై ఆరా తీశారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే జాప్యం లేకుండా తూకం వేయాలని సూచించారు. అందుకు అవసరమైన హమాలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు తెలిపారు. కేంద్రానికి వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉ న్నాయా అని తెలుసుకున్నారు. అకాల వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ధాన్యం తడవకుండా సరిపడా టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం సేకరించారో, ఆన్‌లైన్ ట్యాబ్ ఎంట్రీ ఎంతవరకు పూర్తయ్యిందో కొనుగోలు కేంద్ర నిర్వాహకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు ధాన్యం తరలింపులో ఎలాంటి వాహనాల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే ట్రాక్టర్ల ద్వారా కూడా ధాన్యం తరలించాలని, మిల్లుల్లో ధాన్యం బస్తాలు వేగంగా అన్‌లోడ్ అయ్యేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సహకార శాఖ అధికారి రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా నిరుద్యోగులకుయూనియన్ బ్యాంక్ 'వరం'

## ఉచిత శిక్షణతో స్వయం ఉపాధికి బాటలు

## శిక్షణ అనంతరం ముద్రా రుణాలు!

## వనపర్తి శిక్షణ సంస్థ డైరెక్టర్ అనిల్‌కుమార్



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :వనపర్తి జిల్లా గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ముందుకొచ్చింది. ఆధునిక అవసరాలకు అనుగుణంగా వివిధ వృత్తి ఆధారిత ఉచిత శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తూ యువతకు ఉపాధి దిశగా మార్గనిర్దేశం చేస్తోంది. 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, కనీసం పదో తరగతి అర్హత ఉన్న అభ్యర్థులు ఈ శిక్షణలకు దరఖాస్తు చేసుకోవచ్చని వనపర్తి శిక్షణ సంస్థ డైరెక్టర్ అనిల్‌కుమార్ శనివారం తెలిపారు. శిక్షణ కాలమంతా అభ్యర్థులకు ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించనున్నట్లు చెప్పారు. శిక్షణ పూర్తయిన అనంతరం ఆయా రంగాల్లో స్వయం ఉపాధి ప్రారంభించేందుకు అవసరమైన సలహాలు, మార్గదర్శకంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ముద్రా పథకం ద్వారా రుణాలు పొందేందుకు అవసరమైన సహకారం అందిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం మగ్గం వర్క్ కోర్సుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆధునిక అవసరాలకు తగ్గట్టుగా కోర్సులు యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని అనిల్‌కుమార్ సూచించారు. తక్కువ వ్యవధిలోనే శిక్షణ పూర్తి చేసి ఆదాయం పొందే అవకాశాలు ఈ కోర్సుల ద్వారా లభిస్తాయని తెలిపారు. మహిళలు, పురుషులు తమ ఆసక్తి, అభిరుచులకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకునే అవకాశం ఉందన్నారు.సంస్థలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాల్లో టైలరింగ్ (30 రోజులు), మగ్గం వర్క్ (30 రోజులు), సీసీ కెమెరా టెక్నీషియన్ (13 రోజులు), ఫోటోగ్రఫీ & వీడియోగ్రఫీ (31 రోజులు), ఇమిటేషన్ జ్యువెలరీ తయారీ (14 రోజులు), కొవ్వొత్తులు, అగరబత్తుల తయారీ (13 రోజులు), హౌస్ వైరింగ్ (31 రోజులు), ఎల్ఎంవీ కారు డ్రైవింగ్ (31 రోజులు), జనరల్ ఈడీపీ (6 రోజులు), ఎలక్ట్రిక్ మోటార్ రివైండింగ్ సర్వీసెస్ (31 రోజులు), సెల్‌ఫోన్ రిపేర్ అండ్ సర్వీసింగ్ (31 రోజులు), బ్యూటీ పార్లర్ (35 రోజులు), రిఫ్రిజిరేటర్ & ఎయిర్ కండిషనింగ్ వర్క్ (30 రోజులు), టూ వీలర్ మెకానిక్ (30 రోజులు), తేనెటీగల పెంపకం మరియు తేనె తయారీ (20 రోజులు), పుట్టగొడుగుల పెంపకం (10 రోజులు) వంటి అనేక కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గ్రామీణ యువతీ, యువకులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు వనపర్తి మెడికల్ కాలేజీ ఎదురుగా ఉన్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రంలో సంప్రదించి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

8522088978,9885940945,7981684174 ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## అతిపెద్ద పార్టీ అయినా ప్రతిపక్షంలో ఉన్నాం

## పార్లమెంటులో ప్రమోద్ మహాజన్ ఛతురోక్తులు

న్యూఢిల్లీ,మే9:భారత రాజకీయాలపై దివంగత భాజపా నేత ప్రమోద్ మహాజన్ గతంలో ఓసారి పార్లమెంటులో చేసిన ప్రసంగం ప్రస్తుతం వైరల్‌గా మారింది. వాజ్‌పేయ్ 13 రోజుల పాలన అనంతరం మెజార్టీ నిరూపించుకోవడంలో విఫలం కావడంతో విపక్షంలో కూర్చుకున్నారు. 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో విశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా నాటి భాజపా నేత ప్రమోద్ మహాజన్ ప్రసంగిస్తూ సంకీర్ణ రాజకీయాల్లో వైరుధ్యాల గురించి తనదైన శైలిలో వివరించారు. ఈ క్రమంలో గతంలో పార్లమెంటరీ బృందం చైనా పర్యటన విషయాలను ఉదహరించారు. భారత ప్రజాస్వామ్యం ఎలా పనిచేస్తుందనే విషయాన్ని తెలుసుకునేందుకు చైనా ప్రతినిధులు ఆసక్తి చూపించారని.. వారికి ఆ విషయాలను ప్రమోద్ వివరించిన తీరు సభలో హాస్యం పండించింది. నేను ప్రమోద్ మహాజన్. లోక్‌సభ సభ్యుడిని. అతిపెద్ద రాజకీయ పార్టీకి చెందిన నేతను. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నాను. కాంగ్రెస్ ఎంపీ శ్రీబల్లవ్ పాణిగ్రహీని చూపిస్తూ.. ఆయన రెండో అతిపెద్ద పార్టీకి చెందినవారు. ప్రభుత్వం బయట ఉన్నప్పటికీ.. ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారు.


## బీఆర్ఎస్ బలోపేతానికి సైనికుల్లా పని చేయాలి

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్, మే 9,(విజన్ ఆంధ్ర): బీఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం బీఆర్ఎస్ 190 డివిజన్ తుర్కపల్లి ముఖ్య కార్యకర్తల సమావేశం బృందావన్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...పార్టీని బలోపేతం చేయడానికి సంస్థాగత ఎన్నికలు అత్యంత కీలకమన్నారు. బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం వలన పార్టీ మరింత శక్తివంతంగా ఎదుగుతుందని తెలియజేశారు. ప్రతి కార్యకర్త ఓటర్ల హక్కులను కాపాడే దిశగా పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు,ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్‌నంది కంటి శ్రీధర్, డివిజన్ నాయకులు శోభన్ బాబు, మహేష్, పుట్నాలకృష్ణ, భాస్కర్ రెడ్డి, దేవేందర్, సాయి, శ్రీదేవి, వైశాలి, కవిత తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 09 ( విజన్ ఆంధ్ర) ఈరోజు పరకాల నియోజకవర్గం 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన , బైకని రమాదేవి- మల్లేశం కనిష్ట పుత్రుడు శ్రీధర్- శ్రావణి వివాహం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి కానుక అందజేసి పరకాల నియోజకవర్గం నడికుడ మండలానికి చెందిన చెన్నబోయిన వందన - రామ్ చందర్ కనిష్ట పుత్రిక పల్లవి- వెంకటరమణ వివాహ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి కానుక అందజేసినబీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు బీజేపీ డివిజన్ అధ్యక్షులు జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్ , బీజేపీ రాష్ట్ర కౌన్సిల్. మెంబర్ గట్టికొప్పుల రాంబాబు ,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కూతురు రాజు ,జిల్లా కౌన్సిల్ మెంబర్ గోదాసి అశ్విని కుమార్ , జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతికుమార్ , సంగెం మండల అధ్యక్షులు చంద్రమౌళి ,డివిజన్ సీనియర్ నాయకులు బైకని వెంకటేష్ ,డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకతల శ్రీనివాస్ ,భూత్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు జిల్లా నాయకులు బిజెపి మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్ జిల్లా కౌన్సిల్ నెంబర్ గోగుల రాజిరెడ్డి , మండల ఉపాధ్యక్షులు మూల తిరుపతి రెడ్డి , మండల కార్యదర్శి అల్లం వజ్రం ,రవీందర్ యాదవ్ , మోతె మధుసూదన్ రెడ్డి, గోనెల కోటేశ్వర్, రాజేశ్వరరావు, రమేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని నరేంద్ర మోదీ సభకు తరలి రండి: అంజలీ దేవి,బీజేపీ నాయకురాలు



మల్కాజిగిరి, మే 9,(విజన్ ఆంధ్ర): ఈ నెల 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర రాజధానిలో ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతు న్నారని ఈ సభను జయ ప్రదం చేయాలని కాకతీయనగర్ కు చెందిన బీజేపీ నాయకురాలు జరిపిటి అంజలీ దేవి కోరారు. శనివారం ఆమె బీజేపీ నాయకులతో కలిసికాకతీయనగర్ లో ప్రజలను కలిసి ఈ సభకు వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కోసం ప్రధాని నరేంద్రమోదీ ఆదివారం నగరానికి వస్తున్నారని ఘనంగా స్వాగతిస్తామని తెలిపారు. దీని కోసం భారీగా జనసమీకరణ కోసం క్షేత్రస్థాయిలో వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టామని ఆమె చెప్పారు. కేవలం రాజకీయ ప్రచారంగా కాకుండా, ఒక ఇంటి శుభకార్యంలా ప్రతి ఇంటికీ వెళ్లాండంఎంట్రీ పాస్ లను ఇచ్చి సాదరంగా సభకు ఆహ్వానించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు జి.నర్సింగ్ రావు, మల్లి కార్జున, కృష్ణప్రసాద్, యాదగిరి, గడప నవీన్ తదితరులు పాల్గొన్నారు..

# రబీ ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

## పజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపు





వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లు, జనగణన సెల్ఫ్ ఎన్యుమరేషన్, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యాశాఖ వారోత్సవాలు సహా పలు అంశాలపై హైదరాబాదు నుంచి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ హాజరయ్యారు. సి ఎస్ మాట్లాడుతూ జనగణన 2027 లో భాగంగా సెల్ఫ్ ఏన్యూమరేషన్ ప్రక్రియను వేగవంతం చేసి అత్యధిక శాతం ప్రజలు, ప్రభుత్వ సిబ్బంది అందులో పాల్గొని తమ వివరాలను నమోదు చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాల వారీగా స్వీయ జనగణన పై సమీక్షించిన సిఎస్ ప్రభుత్వ అధికారులు సిబ్బంది అందరూ స్వీయ గణన చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా అన్ని జిల్లాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించి వేగవంతం చేయాలని, త్వరగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ 100% ఆదేశించారు. రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి వేగవంతం చేయాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇక ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా మే 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్న విద్యాశాఖ వారోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. వారోత్సవాల్లో ప్రతిరోజు నిర్దేశించిన విధంగా రోజువారి కార్యక్రమాలను చేపట్టి ప్రజాప్రతినిధులను అందులో భాగస్వామ్యం చేయాలని తెలియజేశారు. వీసీ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజు 10,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు పడితే రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా ధాన్యం నిల్వ చేయడానికి గొడౌన్లను అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ప్రతిరోజు నివేదిక అందించాలని సూచించారు. అదేవిధంగా ట్రాన్స్పోర్ట్ సమస్యలు ఏం లేకుండా చూడాలని ఆదేశించారు. మే 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా విద్యాసంస్థల్లో పనుల శంకుస్థాపనలు, ఎస్ ఎస్ సి పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థుల ఉత్తీర్ణత కోసం ప్రత్యేక విద్య శిబిరాల నిర్వహణ, వర్క్ షాప్ ల ఏర్పాటు, జయశంకర్ బడిబాట కార్యక్రమం, పోషకుల సమావేశాలు, లైబ్రరీ డే, విద్యా వేడుకల కార్యక్రమాలు నిర్ణిత ప్రణాళిక ప్రకారం రోజువారి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యా శాఖలో చేపడుతున్న కార్యక్రమాలపై అన్ని గ్రామాల సర్పంచులకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదేవిధంగా జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కూడా వేగవంతం చేసి 100% పూర్తయ్యేలా ఏఈఓ లకు లక్ష్యాలను నిర్దేశించాలని సూచించారు. ఇందుకు సంబంధించి రోజువారి నివేదికను సమర్పించాలని వ్యవసాయ అధికారికి సూచించారు. జనగణన ప్రక్రియకు సంబంధించి, సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో సిపిఓ హరికృష్ణ, డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, డి ఎం ఆంజనేయులు, డీఏవో ఆంజనేయులు, డి డబ్ల్యు ఓ సుధారాణి, విద్యాశాఖ సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుల నియామకం



కామారెడ్డి బ్యూరో మే 9 (విజన్ ఆంధ్ర)కామారెడ్డి నియోజవర్గ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులను జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ప్రకటించారు. కామారెడ్డి తెలంగాణ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ (టిపివైసి)సంస్థాగత బలోపేతంలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు పట్టణానికి నూతన అధ్యక్షులను నియమిస్తూ నియామక పత్రాలను విడుదల చేశారు.ఏఐసీసీ యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖాలిద్ అహ్మద్ ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, ఆదేశాల మేరకు ఈ నియామకాలు జరిగినాయి యామకమైన వారి వివరాలు: 1 అజ్మత్ ,కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు

2 హన్మండ్ల రామ్ కుమార్ కామారెడ్డి రూరల్ మండల అధ్యక్షులు

3 శ్రీరామ్ వెంకటేష్ ,భిక్నూర్ మండల అధ్యక్షులు

4 టి. ప్రభాకర్ గౌడ్ రాజంపేట మండల అధ్యక్షులు

5 ఎం. మహేష్, బీబీపేట మండల అధ్యక్షులు

6 పిన్నం నాగేంద్ర వర్మ దోమకొండ మండల అధ్యక్షులు

7 సమరసింహా రెడ్డి పాల్వంచ మండల అధ్యక్షులు

8 రాజా రెడ్డి,మాచారెడ్డి మండల అధ్యక్షులు గా నియమితులయ్యారు

ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ మాట్లాడుతూ

నూతనంగా నియామకమైన అధ్యక్షులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, యువతను ఏకం చేస్తూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర నాయకత్వం జిల్లా ఇంచార్జుల పర్యవేక్షణలో వీరంతా సమన్వయంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి తోడ్పడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన అధ్యక్షులకు నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు అభినందనలు తెలియజేశారు.

## మాజీ సర్పంచ్ మిత్రు నాయక్ తో మా కుటుంబానికి ప్రాణహాని

### గ్రామ పంచయతీ చెందిన ట్రాక్టర్ను చోరీ చేయించి మాపై నెట్టే ప్రయత్నం

### ఓటమిని జీర్ణించుకోలేక అడుగడుగునా ఇబ్బందులు సృష్టిస్తున్న మాజీ సర్పంచ్. మా కుటుంబానికి ఏ చిన్న హాని జరిగినా అందుకు పూర్తి బాధ్యత మాజీ సర్పంచ్ దే మీడియా సమావేశంలో బషీర్ మీయా తండా సర్పంచ్ మీనాక్షి.



తాండూరు, మే 9 (విజన్ ఆంధ్ర) మాజీ సర్పంచ్ మిత్రు నాయక్ తో మా కుటుంబానికి ప్రాణహాని ఉందని యాలాల మండలం బషీర్ మీయ తండా సర్పంచ్ మీనాక్షి మీడియా సమావేశంలో పేర్కొన్నారు. శనివారం గ్రామపంచయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ మీనాక్షి, వార్డు సభ్యులు, నాయకులు శ్రీనివాస్, సురేష్ లతో కలిసి మాట్లాడుతూ గతంలో గ్రామ సర్పంచ్ గా పనిచసిన మిత్రు నాయక్ ఓటమిని జర్మించుకోలేక గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మాపట్ల అడుగడుగున ఇబ్బందులను గురిచేస్తూ తన భర్త సురేష్, బావ శ్రీనివాస్ కు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయనతో మా కుటుంబానికి ప్రాణాన్ని ఉందని వెల్లడించారు. గ్రామంలో పంచాయతీకి చెందిన ట్రాక్టర్ను అమాయకులైన తండా చెందిన యువకులతో దొంగతనం చేయించి తమపై వేయాలని నేపంతో ప్రయత్నించారని అన్నారు. అదేవిధంగా తండాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు తొలగించి తన ఇంటిలో ఉంచుకున్నారని, అదేవిధంగా గ్రామ పరిధిలో చేపడుతున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు డోర్లు ఇతర సామాగ్రిని తన దగ్గర ఉంచుకున్నారని తెలిపారు. తాము సర్పంచుగా ఎన్నికవ్వడం ఇష్టం లేక మాజీ సర్పంచ్ మిత్రు నాయక్ పంచాయతీ కార్యాలయంలో ఉన్నటువంటి ప్రభుత్వానికి సంబంధించిన పలు సామాగ్రిని తీసుకువెళ్లారని తెలిపారు. గ్రామపంచాయతీ అనుమతి ఎలాంటి అనుమతి లేకుండా గ్రామ పరిధిలో ఉన్న గుట్టలను జెసిబి లతో తవ్వేస్తూ అక్రమంగా మొరం ఎర్రమట్టిని తరలించారని అన్నారు. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ స్థానిక తాసిల్దార్ ఆర్డీవోలకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. మాజీ సర్పంచ్ అనేక రకాలుగా ఏ పని చేపట్టిన అడుగడుగునా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. జిపి టాక్టర్ అపహరణ పై పోలీసులు తక్షణం స్పందించి ప్రధాన సూత్రధారి నిందతుడు మాజీ సర్పంచ్ మిత్రు నాయక్ తోపాటు ఇద్దరిపై చర్యలు తీసుకొని రిమాండ్ కు తరలించడం పట్ల యాలాల ఎస్సై విటల్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ఏ చిన్న హాని జరిగిన కూడా అందుకు పూర్తి బాధ్యత మిత్రు నాయక్ దేనని అన్నారు. ఉన్నతాధికారులు మాజీ సర్పంచ్ మిత్రు నాయక్ పై కఠిన తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సర్పంచ్ మీనాక్షి గ్రామ సమీపంలోని ఇలాంటి అనుమతి లేకుండా గుట్టలను తవ్వి మొరం తరలిస్తున్న ప్రాంతానికి వెళ్లి ఎవరి అనుమతితో తరలిస్తున్నారని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ అనుమతి లేకుండా మట్టిని తరలించేది లేదని ఎక్కడినుండి వెళ్లిపోవాలంటూ వారికి సూచించారు. ఈ సమావేశంలో సర్పంచ్ భర్త సురేష్ నాయక్, వార్డు సభ్యులు, నాయకులు శ్రీనివాస్ నాయక్ తదితరులు ఉన్నారు.ఫోటో రైట్ అప్..01, మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ మీనాక్షి. ఫోటో రైట్ అప్..02, అక్రమంగా మొరం తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్న సర్పంచ్ మీనాక్షి.

## స్టేట్ టాపర్ ని అభినందించిన త్రివేణి డైరెక్టర్



ఖమ్మం, మే 9(విజన్ ఆంధ్ర)ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 595 మార్కులతో , మూడవ స్థానం లో నిలచిన ఎల్ నేహా ను త్రివేణి విద్యాసంస్థల అధిపతి డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మా త్రివేణి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని, మా విద్యార్థులు చదువు లోనే కాక సమాజంలో ఎలా బతకాలో,సమాజాన్ని ఎలా ప్రేమించాలి అని కూడా మా త్రివేణి నేర్పిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 595 మార్కులు సాధించిన ఎల్ నేహా మాట్లాడుతూ నా విజయానికి మా పాఠశాల విద్యా ప్రణాళిక, స్టడీ అవర్స్ స్లాట్ ఎగ్జామ్స్ , ఉపాధ్యాయుల కృషి మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహం , మా పాఠశాలలో ఏర్పాటుచేసిన మోటివేషన్ క్లాసెస్ నా ఈ ర్యాంకు రావడానికి ఎంతగానో దోహదపడ్డాయి. ఇలాంటి పాఠశాలను స్థాపించి నాలాంటి ఎందరో విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతున్న డైరెక్టర్ గారికి ,యాజమాన్యానికి మరియు త్రివేణి పాఠశాలలోని ఉపాధ్యాయ బృందానికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలియజేసింది. ఈ కార్యక్రమంలో సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, చీకటి అప్పారావు ,పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని అభినందించారు

## పరంజ్యోతి సేవలు చిరస్మరణీయం జూపూడి ప్రభాకర్ రావు



కొత్తగూడెం బ్యూరో మే 10(విజన్ ఆంధ్ర) బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన, దళితుల ఐక్యత, అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేసిన దివంగత గిడ్ల పరంజ్యోతి రావు సేవలు మరువలేనివని మాజీ శాసన మండలి సభ్యులు జూపూడి ప్రభాకర్ రావు అన్నారు.కొత్తగూడెంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాలనీలో గిడ్ల పరంజ్యోతి రావు నివాసం వద్ద నిర్వహించిన సంతాప సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరంజ్యోతి రావుతో కలిసి చేసిన ఉద్యమాలను, జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆయన చితపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.దళితుల హక్కుల పరిరక్షణ కోసం పరంజ్యోతి రావు చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్న జూపూడి ప్రభాకర్ రావు, ఆయన ఆశయ సాధనలో మాల సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సంతాప సభలో తల్లమల్ల హసేన్, జగడం సత్యనారాయణ, ముండ్లగిరి కాంతయ్య, మన్నే బాబురావు, మేకతోటి కాంతయ్య, లింగాల రవికుమార్, కంచర్ల చంద్రశేఖర్, కోనేరు సత్యనారాయణ, కూరపాటి రవీందర్, దాసరి శేఖర్, మేదిని లక్ష్మి తదితరులు పాల్గొని పరంజ్యోతి రావుకు నివాళులర్పించారు.

# సూర్యాపేట జిల్లాకు బి.యన్ పేరు పెట్టాలి

## బి.యన్ 18వ వర్ధంతి సందర్భంగా యంసిపిఐ(యు) నాయకులు డిమాండ్

శేరిలింగంపల్లి మే 9 విజన్ ఆంధ్ర వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, యంసిపిఐ(యు) పోలిట్ బ్యూరో సభ్యులు,మాజీ పార్లమెంటు సభ్యులు, అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి (బి.ఎన్) పేరును సూర్యాపేట జిల్లాకు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని యంసిపిఐ(యు) నాయకులు డిమాండ్ చేస్తు, బి.యన్ 18వ వర్ధంతి సందర్భంగా ఈరోజు హైదరాబాద్ మియాపూర్ ముజఫర్ అహమ్మద్ నగర్ పార్టీ కార్యాలయం లో బి.యన్ చిత్రపటానికి యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ మరియు పార్టీ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ఫ్యూడల్ వ్యవస్థను తలంపించిన నాటి నిజాం రజాకార్ పాలనకు వ్యతిరేకంగా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని విరోచితంగా నడిపింది కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి(బి ఎన్) అని బాంచన్ నీ కాల్మొక్త అన్న బడుగు జీవులకు బంధువకులు చేత పట్టించి బానిసత్వాన్ని బద్దలు కొట్టిన వీరుడు బి.ఎన్ .నిజాం రజా కార్ పాలనపై,భూస్వాములు, దేశ్ ముఖ్ లపై ప్రజా చైతన్యంతో అలుపెరుగని పోరాటాన్ని నడిపిన ధైర్యశాలి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి అని తెలిపారు ఆ పోరాటం ద్వారా పది లక్షల ఎకరాల సాగు భూమి మూడు వేల గ్రామాల స్వరాజ్య



పాలనను సాధించాయని వెట్టి చాకిరి నిర్మూలించబడ్డాయని ఈ ఘనత ఆనాటి పోరాటం చేసిన వీరులలో కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి పాత్ర గణనీయమైనదని గుర్తు చేశారు. ఆయన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు సార్లు ఎమ్మెల్యేగా మూడుసార్లు ఎంపీగా చట్టసభలకు ఎంపీకై ప్రజలకు సేవలు అందించారని గుర్తు చేశారు. జనాభాలో 93% ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలకు ఆర్థిక రాజకీయ సమానత్వం తో పాటు సామాజిక న్యాయం జరగాలని తపించి 1997లో సూర్యాపేటలో లక్షలాదిమంది అణగారిన ప్రజలను సమీకరించి గొప్ప బహిరంగ సభ నిర్వహించి సామాజిక న్యాయ సాధనకు పునాది కలిగించారని అన్నారు.

2008 మే 9న బిఎన్ అమరులైనారు. ప్రపంచం గర్వించదగ్గ జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ప్రత్యక్షంగా నాయకత్వం తెలంగాణ సాయుధ పోరాట చరిత్రకారుడైన ప్రజలచే తెలంగాణ చేగువేరా అని పిలువబడే కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి (బి.ఎన్) సూర్యపేట జిల్లాకు వెంటనే నామకరణం చేయాలని, హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై బి.ఎన్ విగ్రహం ఏర్పాటు చేయాలని, పాఠ్యాంశాలలో బిఎన్ జీవిత చరిత్రను చేర్చాలని యంసిపిఐ(యు) తెలంగాణ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అలాగే హైదరాబాదులో వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర ఆనవాళ్లను భావితరాలకు తెలియచేయడానికి 25 ఎకరాలలో స్మృతి వనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కుల మత ప్రాంతీయ అసమానతలులేని సమసమాజ స్థాపన కోసం తమ జీవితాలను పణంగా పెట్టి పోరాటం చేశారని బి.ఎన్ కి యంసిపిఐ(యు) నాయకులు ఘనంగా నివాళులర్పించారు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు తాండ్ర కళావతి, అంగడి పుష్ప, ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లె మురళి,మరియు మియాపూర్ డివిజన్ నాయకులు జి శివాని, యం డి రజియా బేగం, టీ పుష్ప లత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అకారణంగా దోబి కార్మికురాలి విధుల నుంచి తొలగించడం అన్యాయం



సూర్యాపేట మే 09:(విజన్ ఆంధ్ర)గత 23 సంవత్సరాలుగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో దోబి వృత్తి చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్న దోబి కార్మికురాలు అక్కినపల్లి జానకి ని అకారణంగా విధుల నుంచి తొలగించడంతో ఆమె కుటుంబం రోడ్డున పడిందని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కొత్త కొండ శ్రీలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని ఇందిరా పార్క్ లో విలేకరుల సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు నాగయ్య తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మిషనరీ దోబి కాంట్రాక్ట్ ఫారుఖ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రావణ్, ఆర్ఎం జనార్దన్ లు జానకి పై నోటికి వచ్చినట్లు దుర్భాషాలాడుతూ ఆమెను విధుల నుంచి తొలగించడం అన్యాయం అన్నారు. రోగుల దుస్తులు, ఇతర రక్తపు మరకలు ఉన్న వస్త్రాలను ఉతికే జానకిని, ఎందుకు నన్ను తొలగించారని ఆమె అడగడంతో వ్యక్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వారు బూతులు తిడుతున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టర్, సూపరింటెండెంట్, ఆర్ఎంలు తమకు రాజకీయ అండ ఉందని తమను ఎవరు ఏం చేయలేరని, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకొమ్మని బెదిరింపులకు దిగితున్నారని ఆరోపించారు. తక్షణమే దోబి కార్మికురాలు అక్కినపల్లి జానకి ని విధుల్లోకి తీసుకోవాలని లేదంటే తమ కులస్తులు లక్షల్లో ప్రభుత్వ ఆసుపత్రులను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో దోబి కాంట్రాక్ట్ లను చాకలి కులస్తులకు మాత్రమే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాచకొండ గీత, మర్రిపల్లి స్వప్న, శ్రావణి, మర్రిపల్లి మల్సూర్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి బియ్యం, ఆర్థిక సహాయం అందజేత



కామారెడ్డి బ్యూరో మే 9 (విజన్ ఆంధ్ర)కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేంద్రానికి చెందిన మంగలి గణేష్ కుమారుడు మంగలి శివ అనే యువకుడు మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా బాధిత కుటుంబం నివాసం లేక తీవ్రంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న మాందాపూర్ గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ 50 కిలోల బియ్యం ,చింతకుంట రంజిత్ రెడ్డి సహకారంతో 5,000 రూపాయల నగదును బాధిత కుటుంబానికి శనివారం అందించారు ఈ కార్యక్రమంలో చింతకుంట రాజిరెడ్డి, వార్డ్ సభ్యులు ఆసిఫ్, రమేష్, కమలేష్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు

## పోతారం ఎస్ గ్రామంలో మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 9÷సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం ఎస్ గ్రామంలో శుక్రవారం రోజున గ్రామ సర్పంచ్ మామిడి చంద్రకళ ఉప సర్పంచ్ బొమ్మగాని రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల సమక్షంలో బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి స్వీట్లు మజ్జిగ ప్యాకెట్లు, పండ్లు కాటన్ తువాలాలు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా నాయకుడు ప్రజల మన్నలను పొందిన నాయకుడు రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజున ఉపాధి హామీ కూలీలతో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్నో సంక్షేమ అభివృద్ధి ఫలాలు హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజవర్గంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. మంత్రి ఆశీస్సులతో పోతారం ఎస్ గ్రామాన్ని కూడా అభివృద్ధి చేస్తామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోతారం ఎస్ పాలకవర్గం, గ్రామశాక అధ్యక్షులు పి బాలయ్య, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎక్స్ బయోను అప్‌డేట్ చేసిన మమత మాజీ సిఎంగా పేరు మర్చుకున్న దీదీ

కోల్‌కతా,మే9 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన మమతా బెనర్జీ.. ఎట్టకేలకు తన పరాజయాన్ని అంగీకరించారు. రాష్ట్రంలో భాజపా సర్కారు కొలువుదీరిన నేపథ్యంలో.. ఆమె తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన మమత ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సీఎం పదవికి రాజీనామా చేసేందుకు నిరాకరించారు. ఆ తర్వాత మే 7వ తేదీతో అసెంబ్లీ గడువు పూర్తైన నేపథ్యంలో గవర్నర్ ఆర్.ఎన్.రవి దానిని రద్దు చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. నేడు రాష్ట్ర సీఎంగా భాజపా (నేత సువేందు అధికారి ప్రమాణం చేశారు. దీంతో దీదీ తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. 'అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక ఛైర్‌పర్సన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి (15, 16, 17వ విధానసభ)' అని మార్చుకున్నారు. అంతకుముందు 'పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి' అని మాత్రమే ఉండేది.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 508 మందికి జైలు

### – ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి బ్యూరో మే 9 (విజన్ ఆంధ్ర)డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 508 మందికి జైలు శిక్ష ఖరారు అయినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.మద్యం మత్తులో డ్రైవింగ్ చేయగా పోలీస్ చెకింగ్ లో,ఈ సంవత్సరం కామారెడ్డి జిల్లాలో 3,510 కేసుల్లో ₹42.01 లక్షల జరిమానా, 508 మందికి జైలు శిక్షలు విధించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యమే సేవించి నడపడమే అన్నారు.మద్యం మత్తులో స్టీరింగ్ పట్టినప్పుడు మీరు తిప్పేది కేవలం వాహనాన్ని మాత్రమే కాదు.. మీ కుటుంబ తలరాతను! "ఏం కాదులే, నేను డ్రైవ్ చేయగలను" అని మీరు తీసుకునే ఆ ఒక్క క్షణిక అనాలోచిత నిర్ణయం, మీ ఇంటి గుమ్మం దగ్గర దీపం వెలిగించి వేయి కళ్లతో ఎదురుచూసే భార్యాపిల్లల నవ్వులను శాశ్వతంగా చిదిమేయవచ్చు. చీకటి పడుతుండగా "నాన్న.. ఎప్పుడు వస్తావు?" అని అడిగే ఆ పసిపాప పిలుపు కన్నతల్లి కన్నీటి శోకంగా మారకూడదంటే, మీ చేతులు మారణాయుధాలుగా మారకముందే మేల్కొవాలని రోడ్డు మీద మీ నిర్లక్ష్యం మరో అమాయక కుటుంబాన్ని అనాథగా మార్చవచ్చు? మిమ్మల్ని మీ వారికి కాకుండా చేయవచ్చు. మీరు సేవించే ఆ మత్తు సీసా కంటే, మీ మీద ఆధారపడిన మీ కుటుంబం చాలా గొప్పదని గుర్తుంచుకోండని. మీ ఒక్క క్షణికానందం.. జీవితాంతం తీరని విషాదంగా మిగిలిపోకూడదని,కామారెడ్డి జిల్లాలో మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ ఏడాది జనవరి 1 నుండి మే 8 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 3,510 మందికి కోర్టులు శిక్షలు విధించాయి. వీరిపై మొత్తం ₹42,01,000 భారీ జరిమానా విధించగా, సమాజ భద్రతను దృష్టిలో ఉంచుకుని 508 మందికి జైలు శిక్షలు ఖరారయ్యాయి. ఈ చర్యలు మద్యం సేవించి వాహనం నడపడం పట్ల పోలీసులు ఎంత



కఠినంగా వ్యవహరిస్తున్నారో స్పష్టంగా తెలియజేస్తున్నాయి.శిక్షల తీవ్రతను పరిశీలిస్తే, 499 మందికి ఒక రోజు నుండి ఐదు రోజుల వరకు జైలు శిక్షలు పడగా, నేర తీవ్రత ఎక్కువగా ఉన్న తొమ్మిది మందికి వారం నుండి 15 రోజుల వరకు జైలు శిక్ష విధించారు. ఇద్దరు నిందితులకు ఏకంగా 31 రోజుల పాటు జైలు శిక్ష ఖరారైంది. ఈ గణాంకాలే సాక్ష్యంగా, మద్యం తాగి రోడ్డు మీదకు వస్తే కేవలం జరిమానాతో తప్పించుకోవడం సాధ్యం కాదని, అవసరమైతే జైలు ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుందని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, హెచ్చరించారు.మద్యం మత్తులో వాహనం నడపడం అనేది కేవలం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదని, అది ప్రాణాలతో చెలగాటమాడటంతో సమానమని హెచ్చరించారు. "మద్యం మత్తులో వాహనం నడుపుతున్నప్పుడు స్టీరింగ్‌పై ఉన్నది మీ చేయి కాదుడ అది యమపాశం" అని పేర్కొంటూ, కేవలం జరిమానా కట్టి తప్పించుకోవచ్చునే భావన పూర్తిగా తప్పని స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడిన వారిపై చట్టప్రకారం ఒక రోజు నుంచి నెల రోజుల వరకు జైలు శిక్షతో పాటు జరిమానాలు పడే విధంగా చర్యలు తెసుకుంటున్నాం అని తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడం పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్పి అన్నారు.

## బొడ్రాయి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే ( విజన్ ఆంధ్ర )వరంగల్ లోని బిఆర్ నగర్ ప్రజలందరూ కలిసి ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న నూతన బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అటవీ, పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బొడ్రాయికి విరాళంగా మంత్రి కొండా సురేఖ 1,00000 (లక్ష రూపాయలు) అందించడం జరిగింది. ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించి వేదమంత్రాలు నడుమ అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రతిష్ట కార్యక్రమాలు సాగాయి. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు బలాన్నిస్తాయని సాంప్రదాయాల పరిరక్షణతో పాటు సంస్కృతి వారసత్వాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి కొండా సురేఖ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయాల అభివృద్ధి,మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి సురేఖ తెలిపారు.

## ఎమ్మెల్యే తండ్రి ని పరామర్శించిన మండల సర్పంచులు నాయకులు



నెల్లికుదురు మే 9 విజన్ ఆంధ్ర:మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మురళి నాయక్ తండ్రి భూక్య మంగ్య నాయక్ ఇటీవల అస్వస్థతకు గురై హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని నెల్లికుదురు మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు మరియు మండల నాయకులు మర్యాదపూర్వకంగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. భూక్య మంగ్య నాయక్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే డా. మురళి నాయక్ తో నెల్లికుదురు మండల రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి సమస్యలు మరియు మండల సమగ్ర అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుంచే మరింత బలోపేతం కావాలని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రతి గ్రామానికి సమాన ప్రాధాన్యత కల్పించాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, విద్య, వైద్యం వంటి ప్రాథమిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందిస్తాం అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నెల్లికుదురు మండల కాంగ్రెస్ సర్పంచులు పులి వెంకన్న, అశోక్, వీరన్న, భాస్కర్, రామ్ సింగ్, సోమన్న అమ్మ, ఏకాంతం, ప్రశాంత్, నాగరాజు, రామ్ సింగ్, ఆనంద్, మధు,, వాసు, సోమన్న, శ్రీనివాస్, మాజీ డీసీసీ ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, ఆకుతోట సతీష్, చీకటి జగదీష్, రాజు యాదవ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## లాడ్జిల్లో నిబంధనలు తప్పనిసరి ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు

### అసాంఘిక కార్యకలాపాలకు తావిస్తే కఠిన చర్యలు

### లాడ్జి యాజమాన్యాలకు పోలీసుల హెచ్చరిక

### ఎస్పీ రోహిత్ రాజు






కొత్తగూడెం బ్యూరో మే 10(విజన్ ఆంధ్ర) జిల్లాలో లాడ్జిలను నిర్వహించే యాజమాన్యాలు నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. శనివారం కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాలులో నిర్వహించిన లాడ్జి యజమానుల అవగాహనా సదస్సులో ఆయన పాల్గొని పలు కీలక సూచనలు చేశారు.లాడ్జిలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు ఇవ్వకుండా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రతి అతిథి నుండి ఆధార్, ఓటర్ ఐడి, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ప్రభుత్వ గుర్తింపు కార్డులను తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. అతిథుల పూర్తి వివరాలు, ఫోన్ నంబర్లు, వచ్చిన మరియు వెళ్లిన సమయాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు.విదేశీయులు లాడ్జిల్లో బస చేస్తే వారి వివరాలను 24 గంటలలోపు ఆన్లైన్ ఫారం "సి ద్వారా పోలీసులకు అందించాలని చెప్పారు. ప్రతిరోజు ఉదయం 6 గంటలకు అతిథుల వివరాలు, ఐడి జిరాక్స్ కాపీలను సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమర్పించాలని ఆదేశించారు.లాడ్జిలలో ఎంట్రన్స్, రిసెప్షన్, కారిడార్లు, బయట రోడ్డు స్పష్టంగా కనిపించేలా సి సి టీవీ కెమెరాలు ఏర్పాటు చేసి కనీసం 30 రోజుల పాటు ఫుటేజీ భద్రపరచాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, భారీ లగేజీలు, తప్పుడు వివరాలు ఇచ్చేవారు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.లాడ్జిల్లో మద్యం సేవించడం, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పోలీస్ స్టేషన్, ఎస్ హెచ్ ఒ ఫోన్ నంబర్లు రిసెప్షన్ వద్ద అందుబాటులో ఉంచాలని సూచించారు.ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ అత్యవసర ఎగ్జిట్, అలారం వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. సిబ్బంది వివరాలను పోలీస్ వెరిఫికేషన్ చేయించుకోవడం మంచిదని, సెక్యూరిటీ గార్డులు గుర్తింపు పొందిన ఏజెన్సీలకు చెందిన వారై ఉండాలని పేర్కొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలతో పాటు లాడ్జి లైసెన్సులు కూడా రద్దు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు.

## హన్మకొండ జిల్లా ఒక్కరోజే గడువు స్వీయ జనగణన తప్పనిసరి

### ప్రతి కుటుంబం వెంటనే వివరాలు నమోదు చేయాలి : జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 09 ( విజన్ ఆంధ్ర)2027 జనగణనలో భాగంగా నిర్వహిస్తున్న ఆన్‌లైన్ స్వీయ జనగణనకు ఈ నెల 10వ తేదీ రాత్రి 12 గంటల వరకు మాత్రమే అవకాశం ఉన్నందున, హన్మకొండ జిల్లా ప్రజలందరూ తప్పనిసరిగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సూచించారు.ప్రజలు ఇంటి వద్ద నుంచే సులభంగా https://se.census.gov.in`ల వెబ్‌సైట్ ద్వారా స్వీయ గణన పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. మొబైల్ ఫోన్ ద్వారానే ఈ ప్రక్రియను సులభంగా పూర్తి చేయవచ్చని, తమకు నచ్చిన భాషను ఎంపిక చేసుకుని కుటుంబ వివరాలను నమోదు చేయవచ్చని పేర్కొన్నారు.గత నెల 26వ తేదీ నుండి



ప్రారంభమైన ఈ స్వీయ జనగణన కార్యక్రమం ఈ నెల 10వ తేదీతో ముగియనున్నందున, ఇంకా నమోదు చేయని వారు వెంటనే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.జనగణన ప్రక్రియలో భాగంగా ముందుగా స్వీయ గణన, అనంతరం గృహాల లెక్కింపు, తదుపరి పూర్తి స్థాయి జనగణన చేపడతారని వివరించారు. ఈ నెల 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి హౌస్ లిస్టింగ్ ప్రక్రియను ప్రారంభిస్తారని తెలిపారు.దేశ ప్రణాళికలు, సంక్షేమ పథకాల రూపకల్పన, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలు, వనరుల సమర్థవంతమైన పంపిణీకి జనగణన అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు.అద్దె ఇళ్లలో నివసిస్తున్న వారు కూడా తమ ప్రస్తుత నివాసం నుంచే వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు.జనగణన సందర్భంగా కుటుంబానికి సంబంధించిన పూర్తి మరియు సరైన వివరాలను అందించాలని ప్రజలను కోరారు. ప్రజలు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, అది కేవలం జనాభా లెక్కల కోసం మాత్రమే వినియోగించబడుతుందని స్పష్టం చేశారు.ఆన్‌లైన్ నమోదు పూర్తయ్యాక ఎన్యుమరేషన్ ఐడి లభిస్తుందని, ఆ ఐడీ ఆధారంగా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని తెలిపారు.స్వీయ జనగణనకు ఒక్కరోజే గడువు మిగిలి ఉన్నందున, హన్మకొండ జిల్లా ప్రజలందరూ బాధ్యతగా పాల్గొని ఈ జాతీయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పిలుపునిచ్చారు.

## పేదల సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం

### వెంకమ్మగూడా సర్పంచ్ గొల్లపల్లి అశోక్.

### ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న సర్పంచ్

నందిగామ:మే 09(విజన్ ఆంధ్ర న్యూస్):ఆనాడు దేశంలో ఇందిరమ్మ అయంలోనే పేదల సొంతింటి కల నెరవేరింది,నేడు తెలంగాణ రాష్ట్రంలో పేదల పక్షపాతి మన సీఎం రేవంత్ రెడ్డి అయంలోనే పేదల సొంతింటి కలకు సాకరమైందని వెంకమ్మగూడా సర్పంచ్ గొల్లపల్లి అశోక్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వార్డుసభ్యులు తీగాపురం సునీత రాజు ల ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయిన సందర్భంగా నూతన గృహప్రవేశానికి స్థానిక సర్పంచ్ గొర్లపల్లి అశోక్ హాజరై నూతన వస్త్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వడ్డే యాదయ్య,వార్డుసభ్యులు గొర్లపల్లి స్వప్న విజయ్ కుమార్,గుండాల మనీలా రవి, మరియు చేవెళ్ల రాజయ్య,బుయ్యని వేణుగోపాల్,మొగలిగిద్దగణేష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తు మూడు నెలల లోపు పరిష్కారం అయ్యేలా చూడాలి మంత్రి పొంగులేటి

ఖమ్మం , మే 09( విజన్ ఆంధ్ర )ప్రజా దర్బార్ కార్యక్రమంలో నమోదయ్యే ప్రతి దరఖాస్తు మూడు నెలల లోపు పరిష్కారం అయ్యేలా కార్యాచరణ సిద్ధం చేశామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.శనివారం తిరుమలాయపాలెం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే ప్రజల వద్దకు అధికారులను పంపించి ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళు పూర్తయిన నేపథ్యంలో “ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక” కార్యక్రమం పేరుతో ముఖ్య శాఖల ద్వారా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రజాదర్బార్ లో వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్ పరిధిలో 10 నుంచి 15 గ్రామాలను చేర్చి ప్రజా సమస్యలపై దరఖాస్తులను స్వయంగాస్వీకరిస్తున్నామని తెలిపారు. అక్కడికక్కడే పరిష్కరించగల దరఖాస్తులను స్పాట్‌లోనే పరిష్కరిస్తూ, మరికొన్ని దరఖాస్తులను వారం రోజుల్లో, ఇంకొన్నింటిని నెల రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. ప్రతి దరఖాస్తు మూడు నెలల్లోపు పరిష్కారమయ్యేలా కార్యాచరణ సిద్ధం చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.పాలేరు నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమాలలో 14,700 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో అధికంగా ఇందిరమ్మ ఇండ్లు, భూ సమస్యలు, ఫించన్లు, 200 యూనిట్ల



ఉచిత విద్యుత్ సౌకర్యానికి సంబంధించిన దరఖాస్తులే ఉన్నాయని తెలిపారు.గత పదేళ్ల పాలనలో పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచే ఇండ్లు ఇవ్వాలనే ఆలోచన కూడా గత ప్రభుత్వం చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు, ఇండ్ల నిర్మాణ పురోగతి ఆధారంగా ప్రతి సోమవారం లబ్ధిదారుల మహిళల బ్యాంకు ఖాతాల్లో ఎటువంటి పైరవీలు లేకుండా నేరుగా నిధులు జమ అయ్యేలా పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు.సొంతింటి కల నెరవేరుతుందనే నమ్మకం ప్రజల్లో పెరిగిందని, అందువల్ల ఇందిరమ్మ ఇండ్ల కోసం అధిక సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని పేర్కొన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం మే నెలాఖరు ౦ంచి ప్రారంభమవుతుందని తెలిపారు.ధరణి వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఒకే సర్వే నంబర్‌లో కొంత భూమిని వివిధ ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేసినా, మొత్తం సర్వే నంబర్‌ను నిషేధిత జాబితాలో చేర్చడం వంటి అనేక సమస్యలు తలెత్తాయని అన్నారు. ఈ సమస్యల పరిష్కారానికే భూ భారతిని తీసుకొచ్చామని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులను పేదలకు భరోసా కలిగేలా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.పేద ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, పేద కుటుంబా లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీ, గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు వంటి కార్యక్రమాలు అమలు చేసినట్లు పేర్కొన్నారు.రైతును రాజుగా నిలబెట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం 25 లక్షల మంది రైతులకు 2 లక్షల లోపు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. గత పాలకులు వరి వేస్తే ఉరి వేసుకున్నట్లేనని రైతులను భయపెట్టారని, కానీ తమ ప్రభుత్వం రైతులు పండించిన పూర్తి ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటు సన్న వడ్లకు క్వింటాల్‌కు అదనంగా 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని అన్నారు.రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేలు పంట సహాయం అందిస్తున్నామని, వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న వరి, మొక్కజొన్న పంటలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా కల్పించారు.గతంలో పంట కొనుగోళ్లు చేయని ప్రతిపక్ష నాయకులు నేడు కొనుగోలు కేంద్రాలకు వెళ్లి ప్రసంగాలు చేయడం విడ్డూరంగా ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లాలో రైతులకు బేడీలు వేసింది గత ప్రభుత్వమనే విషయాన్ని ప్రజలు మర్చిపోలేదని అన్నారు.లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి మంత్రి ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అధికారులను ప్రజల మధ్యకు తీసుకువచ్చి సమస్యలను నేరుగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సమస్యల పరిష్కారంపై నివేదికలు కూడా సమర్పిస్తున్నామని చెప్పారు.లబ్ధిదారులు సుకన్య, ప్రియాంక లు మాట్లాడుతూలి తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లుల చెల్లింపులు పూర్తవుతున్నాయని, ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు కాలేదని, కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత తమ మల్లిక మహిళా సంఘానికి 63 వేల వడ్డీ సొమ్ము జమ చేసినట్లు తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఎంతో ఉపయోగపడుతున్నా యనీ ప్రియాంక తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ఇవిధ గ్రామల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మిత్రులు

**కుల్కచర్లలో ఆర్థిక సహాయం అందిస్తున్న స్నేహితులు**



కుల్కచర్ల, మే 09(విజన్ ఆంధ్ర ): కుల్కచర్ల గ్రామానికి చెందిన పాలేపల్లి. వెంకటయ్య అనే వ్యక్తి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా మృతుని చిన్న నాటి స్నేహితులు కుల్కచర్లలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం స్నేహితులందరూ కలిసి రూ. 50 వేలు ఆర్థిక సహాయం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. స్నేహితులు మాట్లాడుతూ ... అకాల మరణం చెందిన బాల్య మిత్రుడైన వెంకటయ్యతో కలిసి కుల్కచర్ల జడ్పీహెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకున్నామని చెప్పారు. స్నేహితునితో కలిసి ఆనాడు గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేశారు. వెంకటయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందడం బాధాకరం అన్నారు. బాల్య మిత్రుని కుటుంబానికి అండగా ఉండాలని ఏదైనా సహకారం అందించాలని నిర్ణయించుకొని స్నేహితులం అంతా కలిసి తమ మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించామన్నారు. కార్యక్రమంలో బాల్య మిత్రులు వెంకటేష్, సోమలింగం, నరసింహారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బుచ్చయ్య, నర్సిములుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాయాదవుల అసంతృప్తి

ఖమ్మం, మే 9( విజన్ ఆంధ్ర) కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడిన ఖమ్మం జిల్లా యాదవులకు నామినేటెడ్ పదవుల విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని, ఈ విషయంపై ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులను కలిసి వినతి పత్రాలు సమర్పిస్తామని, అవసరమైతే ఆందోళన కార్యక్రమం చేపట్టి, యాదవుల సత్తా ఏమిటో చూపిస్తామని, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా, రాష్ట్ర నాయకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నామినేటెడ్ పదవులు నియామకం జరిగిన తర్వాత బీసీ వర్గాలలో ముఖ్యంగా యాదవులలో తీవ్ర అసంతృప్తి గా ఉన్నది. శనివారం నాడు ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యాలయం లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, రాష్ట్ర ఉ ద్యోగుల విభాగం సంఘం నాయకులు దుబాకుల శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బిసి కులాలలో అత్యధిక జనాభా కలిగిన యాదవులకు రాజకీయ పదవుల విషయంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో అన్యాయం జరిగిందని, గత ప్రభుత్వం హయాంలో కనీసం ఐదుగురు ఎమ్మెల్యేలు, ఒక రాజ్యసభ ఎంపీ, రెండు ఎమ్మెల్సీలు ఒక మంత్రి పదవి, కార్పొరేషన్ చైర్మన్లు డిసిసిబి చైర్మన్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉండి పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన యాదవులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించడం జరిగిందని, ఇప్పటివరకు యాదవులకు ఖమ్మం జిల్లా నుండి రాష్ట్రస్థాయి నామినేట్ పదవిని ఇవ్వలేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వమైనా కేటాయిస్తారని ఆశించామని, కానీ అంతా ఒకే తాను కు చెందిన ముక్కలనిఅర్థమైందని ,ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన వ్యక్తి, 30 సంవత్సరములకు పైగా రాజకీయాల్లో ఉండి, యాదవులకొరకు , గొర్రెల సంఘాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, మాజీ జడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ 2023 లో జరిగిన ఎన్నికల లో జిల్లా మొత్తం పర్యటించి యాదవుల ప్రజా సమావేశాలు నిర్వహించి, యాదవులను కాంగ్రెస్ పార్టీ వైపు మళ్ళించటానికి ఎంతో ప్రయత్నం చేశారని, ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు 57 రోజులు జైలు జీవితం కూడా గడిపారని,ఆర్థికంగా, మానసికంగా, కుటుంబ పరంగా ఎంతో నష్ట పోవడం జరిగిందని ఈ విషయం జిల్లాలో గెలిచిన ఎమ్మెల్యేలకు మంత్రులకు తెలుసని, పేర్కొన్నారు. మా యాదవులకు ఇలాంటి అన్యాయం జరిగితే సహించబోమని, కేవలం రాజకీయ స్వార్థం కోసం, ఓట్ల కోసం మల్లి బాబు యాదవ్ ను, యాదవ సంఘం నాయకులను ఉ పయోగించుకున్నారని, ఈ విషయమై ముగ్గురు మంత్రులను కలిసి విన్నవిస్తామని, అవసరమైతే జిల్లాలోని యాదవులంతా ఏకమయ్యి ఆందోళన కార్యక్రమం కూడా చేపడతామని హెచ్చరించారు. వీళ్లు గొర్రెలు కాచుకునే వాళ్లు కదా, అని చులకనగా చూడవద్దని , సాధ్యమైనంత త్వరలో ఈ సమస్య ను పరిష్కరిస్తారని ఆశిస్తున్నామని. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షురాలు కనక బండి విజయలక్ష్మి, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు మొరిమేకల కోటయ్య, సత్తి వెంకన్న తెల్లబోయిన రమణ తోడేటి లింగరాజు, పొదిల భూపతి వాకదానివల రాజు రాగం బాబురావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## భీమిరెడ్డి నరసింహారెడ్డికి ఘన నివాళి



బెల్లంపల్లి, మే 9 విజన్ ఆంధ్ర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తెలంగాణ క్యాస్ట్రో గా పేరుగాంచిన భీమిరెడ్డి నరసింహారెడ్డి 18వ వర్ధంతి సందర్భంగా శనివారం బెల్లంపల్లి లోని అమరవీరుల స్తూపం వద్ద ఎంసీపీఐ(యు) నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భీమిరెడ్డి నరసింహారెడ్డి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక నాయకుడిగా నిలిచారని తెలిపారు. నైజాం పాలనలో ప్రజలపై జరిగిన దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి రైతాంగాన్ని చైతన్యపరిచారని పేర్కొన్నారు.భీమిరెడ్డి నరసింహారెడ్డి 1922లో సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కర్విరాల కొత్తగూడెంలో జన్మించారని, విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. భూ పంపిణీ, గ్రామ రాజ్యాల నిర్మాణంలో ఆయన చేసిన సేవలు విశేషమని కొనియాడారు.ప్రపంచ విప్లవోద్యమంలో చే గువేరా మాదిరిగా తెలంగాణ పోరాటంలో భీమిరెడ్డి నరసింహారెడ్డి చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ప్రముఖ విద్యావేత్త చుక్క రామయ్య ఆయనను “తెలంగాణ క్యాస్ట్రో”గా అభివర్ణించారని గుర్తుచేశారు.సూర్యాపేట జిల్లాకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని, హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలని, ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఆరేపల్లి రమేష్, ఆరేపల్లి సతీష్, కాంపల్లి రాధా తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు, రైతు నమోదు ప్రక్రియలపై దృష్టి సారించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు**

అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మే 9, విజన్ ఆంధ్ర.రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు రైతులకు మద్దతు ధర చెల్లిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు అదనపు కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో విద్యా వారోత్సవాలు, ధాన్యం కొనుగోలు, రైతు నమోదు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి త్రాగునీరు, నీడ ఏర్పాటు చేసి తూకం యంత్రాలు, బాడీ క్లీనర్ లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. రైతు నమోదు ప్రక్రియ అన్ని జిల్లాలలో 100 శాతం పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. జనగణన 2027 లో భాగంగా ఈ నెల 10వ తేదీ వరకు స్వీయ గణన కార్యక్రమం నిర్వహించాలని, ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని, ఈ నెల 11వ తేదీ నుండి ఇండ్ల గణన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 10 లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వీరంతా స్వీయ గణన చేసుకోవాలని ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను




విజయవంతం చేయాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, పంచాయతీ కార్యదర్శుల సహకారం తీసుకొని ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నామని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలను కార్యాచరణ ప్రకారం పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 11వ తేదీ నుండి ప్రారంభించనున్న ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ పూర్తి చేయడం జరిగిందని, జిల్లాలో సమర్థవంతంగా కార్యక్రమం నిర్వహణ కొరకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు

**ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**

**వేగవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోంది**

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా..**

**తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులు, స్టోరేజ్ కేంద్రాలకు తరలించాలి..**

**అధికారులతో సమీక్ష.**

**సమావేశంలో కలెక్టర్ ఆదేశాలు**

కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) మే 09..జిల్లాలో రైతులు విక్రయానికి తీసుకొస్తున్న ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు.శనివారం రాత్రి కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి సివిల్ సప్లై అధికారులతో పాటు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ కొనుగోలు ప్రక్రియ పురోగతిపై సమగ్రంగా చర్చించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు కట్టుబడి ఉందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా ఇచ్చారు. కొనుగోలు ప్రక్రియను నిరంతరం




పర్యవేక్షిస్తూ, అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ చర్యల ఫలితంగా జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ క్రమబద్ధంగా, రైతులకు అనుకూలంగా కొనసాగుతోంద న్నారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో శనివారం రాత్రివేళ ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడవకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యాన్ని టర్పాలిన్లతో కప్పివేయడం, నీరు నిల్వ కాకుండా చర్యలు చేపట్టడం, అవసరమైతే అదనపు రక్షణ ఏర్పాట్లు చేయాలని సూచించారు.అదేవిధంగా, కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేంద్రాల్లో ఎక్కువసేపు నిల్వ ఉంచకుండా వెంటనే సమీపంలోని మిల్లులు లేదా స్టోరేజ్ కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. తూకం వేసిన ధాన్యం ఆలస్యం కాకుండా వేగంగా తరలింపునకు అవసరమైన రవాణా సదుపాయాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎక్కడైనా నిర్లక్ష్యం, జాప్యం లేదా రైతులకు ఇబ్బందులు తలెత్తితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన కలెక్టర్, రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ కొనుగోలు ప్రక్రియను సజావుగా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా యంత్రాంగం రైతుల పక్షాన పూర్తిస్థాయిలో నిలబడి, వారి కష్టానికి తగిన ఫలితం అందేలా అన్ని చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే శ్రీనివాస్ రెడ్డి హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, సివిల్ సప్లై అధికారులు పలు శాఖల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొండా సురేఖ



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 09 ( విజన్ ఆంధ్ర)గీసుకొండ మండలంలోని రాంపూర్ గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ టెంకాయ కొట్టి విగ్రహ ప్రతిష్ట స్థాపనకు అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. దేవాలయాల్లో పరిశుభ్రతకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. పరిశుభ్రత ఎక్కడ ఉంటుందో అక్కడే దేవతలు ఆ సీనులావుతారని మంత్రి సురేఖ గారు తెలిపారు.పరిశుభ్రమైన పరిసరాలు ఉన్నప్పుడే భక్తులు భగవంతునిపై మనసును లగ్నం చేసే పరిస్థితులు ఉ ంటాయని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ స్వామివారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. అలాగే 19వ డివిజన్ కాశీబుగ్గలోని శ్రీ సీతారామాంజనేయ హరిహర పుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో నిర్వహించిన హనుమాన్ స్వాములకు అన్నదానం (బిక్ష) కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు అనంతరం హనుమాన్ స్వాములకు అన్నదానం (బిక్ష ) కార్యక్రమంలో పాల్గొని హనుమాన్ స్వాములకు కొండా సురేఖ గారు గారు స్వయంగా అన్నదానం (భిక్ష) వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని త్వరలో ఆలయ స్థలము

## హుడా కాలనీలో నూత నంగా ఏర్పాటు చేసిన స్కూలును ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్



హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన Ingenium Prవ స్కూల్ ను సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన గౌరవ పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నరేందర్ బల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ యాత్రికులకు సైబర్ నేరగాళ్ల మోసం.. సౌకర్యం కల్పించిన శ్రీశైలం ఆలయ ఈవో

నంద్యాల : ఏపీలోని నంద్యాల జిల్లా శ్రీశైలానికి వచ్చిన యాత్రికులకు సైబర్ నేరగాళ్లు మోసం చేశారు. ఢిల్లీ నుంచి వచ్చిన 27 మంది యాత్రికులు శ్రీశైలం మల్లికార్జున సదన్ పేరుతో ఆన్‌లైన్‌లో వసతి కోసం సంప్రదించగా సైబర్ నేరగాళ్లు 9 ఏసీ గదుల కోసం రూ.15 వేలు ఆన్‌లైన్‌లో తీసుకున్నారు.ఈ సందర్భంగా హైదరబాద్ నుంచి పర్యాటక బస్సులో శ్రీశైలం వెళ్లిన 27 మంది ఢిల్లీ వాసులు మల్లికార్జున సదన్‌లో గదుల కోసం సంప్రదించగా మోసానికి గురైనట్లు గుర్తించి ఆలయ ఈవో దృష్టికి తీసుకొచ్చారు.

# శరవేగంగా ఇరుముడి చిత్ర నిర్మాణం




మాస్ మహారాజ రవితేజ హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ఇరుముడి ప్రస్తుతం టాలీవుడ్‌లో మంచి హైప్‌ను క్రియేట్ చేస్తోంది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ సినిమా మొదటి అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా డివోషనల్ టచ్‌తో పాటు ఎమోషనల్ డ్రామాను కలగలిపిన కథాంశంతో ఈ సినిమా రాబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి. ఈ చిత్రంలో ప్రియా భవాని శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవితేజ గత చిత్రాలకు భిన్నంగా ఓ పవర్‌ఫుల్ మరియు భావోద్వేగభరిత పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. మాస్ ఎలిమెంట్స్‌తో పాటు బలమైన భావోద్వేగాలు కూడా సినిమాలో ప్రధాన ఆకర్షణగా ఉండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతుండగా, తాజాగా లభించిన సమాచారం ప్రకారం చిత్రీకరణ దాదాపు చివరి దశకు చేరుకుందని తెలుస్తోంది. ఇంకా సుమారు నెల రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో మేకర్స్ ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో పనులు పూర్తి చేసే దిశగా ముందుకెళ్తున్నారని తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతాన్ని జీవి ప్రకాష్ కుమార్ అందిస్తున్నారు. ఇప్పటికే పలువురు భిన్నమైన ప్రాజెక్టులతో తన మార్క్ చూపించిన జీవి ప్రకాష్.. 'ఇరుముడి' కోసం కూడా ప్రత్యేకమైన మ్యూజిక్ వర్క్ చేస్తున్నారని సమాచారం. ముఖ్యంగా ఈ సినిమా కాన్సెప్ట్ పట్ల ఆయనే ఎంతో ఎ÷–జగైటెడ్‌గా ఉన్నారని టాలీవుడ్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది.భారీ నిర్మాణ విలువలతో మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇటీవల వరుస విజయాలతో టాప్ ప్రొడక్షన్ హౌస్‌గా నిలిచిన మైత్రి సంస్థ.. 'ఇరుముడి'ని కూడా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. రవితేజ కెరీర్‌లో ఈ సినిమా ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచే అవకాశాలు ఉన్నాయని అభిమానులు భావిస్తున్నారు. యాక్షన్, భక్తి, ఎమోషన్‌ల మేళవింపుతో రూపొందుతున్న ఈ చిత్రం విడుదలకు ముందే మంచి బజ్ సంపాదించుకోవడం విశేషం. అన్ని పనులు పూర్తి చేసిన తర్వాత ఈ సినిమాను అతి త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

# రావు బహద్దూర్ మూవీ విడుదల వాయిదా

వెర్సటైల్ నటుడు సత్యదేవ్, విలక్షణ దర్శకుడు వెంకటేష్ మహా కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ సైకలాజికల్ డ్రామా 'రావు బహదూర్' విడుదల తేదీ మరోసారి మారింది. ఈ చిత్రాన్ని తొలుత జూన్ 5న విడుదల చేయాలని చిత్ర బృందం భావించినప్పటికీ, జూన్ 4న రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది' విడుదల కానున్న నేపథ్యంలో బాక్సాఫీస్ వద్ద క్లాష్‌ను తప్పించడానికి మేకర్స్ వెనక్కి తగ్గారు. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు తన సొంత బ్యానర్ 'జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్' ద్వారా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని 'కేరాఫ్ కంచరపాలెం' ఫేమ్ వెంకటేష్ మహా దర్శకత్వంతో పాటు కథ, స్క్రీన్‌ప్లే మరియు ఎడిటింగ్ బాధ్యతలను కూడా స్వయంగా నిర్వహిస్తున్నారు. సత్యదేవ్ సరసన దీపా థామస్ కథానాయికగా నటిస్తుండగా, వికాస్ ముప్పాల, బాల పరాశర్, ఆనంద్ భారతి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఒక పురాతన రాజవంశం, వారసత్వం మరియు రహస్యాల చుట్టూ తిరిగే గ్రిప్పింగ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో సత్యదేవ్ పవర్ ఫుల్ ఎల్డర్లీ లుక్‌లో కనిపించబోతున్నారు. 'అనుమానం పెనుభూతం' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే విడుదలైన పోస్టర్లు మరియు 'ఓ సుందరి' సాంగ్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచాయి.





# డ్రెస్సింగ్ స్టైల్‌తోనే సెగలు రేపుతున్న శోభిత!



ఫ్యాషన్ అంటే కేవలం ఖరీదైన బ్రాండ్లు కాదు, మనం ధరించే దుస్తులను ఎంత హుందాగా క్యారీ చేస్తామనేదే అసలైన ఫ్యాషన్ అని నిరూపిస్తోంది శోభితా ధూళిపాళ. నెట్, ఆర్గాంజా, షీర్ చీరలను ధరించడంలో ఆమెకంటూ ఒక ప్రత్యేక శైలి ఉంది. మనీష్ మల్హోత్రా నుండి సబ్యసాచి వరకు టాప్ డిజైనర్లు రూపొందించిన పారదర్శక దుస్తుల్లో ఆమె కనిపిస్తుంటే, ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఆ విశేషాలు చూద్దాం. మనీష్ మల్హోత్రా సిల్వర్ సీక్విన్ మ్యాజిక్: శోభితా ఫ్యాషన్ సెన్స్ గురించి చెప్పాలంటే ఆమెకి ఎవరు సాటి రారనే చెప్పాలి. ఆమె ఫోటో షూట్స్ చుస్తే ఎవరికైనా వావ్ అనాలనిపిస్తుంది. ఇక ఆమె కట్టిన సిల్వర్ సీక్విన్ నెట్ చీర గురించి కచ్చితంగా చెప్పాలి. ప్రముఖ డిజైనర్ మనీష్ మల్హోత్రా రూపొందించిన ఈ సిల్వర్ వర్క్ చీరలో ఆమె ఒక దేవకన్యలా మెరిసిపోయింది. దీనికి జతగా స్వీట్ హార్ట్ నెక్ లైన్ బ్లౌజ్, వేవీ హెయిర్ స్టైల్‌తో ఆమె ఇచ్చిన పోజులు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. నెట్ చీరను ఇంత క్లాసీగా కట్టడం శోభితకే సాధ్యమని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు చేతులు వణికాయంటున్న విజయ్‌ాూాం–జవతీఅంవఎవత్ ఫ్లోరల్ ఎంబ్రాయిడరీ మెరుపులు: ఇటీవల జరిగిన ఒక అవార్డు వేడుకలో శోభితా సబ్యసాచి డిజైన్ చేసిన షీర్ ఎంబ్రాయిడరీ చీరలో కనిపించింది. పారదర్శకమైన ఫ్యాబ్రిక్ మీద అద్భుతమైన ఫ్లోరల్ మోటిఫ్స్, జిగేల్ మనే సీక్విన్ డీటెయిలింగ్‌తో ఉన్న ఈ చీర ఆమెకు ఒక రాయల్ లుక్‌ను ఇచ్చింది. ఆ పిక్ సోషల్ మీడియా లో పోస్ట్ చేయగానే ఫాన్స్ నుండి దిగి వచ్చిన దేవ కన్య లాగ ఉందని కామెంట్స్ తో నింపేశారు. ఇక ఏ రెడ్ కార్పెట్ ఈవెంట్ అయినా, తన సొంత స్టైల్‌తో ఆ వేదికకే ప్రత్యేక ఆకర్షణగా నిలవడం శోభితా ప్రత్యేకత


# జీక్యూ కవర్‌పేజీపై కృతి స్టన్నింగ్ లుక్



వెండితెరపై తన అద్భుత నటనతో కోట్లాదిమంది అభిమానుల మనసు గెలుచుకున్న నటి కృతి సనన్ ఇప్పుడు వ్యాపార రంగంలోనూ అప్రతిహతంగా దూసుకుపోతోంది. ఇటీవల ముంబైలో జరిగిన ప్రతిష్టాత్మక –ఫెమినా బ్యూటీ అవార్డ్స్ 2026– వేడుకలో –బ్యూటీ అంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్– పురస్కారాన్ని అందుకున్నారు. కేవలం గ్లామర్ ప్రపంచానికే పరిమితం కాకుండా.. ఒక పారిశ్రామికవేత్తగా కృతి సాధిస్తున్న విజయాలు సినిమా రంగానికి ఆవల తనకు ఉన్న బలమైన పనితనాన్ని నిరూపిస్తున్నాయి. స్కిన్ కేర్ రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ కృతి ప్రారంభించిన వ్యాపార ప్రయాణం ఇప్పుడు ఒక మైలురాయిని చేరుకుంది. కృతి సనన్ స్థాపించిన స్కిన్ కేర్ బ్రాండ్ –హైఫన్– అనతి కాలంలోనే సౌందర్య సాధనాల పరిశ్రమలో బలమైన ముద్ర వేసింది. సాధారణంగా సెలబ్రిటీలు బ్రాండ్ అంబాసిడర్లుగా మాత్రమే వ్యవహరిస్తుంటారు.. కానీ కృతి మాత్రం అందుకు భిన్నంగా ఉత్పత్తుల అభివృద్ధి.. బ్రాండ్ విజన్ .. క్వాలిటీ కంట్రోల్ వంటి విషయాల్లో స్వయంగా పాల్గొంటున్నారు. శరీరతత్వాన్ని బట్టి హై–పెర్ఫార్మింగ్ సన్‌స్క్రీన్‌లు, బారియర్ రిపేర్ క్రీమ్‌లు – గ్లో బూస్టింగ్ సీరమ్స్ వంటి వినూత్న ఉత్పత్తులను పరిచయం చేస్తూ వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకున్నారు. చేతులు వణికాయంటున్న విజయ్‌ాూాం–జవతీఅంవఎవత్ తన వ్యాపారాన్ని సామాన్యులకు చేరువ చేయడంలో కృతి అనుసరిస్తున్న వ్యూహాలు అద్భుతమనే చెప్పాలి. ఈ రంగంలో ఇప్పటికే పోటీపడుతున్న దీపిక పదుకొనే, కత్రిన లాంటి సీనియర్లకు భిన్నంగా కృతి తన బ్రాండ్ ని సక్సెస్ చేయడంలో సఫలమైంది. సామాన్యుల చర్మ సమస్యలను అర్థం చేసుకుంటూ.. అందరికీ అందుబాటులో ఉండే ధరలలో నాణ్యమైన ఉత్పత్తులను అందించడంలో విజయవంతమైంది. ఈ పారదర్శకతే తనను ఒక సక్సెస్ ఫుల్ అంట్రప్రెన్యూర్‌గా నిలబెట్టింది.




# విజయ్ బర్త్‌డే..రణబాలి నుంచి గ్లింప్స్ విడుదల





టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు 'రణబాలి' చిత్ర బృందం అదిరిపోయే కానుకను అందించింది. విజయ్‌కి బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. తాజాగా ఈ సినిమా నుంచి కొత్త గ్లింప్స్‌ను పంచుకుంది చిత్రయూనిట్. టాక్సీవాలా వంటి ఘనవిజయం తర్వాత విజయ్ దేవరకొండ, దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ భారీ చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. 19వ శతాబ్దపు రాయలసీమ నేపథ్యంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ హిస్టారికల్ యాక్షన్ డ్రామాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో విజయ్ సరసన రష్మిక మందన్న 'జయమ్మ' అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తుండగా, వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న హ్యాట్రిక్ చిత్రం కావడంతో ఫ్యాన్స్‌లో క్రేజ్ రెట్టింపు అయింది. ఈ చిత్రంలో మరో ప్రధాన ఆకర్షణ ఏమిటంటే, 'ది మమ్మీ' చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ, సర్ థియోడర్ హెక్టర్ అనే బ్రిటిష్ అధికారిగా విలన్ పాత్రలో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ మరియు టి–సిరీస్ సంస్థలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు అజయ్–అతుల్ సంగీతాన్ని అందిస్తుండగా, నీరవ్ షా సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.

# రౌడీ జనార్ధన్ నుంచి ప్రత్యేక పోస్టర్ విడుదల





టాలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు చిత్ర యూనిట్ అదిరిపోయే కానుక అందించింది. యువ దర్శకుడు రవికిరణ్ కోల దర్శకత్వంలో విజయ్ నటిస్తున్న తాజా చిత్రం 'రౌడీ జనార్ధన్. వరుస సినిమాలతో, విభిన్నమైన కథలతో ప్రేక్షకుల ముందుకువస్తున్నారు నటుడు విజయ్ దేవరకొండ. ప్రస్తుతం రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఆయన నటిస్తోన్న చిత్రం 'రౌడీ జనార్ధన్'. విజయ్ పుట్టినరోజు సందర్భంగా టీమ్ ప్రత్యేక పోస్టర్ పంచుకుంది. ఇప్పటివరకూ విజయ్ సీరియస్ లుక్‌లో ఉన్న ఫొటోలు పంచుకున్న చిత్రబృందం తాజాగా ఓ లవ్లీ పోస్టర్‌ను షేర్ చేసింది. 'ప్రపంచంతో పోరాడతాడు.. ప్రేమకు లొంగిపోతాడు' అంటూ విజయ్‌కు విషెస్ తెలిపింది. ఇందులో విజయ్‌కు జోడీగా కీర్తి సురేశ్ కనిపించనున్నారు. దిల్‌రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవల ఆయన ఇందులో విజయ్ పాత్ర గురించి కొన్ని విషయాలు పంచుకున్నారు. 'విజయ్ దేవరకొండ ఇప్పటివరకు విభిన్నమైన సినిమాలు చేస్తూ వచ్చాడు. కానీ, ఇలాంటి పూర్తిస్థాయి మాస్ పాత్ర ఇంతవరకు చేయలేదు. తొలిసారి ఈ సినిమాలో తనతో తూర్పుగోదావరి యాసలో మాట్లాడిస్తున్నాం. ఈ కథ విన్నప్పుడే నాకు చాలా వినూత్నంగా అనిపించింది. 80వ దశకం నేపథ్యంలోని ప్రపంచాన్ని మా సాంకేతిక నిపుణులంతా అద్భుతంగా పునఃసృష్టించారు' అని తెలిపారు. ఈ సినిమా నుంచి మేకర్స్ ఒక పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో విజయ్ ఇంటెన్స్ లుక్ అందరినీ ఆకట్టుకుంటోంది. అతడి గుండెపై హీరోయిన్ కాలుపెట్టగా.. ప్రపంచంతో పోరాడే మొండివాడు.. కానీ ప్రేమకు మాత్రమే తలవంచుతాడు అంటూ ఈ పోస్టర్‌కి క్యాప్షన్ ఇచ్చారు. కీర్తి సురేష్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు.

# బికినీలో పూజా హెగ్డే స్టన్నింగ్ లుక్ ఫ్యాన్స్ ఫిదా!



టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే సోషల్ మీడియాలో సెగలు రేపుతోంది. వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ, తాజాగా షేర్ చేసిన బోల్డ్ అండ్ స్టైలిష్ ఫోటోలు ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. కలర్‌ఫుల్ బికినీ టాప్, డెనిమ్ షార్ట్స్‌లో పూజా తన అందచందాలతో నెటిజన్లను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. "ఒక మంచి స్టూడెంట్‌లా నేను ఈ అసైన్‌మెంట్‌ను చాలా సీరియస్‌గా తీసుకున్నాను" అంటూ ఆమె ఇచ్చిన క్యాప్షన్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఆ విశేషాలు చూద్దాం..¯ాశ్రీంశీ =ఘుం – టాలీవుడ్‌లో ఫ్లెక్సీ టికెట్ రేట్ల పై చర్చ! బికినీలో సెగలు రేపుతున్న బుట్టబొమ్మ: పూజా హెగ్డే అంటేనే గ్లామర్‌కు కేరాఫ్ అడ్రస్. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తుంటే కుర్రకారుకు చెమటలు పట్టడం ఖాయం. 'అగువా బెండిటా మాలోరీ హార్వెస్ట్' బ్రాండ్‌కు చెందిన మల్టీ కలర్ ఫ్లోరల్ ప్రింట్ బికినీ టాప్‌లో ఆమె మెరిసిపోతోంది. ఇక దానికి జతగా లో–రైజ్ డెనిమ్ షార్ట్స్, నడుముకి సన్నని చైన్ ధరించి పక్కా బీచ్ లుక్‌లో స్టన్నింగ్‌గా కనిపిస్తోంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫోటోలు: కేవలం ఫోటోలే కాకుండా, పూజా ఇచ్చిన కాన్ఫిడెంట్ పోజులు ఆమె ఫ్యాన్స్ మనసు గెలుచుకుంటున్నాయి. ఫోటోలకు ఆమె జోడించిన క్యాప్షన్ కూడా ఫన్నీగా ఉండటంతో లైకులు, కామెంట్లతో సోషల్ మీడియా హోరెత్తిపోతోంది. ఇక ఈ రేంజ్ గ్లామర్ షో చూసిన అభిమానులు "పూజా ఈజ్ బ్యాక్" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. తన ఫిట్‌నెస్‌తో పూజా టెంపరేచర్‌ను ఒక్కసారిగా పెంచేసింది

# ధర్మసాగర్ సమ్మర్ క్యాంప్ నిర్వహణ



హన్మకొండ న్యూస్ : హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలకేంద్రంలోని పి ఎం శ్రీ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ నెల 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ క్యాంప్ ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగనుంది. ఈ సమ్మర్ క్యాంప్కు ఆ పాఠశాలలో చదివే విద్యార్థులతో పాటు ధర్మసాగర్ ప్రాంతంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు హాజరుకావచ్చని పేర్కొన్నారు. క్యాంప్ పాల్గొనే విద్యార్థులకు స్నాక్స్ అందించబడతాయని తెలిపారు. క్యాంప్ లో సంగీతం, యోగా, పెయింటింగ్, డ్రాయింగ్, కుట్టు పని వంటి శిక్షణలతో పాటు వివిధ ఆటలు నిర్వహించబడతాయని, విద్యార్థుల ప్రతిభను వెలికితీసే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా చేపట్టనున్నట్లు ఉపాధ్యాయ బృందం వెల్లడించింది. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేందుకు ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం కోరారు

# జీ.ఎం ప్రమోషన్‌పై ఎస్టిపిపికి వెళ్తున్న సూర్యనారాయణ రాజుకు ఘన సన్మానం



కొత్తగూడెం బ్యూరో మే 10(విజన్ ఆంధ్ర) : సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో ఏరియా ఇంజనీర్ (ఈ&ఎం)గా విధులు నిర్వహిస్తూ జీ.ఎం ప్రమోషన్‌పై ఎస్టిపిపికి బదిలీ అవుతున్న సూర్యనారాయణ రాజును ఏరియా వర్క్‌షాప్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వర్క్‌షాప్ హెచ్‌వోడీ జే. క్రిస్టఫర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, ఇంజనీర్లు బి. శంకర్, టి. అనిల్, ఏ. ఉపేందర్ బాబు, ఐఎన్‌టీయూసీ ఫిట్ కార్యదర్శి ఎం.డి. సత్తార్ పాషా, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి ఎం. మధుకృష్ణతో పాటు పలువురు అధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, సూర్యనారాయణ రాజు రెండు సంవత్సరాలుగా ఏజీఎంగా సేవలందిస్తూ కొత్తగూడెం ఏరియా నుంచి సత్తుపల్లి వరకు వివిధ ప్రాజెక్టులలో ప్రత్యేక చొరవ తీసుకున్నారని కొనియాడారు. ముఖ్యంగా సత్తుపల్లి సీహెచ్‌పీలో బంకర్ల ఏర్పాటులో, బ్రేక్‌డౌన్ సమయాల్లో రాత్రింబవళ్లు కష్టపడి పనులు పూర్తి చేయించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. అలాగే కొత్తగూడెం ఏరియాలో త్రీ ఇంక్లైన్‌లో సోలార్ ప్లాంట్, సోలార్ మోడల్ రూమ్ ఏర్పాటులో కూడా ఆయన విశేష కృషి చేశారని పేర్కొన్నారు. అధికారులతో పాటు ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపులో ఆయన చూపిన నిబద్ధత ఆదర్శప్రాయమని అభినందించారు. జీ.ఎం ప్రమోషన్‌పై ఎస్టిపిపికి వెళ్తున్న సందర్భంగా సూర్యనారాయణ రాజును శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు బి. వెంకట్‌రామ్, యు. రమేష్‌బాబు, డి. భానుచందర్, ఎం. రోషన్, ఎస్.డి. యాకుబుద్దీన్, కరుణాకర్, సీనియర్ అసిస్టెంట్లు జాన్ కెన్నడీ, ప్రసాద్, మేకల గిరిబాబు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# 'కియా సైరోస్' ప్రారంభించిన హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి




హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 09 ( విజన్ ఆంధ్ర,) : వరంగల్ నగరంలోని ములుగు రోడ్డులో గల మాలిక్ కియా షోరూంలో కియా సంస్థ రూపొందించిన సరికొత్త మోడల్ 'కియా సైరోస్' కారును హనుమకొండ డీసీసీ అధ్యక్షులు మరియు కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఈరోజు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇనగాల కారు ఫీచర్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, గరిష్ట భద్రతా ప్రమాణాలతో కూడిన వాహనాలను సామాన్యులకు సైతం అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ఆయన అన్నారు. కియా సైరోస్ కారు వినియోగదారులకు మంచి అనుభూతిని అందిస్తుందని ఆకాంక్షించారు.

# మే 11 నుంచి మోడల్ స్కూల్లో సమ్మర్ క్యాంప్

చేవెళ్ల,మే 09 (విజన్ ఆంధ్ర): విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం



చేసుకోవాలని, సమ్మర్ క్యాంప్ ద్వారా తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని మండల విద్యాధికారి పురందాస్ సూచించారు. పీఎం తెలంగాణ ఆదర్శ పాఠశాల, చేవెళ్లలో ఈ నెల 11 నుంచి 25వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఆయనతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నప్పరెడ్డి తెలిపారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ క్యాంప్‌లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. చిత్రలేఖనం, సంగీతం, నృత్యం, యోగా, కరాటే, కంప్యూటర్ శిక్షణ, వ్యక్తిత్వ వికాసం, సైన్స్ ప్రయోగాలు, క్విజ్ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి రోజు విద్యార్థులకు స్నాక్స్ అందజేస్తారని చెప్పారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు క్యాంప్ జరుగుతుందని, ఆసక్తి ఉన్న విద్యార్థులు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో పాఠశాలలో సంప్రదించి నమోదు చేసుకోవాలని ప్రిన్సిపాల్ చిన్నప్పరెడ్డి కోరారు.






# పెద్ద చెరువులో 'పెద్దల' కబ్జా



- పెద్ద చెరువు మాయంలో అధికారుల పాత్ర ఎంత....?
- అక్రమ నిర్మాణాలు నిజమే....మేము ఏమి చెయ్యలేం....
- అధికారుల సమన్వయ లోపం అక్రమార్కులకు వరం..
- రూ.40 కోట్ల భూమి కబ్జాదారుల చేతుల్లోనే..
- ఫిర్యాదు చేసినా కబ్జాలపై అధికారుల చర్యలేవీ..?
- రాజకీయ నాయకుల ఒత్తిడితో చర్యలకు వెనకడుగు..!

## పీర్జాది గూడలోని సర్వే నెంబర్ 75లో 2 వెయ్యిల గజాలపైగా హాంఫట్



ముందర సుందరం.. వెనుక ఖతం





బోడుప్పల్,మే 10(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : ఆ చెరువు విస్తీర్ణం దాదాపు 34.11 ఎకరాలు.. అదిప్పుడు మెల్లిమెల్లిగా రాజకీయ నాయకుల కబ్జా చెరలో బందీ అవుతున్నది. కొందరు స్థానికులు ఫిర్యాదు చేస్తే పరిశీలనకు వెళ్లిన ఇరిగేషన్ ఏఈ,తహసీల్దార్,రెవిన్యూ ఇన్స్పెక్టర్,సర్వేయర్ తిరిగి వెనక్కి వచ్చాడు. ఆ ఫిర్యాదు బుట్టదాఖలైంది. ఆ చెరువు బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. అధికార పార్టీ నేత కనుసన్నల్లోనే ఈ తంతంగమంతా జరుగుతుండటం విశేషం..! ఆ చెరువు ఏదో కాదు బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ఫీర్జాదిగూడ పెద్ద చెరువు...చెరువు ఎఫ్టీఎల్,బఫర్ జోన్ లో ఉన్న దాదాపు 40 కోట్ల విలువైన భూమి క్రమక్రమంగా భూమి కబ్జాకు గురైంది. ఈ ఏడాది కాలంలోని 2 వేల గజాల భూమి కబ్జాకు గురైంది. ఈ లెక్కన 3 ఎకరాల వరకు కబ్జాకోరల్లో చిక్కుకుంది. ఆ మూడేండ్లుగా రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పుడు మాత్రమే కూలగొడుతున్నారు. అనంతరం మళ్లీ నిర్మాణాలు చేపడుతున్నారు. హైడ్రాకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. వారు పట్టించుకోవడం లేదు. మాజీ కార్పొరేటర్ భర్త ఈ కబ్జాలకు తెరలేపినట్లు తెలుస్తోంది. 35 ఎకరాల పరిధిలోని పెద్ద చెరువు భూమిలో బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ హద్దులు నిర్ణయించారు. అందులో ఎటువంటి నిర్మాణాలు చేపట్టడానికి వీలుండదు. కానీ మూడేండ్ల కాలంలో హద్దులు చెరిపివేసి దాదాపు 3ఎకరాల్లో కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారులు అవినీతిపరులయ్యారని, డబ్బులు తీసుకుని కబ్జాలను ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఎట్టకేలకు శుక్రవారం అధికారులు పరిశీలించి ఆరు ఇండ్లు హద్దులు దాటి ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టినట్టు గుర్తించారు. ఈ అక్రమాల పర్వం నాలుగేండ్లుగా కొనసాగుతూ 3 ఎకరాల వరకు కబ్జాకు గురైనట్టు తెలుస్తోంది. ఈ భూమి విలువ దాదాపు 30 కోట్ల వరకు ఉంటుందని అంచనా.

### అధికారాన్ని వాడుతూ.. చేతులు తడుపుతూ..

ఫీర్జాదిగూడ కార్పొరేషన్‌కు చెందిన ఓ మాజీ ప్రజాప్రతినిధి భర్త అధికారుల చేతులు తడుపుతూ ఈ కబ్జాల పర్వం కొనసాగింది.అతను కనుసైగల్లో కొందరు వ్యక్తులతో కలిసి శిఖం భూమిలో మట్టిని,నిర్మాణ వ్యర్థాలను తీసుకొచ్చి కుప్పలుగా పోస్తున్నారు. రాత్రి వేళల్లో ఆ మట్టిని చదును చేయిస్తున్నారు. అనంతరం నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే స్థానికులు అనేకమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. ఇలా మెల్లిమెల్లిగా చెరువు ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారు. ఇప్పటికైనా హైడ్రా అధికారులు స్పందించకుంటే ఒకప్పుడు ఇక్కడ పెద్దచెరువు ఉండేదని చరిత్ర పుటల్లో చదువుకోవడం తప్ప చేసేదేమీ ఉండదు. పెద్ద చెరువు గ్రామ నక్షా ప్రకారం విస్తీర్ణం సుమారు 34.11ఎకరాలుగా ఉంది. అయితే ఈ విస్తీర్ణంలో ఇప్పటికే సగభాగం మేర కబ్జాల పాలదయ్యిందని స్థానికుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి.

ఈ చెరువు సుందరీకరణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హెచ్ఎండీఏ రూ.15 కోట్ల వరకు నిధులు వెచ్చించారు. పరిసరాలను ఆహ్లాదకరంగా మార్చి సుందరంగా తీర్చుదిద్దారు. పటిష్టమైన రిటర్నింగ్ వాల్ ఏర్పాటు చేసి మినీ ట్యాంక్ బండ్ శోభను తలపించింది. పెద్దఎత్తున నిధులతో చెరువు సుందరీకరణను స్థానికులు స్వాగతిస్తూనే చెరువు వెనుక వైపు శంకర్‌నగర్ కేంద్రంగా కబ్జాలు చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువు ఎఫ్‌టీఎల్ హద్దులు నిర్ధారించినా వాటిని ఖాతరు చేయకుండా చెరువులో సైతం మట్టి పోసి కప్పివేయడం ఆ తరువాత ఇండ్ల నిర్మాణాలు చేపట్టారు. శంకర్ నగర్ పెద్ద చెరువుపై వెంటనే పూర్తి స్థాయి సర్వే నిర్వహించి, అక్రమ నిర్మాణాలను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఈ వ్యవహారంలో అధికారులను వెనక్కి రప్పించిన రాజకీయ ఒత్తిళ్లపై కూడా ఉన్నతస్థాయి విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.

### అక్రమ నిర్మాణాలు నిజమే....మేము ఏమి చెయ్యలేం....

పెద్ద చెరువులో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులపై ఇరిగేషన్ ఏఈఈ,తహసీల్దారు, సర్వేయర్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పరిశీలన నిర్వహించారు. పరిశీలనలో అక్రమాలు నిజమేనని గుర్తించినా అధికార పార్టీ నాయకులకు తలొగ్గి అధికారులు "మేము ఏమీ చేయలేమని చేతులెత్తేయడం అధికారులకు అమ్యామ్యాలు ముట్టినాయనడాని నిదర్శనమని పలువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఆధికారుల సమన్వయ లోపం... పెద్ద చెరువుకు శాపం....!

రాత్రివేళల్లో ఓ ప్రజాప్రతినిధి భర్త సహయంతో కొందరూ వ్యక్తులు పెద్దఎత్తున మట్టిని, నిర్మాణ వ్యర్థాలను తీసుకొచ్చి శిఖం భూమిలో కుప్పలుగా పోసి ఇండ్ల నిర్మాణం చేస్తుండగా అధారాలు ఇచ్చిన అధికారుల సమన్వయ లోపంతో అక్రమార్కులు విచ్చల విడిగా నిర్మణాలు చేస్తూ చెరువు ఆనవాళ్ల లేకుండా చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.

# చుక్క నీరు దొరకని 'చేతి' పంపు

- చర్లలో వెక్కిరిస్తున్న దాహార్తి
- ప్రతి ఏటా ఇదే పరిస్థితి
- అవస్థలు పడుతున్న ఏజెన్సీ గ్రామాల ప్రజలు
- గిరిజన గ్రామాల ఆక్రందన



**చర్ల, మే 9 (విజన్ ఆంధ్ర):**
వేసవి భానుడు భగభగలాడుతున్నాడు, అగ్నిగుండంలా మారుతున్న వాతావరణంలో గొంతు తడుపుకోవడమే గగనమైపోతోంది, ఇలాంటి విపత్కర సమయంలో ప్రజల దాహార్తిని తీర్చాల్సిన 'చేతి పంపులు' చర్ల మండలంలో కేవలం అలంకారప్రాయంగా మిగిలాయి, వీధి వీధినా దర్శనమిచ్చే ఈ పంపులు నేడు 'మూలనపడ్డ' యంత్రాలుగా మారి అధికారు మరమ్మత్తులు చేసినప్పటికీ నీరు అందక చేతిపంపులు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి, కుర్నపల్లి పంచాయతీలో బోరింగ్ వ్యవస్థ పూర్తిగా అయిపోయింది అక్కడ పంచాయతీ అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు,

### శిథిలావస్థలో మనుగడ

ముఖ్యంగా పాత చర్ల ప్రాంతంలో ఉన్న చేతి పంపులు గత కొంతకాలంగా పనిచేయక మనుగడ కోల్పోయాయి, కనిపిస్తున్న చేతి పంపు దృశ్యం మండలంలోని దుస్థితికి అద్దం పడుతోంది, ఎండిపోయిన భూగర్భ జలాలు ఒక కారణమైతే, అధికారులు ప్రయత్నాలు చేసినప్పటికీ నీరందకపోవడం మరో ప్రధాన కారణం, కొన్ని పంపులకు ప్రెజర్ వాల్ పని చేయకపోవడం, మరికొన్నింటికి పైపులు తుప్పు పట్టి చెడిపోవడంతో ప్రజలు చుక్క నీరు రాక అల్లాడిపోతున్నారు, ఈ నీటి ఎద్దడి ప్రభావం గిరిజన ఆదివాసీ గ్రామాలపై తీవ్రంగా ఉంది, రోజంతా అడవిలోనో, పొలం పనుల్లోనో కూలీ నాలీ చేసుకుని అలసిపోయి వచ్చే ఆదివాసీలకు, కనీసం తాగడానికి గుక్కెడు నీరు దొరకని పరిస్థితి నెలకొంది, పని ముగించుకుని ఇంటికి వస్తే పంపు కొట్టినా నీరు రాదు. కిలోమీటర్ల దూరం వెళ్లి బురద నీటినో, బావినీటినో తెచ్చుకోవాల్సిన దుస్థితి మాకు పట్టింది అని స్థానిక ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### నిర్లక్ష్యపు నీడలో యంత్రాంగం

మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తున్నా, సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి, ప్రతి ఏటా వేసవి కార్యాచరణ ప్రణాళికలు (సమ్మర్ యాక్షన్ ప్లాన్ ) సిద్ధం చేస్తున్నామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం చేతి పంపుల మరమ్మతులకు మోక్షం లభించడం లేదు

### చర్ల మండలంలో బోరింగుల పరిస్థితి

సాధారణంగా ఒక మండల వ్యాప్తంగా వందల సంఖ్యలో చేతి పంపులు ఉంటాయి, చర్ల వంటి గిరిజన ప్రాంతాల్లో వీటి ప్రాధాన్యత ఎక్కువ, చర్ల మండలంలోని అన్ని గ్రామాలు మరియు హ్యామ్లెట్స్ (శివారు గ్రామాలు) కలుపుకుని సుమారు 450 నుండి 600 వరకు చేతి పంపులు ఉండే అవకాశం ఉంది, ప్రస్తుతం ఎండల తీవ్రత వల్ల భూగర్భ జలాలు తగ్గడం, చిన్నపాటి మరమ్మతుల వల్ల సుమారు 60% నుండి 75% మాత్రమే పాక్షికంగా వాడుకలో ఉన్నట్లు తెలుస్తోంది, మండల వ్యాప్తంగా సుమారు గా వందల సంఖ్యలో చేతి పంపులు వివిధ కారణాల వల్ల (నీరు అందకపోవడం ప్రెజర్ వాల్ దెబ్బతినడం, పైపులు తుప్పు పట్టడం, బోర్లు ఎండిపోవడం) మూలనపడ్డాయని మండల ప్రజలు అంచనా వేస్తున్నారు ప్రజల ప్రాథమిక అవసరమైన తాగునీటిని అందించడంలో ప్రభుత్వం మరియు అధికారులు విఫలం కాకూడదని మండల ప్రజలు కోరుతున్నారు. వెంటనే స్పందించి మండల వ్యాప్తంగా పాడైపోయిన చేతి పంపుల గణాంకాలను సేకరించాలి. యుద్ధ ప్రాతిపదికన ప్రెజర్ వాల్స్, పైపుల మార్పిడి వంటి మరమ్మతులు చేపట్టాలి. గిరిజన గ్రామాల్లో నీటి ఎద్దడి ఉన్న చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి, మండల అధికారులు తక్షణమే దృష్టి సారించకపోతే, రానున్న రోజుల్లో తాగునీటి కోసం ప్రజలు పెద్ద ఎత్తున నీటి ఎద్దడి ఎదుర్కొనే పరిస్థితి ఉందని తెలుస్తుంది.

### ఎంపీడీవో కే ఈదయ్య వివరణ

దీనిపై ఎంపీడీవో ను వివరణ కోరగా సుమారుగా 582 చేతిపంపులు మరమత్తులు చేయించామని అవన్నీ కూడా వాడుకలో ఉన్నాయని కొన్ని సీజనల్గా పనిచేసే చేతి పంపులు మరికొన్ని భూగర్భ జలం అడుగంటిపోయి మీరు అందరి పరిస్థితి ఉందని కొన్ని ప్రాంతాల్లో చేతిపంపులు పనిచేస్తున్నాయని ఐతే వేసవి తాపానికి నీరు అడుగంటిపోయిందని మరమ్మతులు చేసిన బోరింగులు ద్వారా నీరు కొంతమేర అందుతుంది అని మరికొన్ని సీజనల్గా వచ్చే చేతిపంపులు సిద్ధంగా ఉన్నాయని సుబ్బంపేట, కొయ్యూరులో వంటి గ్రామాలలో పలుమార్లు చేతి పంపులు మరమ్మతులు చేయించినప్పటికీ నూతన బోర్లను వేయించినప్పటికీ నీరు అందకపోవడం శోచనీయమని ఎంపీడీవో కే ఈదయ్య చెప్పుకొచ్చారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.